REGD: NO. H. 18 విడిప్రతి 0-20 న. పై. 3-4-64 శుక్రవారం

విశాలాంధ్ర

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 14

షేక్ అబ్దుల్లా విడుదల ఏప్రిల్ 7తేది

వచ్చే మంగళవారంనాడు షేక్ అబ్దుల్లాను జైలునుంచి విడుదల చేస్తారని ఖాయంగా తెలుస్తున్నది. ఒక వారం రోజుల్లోనే షేక్ అబ్దుల్లా మరి ఇతర 14గురుపైనున్న కేసులను ఉపసంహరించుకొంటూ విచారణను దాఖలుచేయగలమని మొన్న జరిగిన కోర్టు విచారణలో ప్రాసిక్యూషన్‌వారు ప్రకటించారు.

విడుదల కాగానే మత సామరస్యానికి తన ఖాయశక్తులా కృషిచేయగలనని షేక్ అబ్దుల్లా ప్రకటన చేస్తున్నాడు.

ఈ షేక్ అబ్దుల్లా విడుదలవార్త పాకిస్తాన్ రాజకీయ వర్గాలలో చింతా క్రాంతి కల్గించినది. కాశ్మీర్ లోయలో ఇండియా ఆశక్తతకిందనే వారు దీన్ని భావిస్తున్నారు. (మరికొన్ని వివరాలు 2వ పేజి 3వ కాలంలో చూడవచ్చును.)

"అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షపదవీభార కంటకకిరీటధారీ"


కామరాజుగారూ! స్వాగతం, సుస్వాగతం!

ఈ ఘనస్వాగతంలో సమ్మిళితమైన ప్రజాస్వాగతంకొంత వింటారా?

కాంగ్రెస్ అధ్యక్ష, శ్రీ కామరాజ్!

మా పట్టణానికి తొలిసారిగా విచ్చేస్తున్న మీకు స్వాగతమిస్తున్నాము. సుస్వాగతం చెప్తున్నాము.

సింహపురికి గతంలో కాంగ్రెస్ అధ్యక్షులుగా యిద్దరు వాయకులుమాత్రం విచ్చేశారు–స్వాతంత్ర్యాత్పూర్వం పరమపూజ్యులు, కీర్తిశేషులు అయిన డాక్టరు రాజేంద్రప్రసాద్; స్వరాజ్యానంతరం మా తెలుగువాడైన శ్రీ సిలం నంజీవరెడ్డి. గాంధీజీ, వండిట్జీవంటి మహానాయకులు కూడా మా నగరానికి వచ్చారు. కాని ఇంతటిగొప్ప స్వాగతం అందుకున్న నాయకుడులేడంటే నమ్మండి. మీ రాకతో మా పురం ఒక పెద్ద పెళ్ళివందిరైంది. మీ ఆగమన నిరీక్షణ పిర్యాట్ల నంరంభ కలకలంతో శోభిస్తున్నది. ఒక వసంతోత్సవ వాతావరణం గుబాళిస్తున్నది. మీవంటి నాయకునికి లభించని ఈ అపూర్వ రాజమర్యాదలు మీరు జరుగుతున్నవంటే అది మీ అదృష్టమేనటాలె. నిజంగా మీరు అదృష్టవంతులు. కులంలో, ధనంలో, పదవిలో, త్యాగంలో మీకంటే హేమాహేమీలుండగా, మద్రాసురాష్ట్ర ప్రజానాయకత్వం మిమ్మువరించింది; మద్రాసు ప్రజాప్రభుత్వం మీకు పట్టంకట్టింది; కాంగ్రెస్ సింహాసనం మిమ్మలను అధిసులను జేసుకున్నది. ఇవన్నీ కేవలం అదృష్టంతోనే లభించిన అవకాశాలనిమేమనలేము. బంగారుకు తావిఅబ్బినట్లు మీ విశేష విశిష్ట గుణవంతానికి అదృష్టంతోడై మీ నాయకత్వం రాణించింది; మీ వ్యక్తిత్వం పరిమళించింది; అనన్య సాధ్యమైన నాయకత్వ శిఖరానికి మిమ్మ కొంపోయింది. ఆదర్శమైన నిరాడంబరత, అపూర్వమైన నిర్మాణదక్షత, అకుంఠితమైన సేవాత్యాగతత్పరత, నిశితమైన వ్యవహారదృష్టి, నివ్వలాంటి నిజాయితీ, వుడుములాంటి పట్టుదల, ప్రజాహృదయంగల మీలాంటి కాంగ్రెస్‌నాయకులెందరున్నారంటారు? కాంగ్రెస్‌తో బెరిగినవారు మీరు. దాని బలహీనతలు, రుగ్మతలు బాగ ఎరిగినవారుమీరు. వ్యాధి ఎరిగి చాత చేయగలవారనే నమ్మకంతో కాంగ్రెస్ భిషగ్వరులుగా మీరు నిర్ణయింప బడినారు. రోగలక్షణం, రోగిస్థితి మీరు ఆపాదిశే గ్రహించివుంటారు. మీ ప్రత్యేక చికిత్సాక్రమమేమిటో మాత్రం మేము ఇంకా తెలుసుకోవలసివున్నది. మీకు మా అభినందనలు, సంస్తవనీయమైన మీ గుణాలకి మా నమోవాకములు.



విపులమైన మా ఈ నన్మానానంతరం బాస్తుయిది అత్యవసర పరిస్థితిలో ఈ ఆడంబరాలేమిటి అని ఆగ్రహావేదనకండి. సర్వసామాన్యమైపోయిన కాంగ్రెస్‌అధ్యక్ష తకు ఇంతటి పూజ్యతేమిటిని పృచ్ఛ చేయకండి. ఇదంతా కాంగ్రెస్‌పట్ల పొంగి ప్రవహిస్తున్న ప్రేమాదరాలక్రింద పరిగణించండి. అపూర్వమైన, నేత్రపర్వమైన ఈ నన్మాన కోలాహల బాహ్యాటిలువలు మాత్రం స్వీకరించండి. మీ వుత్సవంతో నడుస్తున్న అసనంబోహ వుత్సాహోత్సవాల వెనుక, మీముందు కూర్చునివున్న వేలాది ప్రజలముఖాలలో కనిపిస్తున్న అనందాతిరేకాలవెనుక తీరని అవేదన, అసంతృప్తి దాగివున్నవనే సత్యాన్ని మరువకండి. ఆ అవేదన ఏమిటుంటారా? ఆ అసంతృప్తికి కారణం చెప్పమంటారా? చిత్తగించండి–

ఉన్న రాజకీయపార్టీలో కాంగ్రెస్ వుత్తమమైనది; పూజ్యమైనది; పవిత్రమైనది. దానిపట్ల ప్రజల భక్తివిశ్వాసాలు నడలివుండవచ్చు, చెదరివుండవచ్చుగాని, వారిలింద దానిపట్టుమాత్రం తొలగలేదు. ప్రజలెంత సన్నిహితం కావాలనుకున్నా కాంగ్రెసే వారికి దూరమవుతున్నది. కాంగ్రెస్‌నంఘాలులేవు, కాంగ్రెస్‌నమావేశాలు లేవు, కాంగ్రెస్‌కార్యకలాపాలులేవు. ప్రభుత్వంలోమాత్రం దానిపేరు మిగిలివున్నది. ప్రభుత్వ విధానాలను – ప్రభుత్వ కృషిని ప్రజలకెరిగించడం, దానికనుగుణంగా వారి అభిప్రాయాలను, వైఖరిని రూపొందించడం జరగడంలేదు. కడకు నంవత్సరానికొక్కసారైనా గాంధీజీవంటి మహాత్ములను నంస్మరించడం, స్వాతంత్ర్యదినవంధుగ జరపడంకూడాలేదు. ఒకనాడు స్వార్థత్యాగానికి, ప్రజాసేవకు, ఆదర్శవర్తనకు ప్రతికంగానిలిచినకాంగ్రెస్ ఈనాడు స్వార్థానికి, సంకుచితత్వానికి, అధికారదాహానికి మారుపేరుగా పరిగణింపబడుతున్నది. కాంగ్రెస్ నంస్థ తమదని సామాన్యకాంగ్రెస్‌వాది భావించడంలేదు. సామాన్యకాంగ్రెస్‌వాదిగాదు, కాంగ్రెస్‌కు తమ జీవితాన్ని అర్పణంచేసిన వృద్ధ కాంగ్రెస్ వాములు సైతం ప్రభుత్వ విధానాలను – ప్రభుత్వ కృషిని ప్రజలకెరిగించడం, దానికనుగుణంగా వారి అభిప్రాయాలను, వైఖరిని రూపొందించడం జరగడంలేదు. కడకు నంవత్సరానికొక్కసారైనా గాంధీజీవంటి మహాత్ములను నంస్మరించడం, స్వాతంత్ర్యదినవంధుగ జరపడంకూడాలేదు. ఒకనాడు స్వార్థత్యాగానికి, ప్రజాసేవకు, ఆదర్శవర్తనకు ప్రతికంగానిలిచినకాంగ్రెస్ ఈనాడు స్వార్థానికి, సంకుచితత్వానికి, అధికారదాహానికి మారుపేరుగా పరిగణింపబడుతున్నది. కాంగ్రెస్ నంస్థ తమదని సామాన్యకాంగ్రెస్‌వాది భావించడంలేదు. సామాన్యకాంగ్రెస్‌వాదిగాదు, కాంగ్రెస్‌కు తమ జీవితాన్ని అర్పణంచేసిన వృద్ధ కాంగ్రెస్ వాములు సైతం అ నంస్థపట్ల తమ ఆత్మీయతను కోల్పోతున్నారు. అది కొందరుస్వార్థపరులకు పరిమిత మైననంస్థగా; వారి అభిరుచులకు, అభిప్రాయాలకు, ప్రాబల్యానికి వుపయోగపడుతున్న నంస్థగా అభిప్రాయపడుతున్నారు.

ప్రజాస్వామ్యాన్ని మన జీవన విధానంగా నిర్ణయించుకున్నాము. దానికిమధ్యే తక్షిప్తమైన విలువల నిస్తున్నాము. కాని నిత్యజీవితంలో అడుగడుగున దానికి విఘాతం కల్గిస్తున్నాము. ప్రజాస్వామ్యాన్ని ఒక విధానంగా నిర్దేశించిన కాంగ్రెసే దానికి విస్పష్టంగా వ్యవహరిస్తూ, దానివల్ల ప్రజలకు విశ్వానంలేకుండా జేస్తున్నది. కాంగ్రెస్ నంఘ ఎన్నికలు మొదలు, చర్చలవరకు ఒక కృత్రిమ ప్రజాస్వామ్యం అమలు జరుగుతున్నదేగాని, నిజమైన ప్రజాస్వామ్యానూత్రానికి చోటులేకుండా పోతున్నది. ప్రజాస్వామ్య మార్గాలుగా భావింపబడే నాయకులకు వ్యతిరేకంగా, తనకెంతటి విశ్వానంగల విషయంపైనైనా తన హృదయైకమైన అభిప్రాయాలు వెల్లడించలేనున్నాడంటే; ఒకవేళ వెల్లడించినా అటాంటివ్యక్తి నాయకుల ఆగ్రహానికి గురియవుతున్నాడంటే ప్రజాస్వామ్య స్థానంలో నిరంకుశ ప్రవృత్తి వివిధంగా బోజులేసుకుంటున్నదో వూహించండి. కాంగ్రెస్‌లో అపారమన్వయంగా వ్యాపించిన ఈ నిరంకుశ ప్రవృత్తి, ప్రజాసేవా రంగంలో కూడా పూర్తిగా ప్రవేశించినున్నది. అధికారంలో వున్నవారికి ప్రతిగా మాట్లాడాలంటే భయకంపితులవుతున్నారు; ప్రతిఒక్కరు నోటికి తాళాలు వేసుకొని, అన్నిటికీ అంగీకారాన్ని నటిస్తున్నారు. బాగే మాగమ్ అయిందా అనిపిస్తుంది. దీని విషఫలితాలు ఎంత భయావహంగా పరిణమించగలవోననే భయంకలుగుతున్నది.

సోషలిస్టు నమాజ స్థాపనము మనవిధానంగా స్వీకరించాము. వివిధ వర్గాలమధ్యవున్న ఆర్థిక తదితర తారతమ్యాలను తగ్గించుటకు కంకణంకట్టుకున్నాము. అందరికీ నమానావకాశాలు కల్గించగలమని వాగ్దానంచేసాము. తదనుగుణంగా ప్రణాళికలు రచించుకొని పురోగమిస్తున్నాము. క్రియాచూపంగా సోషలిజం ఎప్పుడు కనబడుతుందో, అసలు రానబడుతుందో లేదోగాని, ప్రస్తుతానికి ఈ నినాదం ప్రజలను పెదరగొట్టేస్తున్నది; వివిధ వర్గాల ప్రజల స్వేచ్ఛను ప్రశాంతిని హరించివేస్తున్నది; జీవితం ఒక దిగ్బంధనంగా తయారవుతున్నదా అనిపిస్తున్నది. ఇదీనాక మాటలలో సోషలిజమేగాని, చేతలలో శూన్యంగా కనపడుతుంది. మైగా, ఈ సోషలిస్టు ఆశయము, ఈ ప్రణాళికాకార్యయము కొంత

—మొదవ 7-వ పేజీలో

శ్రీమతి

చెన్నారెడ్డి సులోచన



వాకాడురాజపాళెం శ్రీ పోగొల్లు రమణా రెడ్డిగారి కుమార్తె, భర్త చెన్నారెడ్డి వెంకారెడ్డిగారు అమెరికాలో అగ్రికల్చరల్ ఎకనమిక్సు రీసర్చి చదువుచున్నారు. వారివద్దకు సులోచనగారు 1-4-64 తేది మద్రాసునుండి విమానంలో బయలుదేరి వెళ్ళినారు.

ఒంగోల్లో ఏజంటు కావాలె

ఒంగోలులో 'జమీన్ రైతు' అమ్ముటకు ఏజంటు కావాలె - వివరాలకు:-

మేనేజరు:

జమీన్ రైతు—నెల్లూరు.

రైస్‌మిల్లుఆయిల్ ఇంజన్ అమ్మబడును.

20 H. P. ఇంపీరియల్ కట హారిజాంటల్ ఆయిల్ యింజను అమ్మకము నకు సిద్ధముగా యున్నది.

అడ్రసు:-

టి. వెంకటసుబ్బయ్య,

ఆయిల్ కంపెనీ అధిపతి.

పొగతోట—నెల్లూరు

ఇంజనీరు కావాలి

ఒక కంట్రాక్టరువద్ద పనిజేయుటకు అనుభవజ్ఞుడైన టెక్నికల్ మ్యాన్ కావాలె. ఎల్. సి. ఇ., లేక ఎ. ఎం. ఐ. ఇ. చదివి, రిటైర్ అయియుండినా పరవాలేదు. తెలుగు బాగవచ్చియుండవలెను.

వివరాలకు:-

బాక్సు నె 115 రు.

C/o జమీన్ రైతు - నెల్లూరు.

అమలాపురం సబార్డినేట్ జడ్జికోర్టులో

S C. 126 of 63. E P. 314 of 63

పూమిడిపల్లి సుబ్బారావు

—వాది - డిక్రీహోల్డరు.

(1) గవర స్వామినాయుడు.

(2) గొలకోటి నారాయణరావు.

—ప్రతివాదులు - జడ్జిమెంటుడెటర్లు.

ఈ నెంబరు 1-వ ప్రతివాది తాలూకు షెడ్యూలు స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 21-4-1964 తేది పగలు 10½ గంటలకు ఒగాయితు వేలము కాబోవుచున్నది.

— షెడ్యూలు —

తూర్పు గోదావరిజిల్లా, అమలాపురం తాలూకా, అమలాపురం సబురిజిస్ట్రారులో కేంద్ర పనువల్లె గ్రామంతాలూకు జిరాయితీ పల్లం రివిజన్ సర్వే నె. 129/1 రు పూరా ఎ. 2-80 ట్లు భూమి యిందులో నానా వంట్ర్ట్ర ముల తోను 1-వ ప్రతివాది అవిభక్తపు ½ వంతు వేలము వాడెలను.

—డి. సూర్యనారాయణ—అడ్వకేటు.

జమీన్ రైతు

శ్రీ క్రోధి అధిక జ్యేష్ఠ బహుళ షష్ఠి
శుక్రవారం 3-4-1964

రాజ్యాంగ సవరణ

భూమిపై తరతరాలుగావున్న తమ హక్కును భగ్నంచేసే రాజ్యాంగం 17-వ సవరణ ఆందోళనకరంబినట్లు, భారత రైతాంగాన్ని మరేదట్టము ఆందోళన పరచలేదంటే అతిశయోక్తి గాదు. ఈ సవరణబిల్లు వారిలో అలోచనలను రేకెత్తించింది, చైతన్యాన్ని కల్గించింది, కర్తవ్యతావరాయణులను గావించింది. భూగరిష్ఠ పరిమితుల చట్టాలు పెద్ద భూస్వాములలోమాత్రం వ్యతిరేకతను కల్గిస్తే, ఈ రాజ్యాంగ సవరణబిల్లు పెద్ద-చిన్న భేదాలేకుండా, రైతు అనే ప్రతిఒక్కరి విముఖతకు గురియైనది. భూస్వామి - చిన్నరైతు అను విచక్షత లేకుండా యావత్ రైతాంగము దీనిని ప్రతిఘటిస్తున్నది, ఈ బిల్లు నుపసంహరింపబడాలని ఏక కంఠంతో కోరుతున్నది.

రైతాంగంలోని ఈ గాఢమైన అసంతృప్తి, ఆందోళన ఒక ఉద్యమరూపం దాల్చ లేదంటే, దానికి కారణం ఆ వర్గంలోని సహజమైన సంఘటనాశక్తి రాహిత్యమే. దేశంలో ప్రధానమైన రాజకీయపక్షంగా కాంగ్రెస్‌వుండడం, అది పాలకపార్టీ కావడం, పంచాయితీ మొదలు పార్లమెంటువరకు అది అధికారాన్ని చేత పట్టుకొనివుండడం, ప్రజాసమస్యకంటే, నిజాభిప్రాయాలు నమ్మకాలకంటే కాంగ్రెస్‌వాదులకు స్వీయ అధికార పరిరక్షణ ప్రధానం గావడం; రైతు కార్మిక ప్రజోద్యమాలు తన గుత్త సొత్తని ప్రకటించుకునే కమ్యూనిస్టుపార్టీ అంతరంగికంగా రైతాంగ వ్యతిరేకికావడం — ఈ కారణాలవల్లగూడా 17-వ రాజ్యాంగ సవరణపట్లవున్న రైతుల వ్యతిరేకత ఒక మహోద్యమరూపాన్ని పొందలేదు. కాని ఇంకా ప్రతిపక్షాలలోగూడా ప్రథమ స్థానాన్ని పొందని స్వతంత్రపార్టీ అధ్వర్యాన ఈ ఉద్యమం ఈమాత్రమైనా ఒక స్వరూపాన్ని పొందగలిగిందంటే, రైతులలో ఈ సవరణపట్లవున్న వ్యతిరేకత ఎంత తీవ్రమైనదో వూహించవచ్చు. ఈ బిల్లుపట్లవున్న రైతాంగ వ్యతిరేకతకు మరొక సాదృశ్యం, దేశంలోని ఏ ఒక్క వ్యక్తిగూడా దీనిని సమర్థించకపోగా, నిశితంగా విమర్శించడమే.

ప్రజాభిప్రాయంవల్ల, రైతాంగ శ్రేయంవల్ల ఏమాత్రం లక్ష్యమున్నా ఇపాటికి ఈ బిల్లును వుపసంహరించుకొనుట ద్వారానో, లేక దానిని కనీసం మార్పు చేయుడం ద్వారానో ప్రభుత్వం సముచితంగా వ్యవహరించి వుండేది. కాని ప్రభుత్వం ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్ని గమనించలేక పోతున్నదంటే దానికి కారణం రైతులనుండి ప్రత్యక్ష ప్రతిఘటన చాలినంత లేకపోవడమే ననుకోవాలి; లేక ప్రజాభిప్రాయాన్ని మన్నించేవుద్దేశ్యం ప్రభుత్వానికి లేదనైనా అనుకోవాలి. ఏదిఏమైనా తమ్ము కేయున్ను కాంగ్రెస్ ప్రభుత్వాలక్రింద భద్రంగా లేదనే విశ్వాసాన్ని రైతాంగానికి కల్గివున్నది.

ఈ రాజ్యాంగ సవరణకు సంబంధించి పార్లమెంటు వుభయ సభల పరిశీలకసంఘం కొన్ని మార్పులను చేసింది. వాటిలో ప్రధానమైనది గరిష్ఠ పరిమితులకులోబడి, స్వంత సేద్యంక్రిందవున్న కమతాల భూములను ప్రభుత్వం తీసుకొనే టప్పుడు మార్కెట్ రేటు ననుసరించి పరిహారం చెల్లించాలనేది. గుడ్డిలో మెల్ల మేలన్నట్లు ఇది కొంతవరకు చిన్నరైతులకు అనుకూలమైనదే. సెలక్టుకమిటీ ఈ మార్పునైనా చేయుటకు కారణం, ఈ బిల్లుపట్లవున్న వ్యతిరేకతను తగ్గించడమే కావచ్చు. కాని ఇదిఒకవిధంగా ప్రమాదకరమైనదే. సీలింగుమేరకైనా స్వంతంగా వ్యవసాయం చేయడం ఏ రైతుకూ సాధ్యమయ్యే పనికాదు. అసలు 'స్వంతం' అనే పద నిర్వచనమే వివాదాస్పదమవుతుంది. అదీగాక సీలింగు అన్ని రాష్ట్రాలలో ఒకేవిధంగాలేదు. భవిష్యత్తులో ఈ పరిమితి ఇవిధంగానే వుంటుందనే నమ్మకంలేదు. అలాంటప్పుడు సీలింగుపేరుతో, స్వంత సేద్యం పేరుతో నేడు తప్పిపోయే ప్రమాదము రేపుముంచుకొరాదనే నమ్మకమేమున్నది. సీలింగు మేరకైనా రైతులకు రక్షణ కల్పించడం ప్రభుత్వవుద్దేశ్యమైతే తిరుగా అందులో స్వంత సేద్యం అనే పరతును విధించవలసిన అవసరం లేదు. దీనినిబట్టి ఇందులో ఏదో అంతరంగికోద్దేశ్యం ఇమిడివున్నదని అనుమాన పడవలసి వస్తున్నది.

జమీందార్లవంటి వర్గాలకు వర్తించే 'ఎస్టేటు' అనుపదాన్ని సెంటు భూమి కలిగిన రైతుకుగూడా అన్వయింపజేయడం అనుచితం. ఎవరి రక్షణకైతే ప్రభుత్వం ఎస్టేట్లను రద్దుచేసిందో, ఆ రైతునే ఎస్టేటు దారునిజేసి, అతనిని తుదముట్టించజూడడం ఘోరం.

భూములకు న్యాయంగా పరిమితులు విధించవలసిందే. కాని రైతు స్వామ్య వ్యవస్థను నిర్మూలనంజేసి, దాని అస్తికలపై సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలనే ధురూహాలు ప్రమాదకరమని, దానివల్ల ఇప్పటికే కుంటుపడిన వ్యవసాయోత్పత్తి మరింత క్షీణించిపోగలదని చెప్పక తప్పదు. ఈ ప్రయోగాన్ని విరమించవలసిందిగా ప్రభుత్వాన్ని, ఈ సవరణ బిల్లు తిరుగా చర్చకు వచ్చినప్పుడు ప్రజాభిప్రాయాను గుణంగా, రైతు శ్రేయోదాయకంగా వ్యవహరించవలసిందిగా పార్లమెంటు సభ్యులను కోరుతున్నాము. దీనిని పార్టీ సమస్యగా తీసుకోవద్దని, ఆనాథాలో నూటికి ఎనభైమందిగాగల రైతాంగ సమష్టి సమస్యగా పరిశీలించవలసిందనిగూడా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ వారం విశేషాలు

కాశ్మీర్‌లో ఆసక్తిగల పరిణామాలు పొడసూపుతున్నవి. కొత్తగొంతులు వినబడుతున్నాయి. గులాంమొహిద్దీన్ కారా 'పాకిస్థాన్‌కుజై' అంటున్నాడు. మౌలానా మహమ్మద్‌సయ్యద్‌మసూదీ ప్రభృతులు 'షేక్‌అబ్దుల్లాను విడుదలచెయ్యాలి' అనే నినాదాలు లేవదీస్తున్నారు. ఈ కొత్త కంఠాలు సరికొత్తగా ఇటీవలనే వినబడుతున్నాయి. చిటిమధ్య శ్రీ షేక్‌అబ్దుల్లాను త్వరలో విడుదలచేస్తామని కాశ్మీర్‌ప్రధాని శ్రీ సాదిక్ ప్రకటించారు. ఇంతకూ ఆయన ఢిల్లీకిచెప్పి ఈ ప్రకటన చేసినట్లులేదు. షేక్‌అబ్దుల్లాగారు గత అరుసంవత్సరాల నుండి జైల్లోవుంటున్నారు. ఆయనపై పాకిస్థాన్‌గూఢచారి చర్యలు, దేశద్రోహకర చర్యలకు సంబంధించిన కేసు చాల సంవత్సరాలనుండి అట్లనే వుంటున్నది.

షేక్‌అబ్దుల్లాగారితోబాటు కాశ్మీరు కుట్రకేసులో ప్రధానపాత్ర వహించిన మిర్జాఅఫ్జల్‌బేగ్ ప్రభృతులను విడుదల చేసేదిలేనిది శ్రీ సాదిక్ స్పష్టంగా చెప్పలేదు. మున్ముందు కాశ్మీర్ అసెంబ్లీ సభ్యులు షేక్‌అబ్దుల్లాను విడుదలచేయాలని తనకు ఒక మెమొరాండం సమర్పించారని శ్రీ సాదిక్ వెల్లడించారుకూడా.

మొన్నీమధ్య ఢిల్లీలోజరిగిన అఖిల భారత కిసాన్‌సమ్మేళన్‌లో మాట్లాడుతూ శ్రీ దాజీ - 'సంవత్సరాల పర్యంతం కేసు విచారణ పూర్తిచేయకుండా ఒక వ్యక్తిని ఇట్లా జైల్లోవుంచడము లజ్జాకరమైనవిషయం. ఇండియా వైదేశిక విధానానికి పటిష్ఠతాత్వం తొలగించాలంటే శ్రీ అబ్దుల్లాను విడుదలచేయాలి' అని చెప్పిన మాటలు పాఠకులకు విదితమే.

దేశంలో ప్రజాస్వామికమాత్రం - అబ్దుల్లాను ఇన్నాళ్ళు జైల్లో యెందుకు పెట్టారో, ఇప్పుడెందుకు విడుదలచేస్తున్నామని ప్రకటిస్తున్నారో అర్థంకావడంలేదు.

కాశ్మీర్ మొట్టమొదటి ప్రధాని శ్రీ అబ్దుల్లాను 1953 ఆగస్టు 8 తేదిన డిస్మిస్ చేసి, ఆగస్టు 9 తేదినుండి డిటెన్షన్‌లో వుంచారు. 4½ సంవత్సరాలైనతర్వాత 1958 జనవరిలో విడుదలచేశారు. మళ్ళ 1958 ఏప్రెల్‌లో అరెస్టుచేశారు. పాకిస్థాన్‌తో పొత్తుగలిపి, కాశ్మీర్‌ను పాకిస్థాన్‌వశంచేయాలని కుట్రపన్ని, కాశ్మీర్ భద్రతకు వెల్పతిసేచర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ కాశ్మీర్‌కుట్రకేసును ఆయనపై పెట్టారు. అయితే ఈకేసు విచారణ ఇట్లా ఇన్నివాళ్లు యెందుకని కొనసాగుతున్నదో, కేసు విచారణకాకముందే యిప్పుడెందుకని విడుదల చేయాలంటున్నారో సామాన్యుడికిమాత్రం బోధపడ్డంలేదు. మొత్తానికి చూడబోతే కాశ్మీర్ సమస్య ఆందోళనకరంగా వుంటున్నది.

కాశ్మీర్‌లో ఇట్లా రాజకీయరంగం గందరగోళంగావుంటే, ఆర్థికరంగమూ అసంతృప్తికరంగావుంది. యాత్రికులు రావడంలేదు. కాశ్మీర్‌కు యాత్రికులువచ్చే ఋతువు అప్పుడే ప్రారంభమైనా, యాత్రికులుమాత్రం వచ్చేసూచనలు కన్పించడంలేదు. సరిహద్దుప్రాంతాల్లో గొడవలు, కాశ్మీర్ అంతరంగికపరిస్థితిలో ఆందోళనలు- ఇట్లావుంటే యాత్రికులుమాత్రం ఏంచేస్తారు? మొత్తానికి కాశ్మీర్ కొత్తప్రభుత్వము గడ్డుపరిస్థితులనే యెదుర్కోవలసి వస్తున్నది.

కాశ్మీర్‌రాజ్యాంగంలో కొన్ని ముఖ్యమైనమార్పులుసూచిస్తూ- సదర్ ఇ రియాసత్ అనే హోదాను గవర్నరుగాను, రాష్ట్ర ప్రధానమంత్రి హోదాను ముఖ్యమంత్రిగాను ఇతర రాష్ట్రాలమాదిరిగా యిక్కడకూడా మార్చడానికి కాశ్మీర్‌ప్రభుత్వము రూపొందించినబిల్లు కాశ్మీర్ రాష్ట్ర శాసనసభ పరిశీలకసంఘానికి పంపించింది. వచ్చే శాసనసభసమావేశానికి ఈ సంఘం తననివేదికను సమర్పిస్తుందట.

పాక్ - భారత దేశీయ వ్యవహారాల మంత్రుల సమావేశం జరగాలనిసూచిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాసినలేఖకు శ్రీ అయూబ్ అంగీకారాన్ని తెలిపారు. ఉభయదేశాలమంత్రుల సమావేశం ఢిల్లీలో ఈనెల 7 తేది జరుగుతుంది. అయితే అయూబ్, భుట్టోగారలుచేసే విద్వేషప్రకటనలచూస్తుంటే, ఈసమావేశం ఏమైనా సాధించగలదాఅనే అనుమానం కల్గుతుంది. ఈసమావేశాలు, ఒప్పందాలు పాకిస్థాన్‌కు ఏమిలెక్క? ఈ దశాబ్దంలో పాకిస్థాన్ ఎన్నిఒప్పందాలు భగ్నంచేయలేదుగనుక? నెహ్రూ - లియాకత్‌అలీఖాన్ ఒప్పందం ఏమయింది? ఆ ఒప్పందాన్ని గౌరవించి అందులోనిషరతులుపాటిస్తే, పాకిస్థాన్ నుంచి లక్షలాదికాందిశీకులు తరలిరావడానికి ఇండియాకు యెందుకు తరలివస్తున్నారు? ఏమైనా రోజురోజుకు దిగజారిపోతున్న ఇండియా - పాక్ సంబంధాలు మెరుగుకావడానికి 'దింపుడుకళ్లం' ఆశగానైనా ఈ ఉభయమంత్రుల సమావేశం కనబడుతున్నది.

—తరువాయి 11-వ పేజీలో

రాజధాని విందులు – వినోదాలు

ఆంధ్ర పౌరసంబంధాలశాఖ బెంగాల్‌ను అనుసరించాలె

(మా హైదరాబాదు విలేఖరి)

మార్చినెల, హైదరాబాదులో సాధారణంగా శాసనసభ బడ్జెటు సమావేశానికి ప్రసిద్ధి. కాని ఈ సంవత్సరం విందులు వినోదాలకు, అంతకన్నా ప్రసిద్ధి చెందిందని భావించవచ్చును. వినోదాలలో చెప్పదగినది, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఏకాడమీవారు రవీంద్ర భారతిలో నాలుగు రోజులపాటు ఏర్పాటు చేసిన నాట్యోత్సవాలు, సదస్సులు. ఇవి అఖిలభారత ప్రాతిపదికపైన జరిగాయి. వీటిలో విఖ్యాత నాట్య శాస్త్రవేత్తలు, నాట్యకారులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన వేదాంతం రాఘవయ్యగారు ఆశించినట్లు సదస్సులో ప్రసంగాలన్నీ భారతదేశంలో ప్రధానంగా విలసిల్లుతున్న భరతనాట్యం, కథక్, కథాకళి, మణిపురి, కూచిపూడి, ఒడిస్సీ నాట్య సంప్రదాయాల్లో మౌలికంగావున్న సారూప్యం, భావైక్యతలను నిరూపించడానికే వుద్దేశించబడి. ఈ వివిధ సంప్రదాయాలకు చెందిన ప్రముఖులు, సాధకులు, తమతమ ప్రాంతాలలో నాట్యరంగాలలో ప్రత్యేకంగా ఎదుర్కొంటున్నసమస్యలను చర్చించుకుని తమ తమ అనుభవాలను చెప్పుకున్నారు. నాట్య శాస్త్రం, సంప్రదాయాల స్వచ్ఛతను పరిరక్షించడానికి మార్గాం నన్వేషించారు కూడా. ఈ చర్చలవల్లనేకాక, ప్రఖ్యాత కళాకారులైన శ్రీమతి బాలసరస్వతి, దమయంతీజోషి, కుమారి సావర్ణీముఖు లు మొదలైనవారి ప్రదర్శనలను చూసి ప్రయోజనం పొందే అరుదైన అవకాశంకూడా స్థానిక నాట్య కళాకారులకు అభిమానులకు లభించింది ఏకాడమీ పుణ్యమాఅని.

ఇలా అఖిలభారత ప్రాతిపదికపైన నాట్యోత్సవాలు గోష్ఠి జరగడం రెండవసారి. మొదటిదఫా జాతీయ ఏకాడమీవారు జరిపించారు. ఈసారి మన రాష్ట్ర ఏకాడమీవారు జరిపించారు. రాష్ట్ర ఏకాడమీవారు ఇంతకుపూర్వమే కూచిపూడి నాట్యపద్ధతిపై ప్రదర్శనలు, గోష్ఠి ఏర్పాటు చేశారు. వేదాంతం రాఘవయ్యగారి సూచననుసరించి. జానపద నృత్యాలకు సంబంధించిన ప్రదర్శనల గోష్ఠికూడా ఏర్పాటు చేస్తారని ఆశించవచ్చును.

అంతర్రాష్ట్రీయ సాంస్కృతిక సంబంధాల కార్యక్రమం పురస్కరించుకొని ఈ సంవత్సరం వంగదేశ నృత్య ప్రదర్శనలను చూసే అవకాశం రాజధాని వాసులకు లభించింది. నిజామాబాదు, ఆదిలాబాదు మొదలైన ఇతర పట్టణాలలోకూడా యీ బృందం ప్రదర్శనలు జరిగాయి. వీరిప్రదర్శనం పుణ్యావుసమైన భారత కవుల

—తరువాయి 11-వ పేజీలో

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

* ట్రూమన్ డాక్ట్రిన్‌తో బాగుపడిన గ్రీస్‌లో దాని విధాతకు 'గో హెూం' స్వాగతం!
* గ్రీస్‌లోవలెనే కాశ్మీర్‌లో జరుగుతున్నది
* ప్రపంచరంగంలో పాశ్చాత్యరాజ్యాలు రష్యాను జయించగలవా?
* వీరిని నమ్ముకొని తటస్థులుఏమికాను?

ప్రపంచ రాజకీయాలలో కృతజ్ఞత అనేది వున్నదా? వున్నట్లు మనకు తెలియదు. ఇటీవల గ్రీస్ రాజు మరణించగా కర్మాంతరాలకు వెళ్ళిన అమెరికా మాజీ అధ్యక్షుని 'పో, ఇంటికిపో, నిదేశంవెళ్లిపో' అన్నారు గ్రీస్‌లోని ధూర్త యువజనమండలీయులు. కారణం?

సైప్రస్ గ్రీస్‌లో కలియడానికి అమెరికన్లుగాని బ్రిటిష్‌వారుగాని తోడ్పడలేదట!

ఈ అమెరికా మాజీ అధ్యక్షుడే 'ట్రూమన్ డాక్ట్రిన్' విధాత.

1947 లో గ్రీస్, టర్కీ దేశాలు నాటి రష్యా విదేశ నీతిపోకడకు భీతిజెంది అమెరికా సాయాన్ని అర్థించినవి. పంద మిలియన్ల డాలర్ల సాయం రెండు దేశాలకు ప్రెసిడెంట్ ట్రూమన్ యిప్పించాడు.

1947 మార్చి 12వ తేదీన గ్రీస్ పరిస్థితిని అయన అమెరికన్ కాంగ్రెస్ (పార్లమెంట్) ఎదుట ఇట్లా వర్ణించినాడు: 'గ్రీస్‌లో అంతర్యుద్ధం వచ్చింది. వెయ్యి గ్రామాలు దహనమైనవి. 85 శాతం పసిపిల్లలు క్షయలో వున్నారు. గ్రీస్‌లోని ప్రభుత్వం పూర్తిగా నిర్వ్యమైనది కాకున్నా, సహాన భావంతో మనం సాయపడవలెను. ఇదివరకు అనమ్రగమైన ప్రభుత్వాలపట్ల సహానంచూపి, మనం సాయపడలేదా? అట్లే మనమిప్పుడు చేయవలెను.'

దీనిని కొందరు ఎదిరించినారు. ఐనప్పటికీ ప్రపంచ రాజకీయాలలో అమెరికా తొడబడిందని తెలియజేయడానికై ట్రూమన్ కోర్కెను అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించినది.

గ్రీస్ అల్బేనియా కాకపోవడానికి కారణం ట్రూమన్ డాక్ట్రిన్ – ఇది చరిత్ర ప్రసిద్ధం.

అట్టి ట్రూమన్ మహాశయునికి గ్రీస్‌లో కాలాంతరమందు లభించిన స్వాగతమేమంటే 'ట్రూమన్, గో హోమ్!'

జపాన్‌లో అంతే కాలేదా? జనరల్ మకార్థర్ పుణ్యమాలని బతిగిన జపాన్ పైకి లేచింది. చిల్లరించింది. ఐసెన్‌హోవర్ రాబోతే 'వద్దుపో' అని అతివాద యువజన మండలి కేకలువేసింది. ఆయన రానేలేదు. ఐనప్పటికీ, వాణిజ్యరీత్యా, పారిశ్రామికంగా జపాన్, అమెరికా నేడు భాగస్వాములని అందరికీ విదితమే. 'లైఫ్' పత్రికలోని అడ్వర్టయిజ్‌మెంట్లను చూస్తే, ఈ సంగతి స్పష్టమవుతుంది.

ఇంతకూ లోకంపోకడ అంతే పను కొండి. రాజకీయములందు నెగ్గేది శక్తి, చాతుర్యం, ప్రభావం.

కృతజ్ఞతలు, గితజ్ఞతలు – ఇవెక్కడి మాటలు? మన అలీన విధాన కర్తలు దీనిని గమనించి నడచుకోవటం మంచిది.

మహాత్మగాంధి, శాంతిదూత ఏసుక్రీస్తు, కారుణ్యమూర్తి బుద్ధదేవుడు – వీరిబోధలు కేవలం రాజకీయాలకుగాక ప్రపంచ జీవనమంతటికీ, పరిపూర్ణంగా వ్యక్తి, సంఘం, దేశం, లోకం అంతటికీ వర్తించేవిగాని, ఇతర జీవనమంతా ఇంకోమార్గాన జరుగుతూ వుండగా రాజకీయాలకు మాత్రం గాంధిబోధ వర్తిస్తుందనిచెప్పి,బలహీనంగా సంచరించడం క్షంతవ్యంగాదు. అలీన విధాన కర్తలకిదే కడపటి హెచ్చరికను కాలపురుషుడిస్తున్నాడు; కనువిప్పు కలిగిస్తున్నాడు.

• • •

సైప్రస్‌లోకి బర్మాండు, స్వీడన్, కెనడాల సాయంతో ఐరాస కార్యదర్శి ప్రపంచ శక్తిని తెచ్చి దించినాడు. కెనడా ఇందులో అగ్రగామియై ప్రవర్తించింది. కాని చరిత్రకారుడు ప్రాపంచిక దృష్టితో పరిశీలించి కెనడా పాత్రను అధికంగా ప్రశంసించక మానడు.

సైప్రస్ ఉదంతం పెద్దలకు, పిన్నలకు అందరికీ నోటీసనుకోండి. ప్రపంచ రాజకీయాలనేవి పెనవేసుకున్న ఈ బీరామండలంలో ఏ కాగాన్ని ఎవరూ కేవలం తమ బలంకుంది (పరోక్షమైన పలికి) క్రిందకు తెచ్చుకోవాలని గుర్తించవలెను.

అనాడు గ్రీస్ రాజ్యాన్ని రక్షించిన అమెరికా ప్రపంచ రాజకీయాలలోని మార్పును గమనించక, బ్రిటిష్ స్థావాన్ని సైప్రస్‌లో తాను ఆక్రమించదలచి, గ్రీస్ ప్రజల క్రోధానికి గురియైనది. రష్యా పమయానికి అడ్డంవచ్చి సైప్రస్‌లోని గ్రీస్ పక్షానికి సాయపడింది. అమెరికన్, బ్రిటిష్ లేక నాటో (పశ్చిమ రక్షణ్రశేణి) పటాలాలు వద్దు, ఐరాస దళాలే కావలెను- అని కోరిన గ్రీస్ పక్షీయుల అభీష్టం నెరవేరింది.

ఈ విధంగా బ్రిటిష్ ఆశయాలుగల సైప్రస్‌లో రష్యా జోక్యం అక్కడి అధిక సంఖ్యాకులకు ఆనంద కారణమైంది.

సైప్రస్‌లో అల్పసంఖ్యాకులైన తురుష్కులకూ, అధిక సంఖ్యాకులైన గ్రీక్ వారికీ తగాదాలు రాగా తమాషాచూచి, తత్ఫలితంగా తమ పెత్తనాన్ని నిల్పుకొనదలచిన పెద్దలగతి ఏమైనది? టర్కీ లక్ష్యపెట్టలేదు. గ్రీస్ ఆగ్రహాన్ని వెలిబుచ్చింది. సైప్రస్‌లోని అధిక సంఖ్యాకులు తమ (పాశ్చాత్య రాజ్యాల) వైరిపైన రష్యా జోక్యాన్ని కోరియాడుతున్నారు.

కాశ్మీర్‌లోకూడా అదేగదా జరగడం? ఎర్రచైనాలో కలిసిన పాక్ సీమను (అందులోగల తమ ఆశయాలకోసమో, ఏమో) పాశ్చాత్య రాజ్యాలు మన్నించి,

—౧౧వ 11-వ పేజీలో

డాంగీయం

1924లో అప్పటి ప్రభుత్వానికి డాంగే వ్రాసినాడని చెప్పబడుతున్న ఉత్తరాలలో దస్తూరి డాంగేదేనా లేక పోర్జరీయా అనువిషయం పరిశీలించి తేల్చుటకు భారత ప్రభుత్వ పోలీసుల ప్రవీణులను నియమిస్తుందట. డాంగేలేఖ నిజానిజాలు తేలేలోగా, కమ్యూనిస్టుపార్టీ మాత్రం రెండు ముక్కలైపోవడం ఖాయం! డాంగేవర్గంలో జనవ పున్నయ్య వంటివారు పార్టీనుండి బైటకు గెంటబడుతున్నారు.

పైలేఖతో డాంగేను గలభా పట్టించిన బొంబాయి ఇంగ్లీషు వారపత్రిక 'కరెంట్' మరొక క్రొత్తవార్తను బయటపెట్టింది. 'స్పెషియల్' అను కృష్ణమీనన్‌గారిఢిల్లీదినపత్రిక భాగస్తులలో 'ఎస్. అమృత్' అనేది శ్రీపాద అమృత డాంగే (ఎస్. ఏ. డాంగే) సంకేత నామమట. ఇదీ ఒక చిన్నపాటి తుపాను లేవదీస్తున్నది.

వారం... వారం...

దేశద్రిమ్మరి

విచిత్రమైన రాజకీయ పరిణామాలకు పరిశోధనాలయంగా మారిన ఉత్తరప్రదేశ్ ★★

ఉత్తరప్రదేశ్ విచిత్రమైన రాజకీయ పరిణామాలకు పరిశోధనాలయంగా మారింది. లోగడ, పరిపాలకవర్గంలోని ముఠాతత్వ పరాకాష్ఠ అక్కడనే అందుకొనినది. ముఖ్యమంత్రి ఎన్నిక స్వక్రమం కాదని అక్కడనే సవాల్ చేయబడినది. అంతకుపూర్వం, గొప్ప విషయజ్ఞుడు, రాజనీతి విశారదుడు అయిన ఒక ముఖ్యమంత్రి పదవీత్యాగం చేయవలసివచ్చింది. కొన్ని అంశములందు కేరళకంటే పైచేయిగానే ఉత్తరప్రదేశ్ ఉంటున్నది.

అట్టి ఉత్తరప్రదేశ్‌లో కొత్తగా ఒక కల్లోలం పుట్టింది. ఒక శాసనసభ్యుడు స్పీకర్ ఆజ్ఞను ధిక్కరించినందుకై శాసనసభ తానే హైకోర్టుగా మారి ఆ సభ్యుని శిక్షించటం, ఆ శిక్షను అమలుచేయవలసినదని హైకోర్టు న్యాయమూర్తులనటం, అట్టి న్యాయమూర్తులను శాసనసభ దర్బారు ఎదుట నిలబెట్టుకోవలెననటం, ఆ ఉత్తర్వును అమలుపరచవలసిందని హైకోర్టు ఫుల్‌బెంచి మళ్ళీ శాసనసభను కోరటం యిత్యాది గాథలన్నీ జరిగిన తదుపరి, కేంద్ర హక్కులకు ఎక్కువ పట్టం వచ్చింది. ఎవరి హక్కుల అధికార్యాలు వాళ్లు స్థిరపరచుకోవాలని శాసనకర్తలు తయారవుతున్నారు.

మన రాజ్యాంగంలో శాసనసభలు, న్యాయస్థానాలు పరస్పర విరుద్ధమైనవి కావు. శాసనసభకోసమో అందరం గౌరవిస్తేనే న్యాయస్థానంయొక్క ప్రయోజనం దేశానికి దక్కుతుంది. అందువలన ఉత్తరప్రదేశ్‌లో జరిగిన యీ వ్యవహారకాండ మరెక్కడా మళ్ళీ జరగకుండా కాపాడుకోవలసిన కర్తవ్యం మన అందరిమీదా వున్నది. దేశనాయకులకు యీ విషయంలో అందరూ తోడ్పడవలెను.

మన సంటి రాజ్యంలో సుప్రీంకోర్టు ముఖ్య న్యాయమూర్తి యిచ్చే తీర్పు యిష్టం కాకపోతే, ఆయనను దేశంయొక్క సర్వాధికారి అనదగిన పెద్ద తొలగించివేస్తే, అడిగే దిక్కు లేకపోవచ్చును. జర్మాలో పాలించే పక్షంకాక అన్యపక్షాలను నిషేధిస్తే సవాల్ చేసేశక్తి లేకపోవచ్చును. ఇటువంటి ఏకపక్షమే వ్యవహరిస్తూవుంటే యిదేమి చిత్రమని ఎవరూ వ్యాఖ్యానించకపోవచ్చును. మన రాజ్యాంగంలో ఎన్నికలు, అనేక పక్షాలు, శాసనసభలు, న్యాయస్థానములు పవిత్రములు, ఆదరణీయములు. అందువలన యీ సంస్థలు ఒకదానికొకటి విరుద్ధముగా ముఖ్యాంగము. తమ ప్రవర్తనవలన ఒక ప్రతిపక్ష సభ్యుడు ప్రజాస్వామిక పద్ధతికి అపకారము కలిగించునటుల ప్రవర్తించిన యెడల, ప్రతిపక్ష స్థావరానికే అది భంగకరమగును.

ప్రజాస్వామికమందు ఒకపార్టీ శిథిలమై మరొకపార్టీ వర్ధిల్లదు. పాలించేపక్షము, ప్రతిపక్షములు సద్గుణసంపన్నమై, పుష్టి కలిగి వుండినచో,దేశకాల పరిస్థితులననుసరించిప్రజలుఒకపక్షమునుఅధికారములోకి పంపెదరు; మిగిలినది పుష్టికలిగి ప్రతిపక్షంలో వుంటూ అవసరమైనప్పుడు ప్రజాభీష్టము ప్రకారము అధికారమును గైకొను టకుశక్తివంతములుగా వుంటవి. ఈవిషయమును ఎంతశీఘ్రముగా మన పక్షములు తెలుసుకొంటే అంతచక్కగా మన ప్రజాస్వామ్యం రాణించగలదు.

• • •

కమ్యూనిస్టుపార్టీ రెండు చెక్కలయిపోయినది; ఇందులో ఆశ్చర్యమేమీలేదు. ఇదివరకే జరగవలసినది కొంచెమాలస్యమయినది.

వున్నది. రోమన్ కేథలిక్ మతమునకు పీఠము యిటలీలోని పోప్ నగరంలో వున్నది. మదీనాకు మనకు లేక పోప్ నగరానికి మనకు పుర్ణాలేమునను మన రాజకీయాలందు ముస్లిములు, రోమన్ కేథలిక్కులు మనతో సంపూర్ణాలేకుండానే జీవిస్తున్నారు. మనతో పేచీపెట్టుకొన్నవారు అవల యింకొక దేశాన్ని ప్రభుత్వాన్ని నిర్మించుకొని, నిరంతరాయంగా మనల్ని హింసిస్తున్నారు. ఈ పర్యాయం ఆ సంగతి అటొయిటో తేలిపోతుంది. అయితే ఇస్లాం, రోమన్ కేథలిక్ మతపీఠములవలెకాక కమ్యూనిస్టుపార్టీ పీఠములలో ఒకటి మనకు అనుకూలంగానూ, యింకొకటి ప్రతికూలంగానూ వున్నది. అందువలన మనదేశంలోని కమ్యూనిస్టుపార్టీలోని కొందరు యీ సమయంలో మనకు అనుకూలంగానూ యితరులు ప్రతికూలంగానూ వున్నారు.

ఈ ప్రతికూలురు బహిరంగంగానే ధ్వజమెత్తినారు. జలంధరులో (పంజాబ్) వీరంతా గుమిగూడి చర్చలుజరిపి తమ విద్రోహ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. గూఢచారుల అవసరంలేకుండానే ప్రభుత్వానికి తమ నైజాన్ని, కార్యక్రమాన్ని యీ విద్రోహుల ప్రదర్శనానికి వెల్లడి చేస్తున్నారు.

—౧౧వ 11-వ పేజీలో

రెండుముక్కలైన కమ్యూనిస్టుపార్టీ

ప్రభుత్వం అటార్నీ జనరల్ ద్వారా సుప్రీంకోర్టును అభిప్రాయం అర్థించడం జరిగింది. ఇటీవల యింకా ఏవో గాథలు జరుగుతున్నట్లుంటిని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ప్రయత్నిస్తూ మిన్నకుండవలెనని కేంద్రప్రభుత్వం ఉత్తరప్రదేశాన్ని ప్రతిమలాడుకొన్నది. అవును, మొండివాడు రాజుకంటే బలవంతుడు కదా!

ఇటీవల మనదేశంలో బాధ్యతలకంటే సంతరించకుండా చూడవలసిన బాధ్యత దేశంలోని పక్షాలన్నిటిమీద వున్నది. ముఖ్యంగా ప్రజాస్వామిక పక్షాలు దీనిని గమనించి నడుచుకొనవలసియున్నది. కొన్ని ప్రతిపక్షములు హద్దుమీరి ప్రవర్తించే ప్రజాస్వామిక వాతావరణాన్ని చెడగొట్టినయెడల, ప్రతిపక్షముల అభివృద్ధికే అది ప్రమాదకారి కాగలదు.

ప్రజాస్వామికమందు ప్రతిపక్షం ఒక

కమ్యూనిస్టుపార్టీ పీఠము యీ దేశములో లేదు. దానిపీఠములు రెండూ వెలపలనేవున్నవి. ఒకటి రష్యాలోవున్నది. ఇంకొకటి ఎర్రచైనాలో వున్నది. ఆ రెంటియందు చీలికలు కలిగినందువలన మన దేశములోని పార్టీ రెండు పాయలయినది.

కమ్యూనిస్టుపార్టీ రాజకీయమైన ఇస్లాం లేక రోమన్ కేథలిక్ మతంవంటిది. ఇస్లాం మతమునకు పీఠము మదీనాలో

పంటల తెగుళ్ళకు, చీడలకు
తక్కువఖర్చుతో అమోఘంగా పనిచేయు
నాగలి మార్కు
మందులను వాడండి.
బి హెచ్. సి. 5%. 10% 50%. డి. డి. టి 5%, 10%, 50%
మరియు యెండ్రిన్ వగైరాలు.
తయారుచేయువారు:-
ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సు (ప్ర) లిమిటెడ్
సోల్ ఏజంట్లు : ఆంధ్ర కెమికల్ కంపెనీ
స్టోన్‌హవుస్‌పేట (రేబాలవారిసందు) నెల్లూరు.
టెలిఫోన్ :: 67.

చంద్రభవన్
నెల్లూరు

30 సం॥ములుగా నెల్లూరులో
అందరి మన్నన పొందుతూ
యున్న నిలకడగల
కాఫీ భోజన హోటల్

ama

బిస్మోజాల్

అజీర్ణవ్యాధులకు దివ్యౌషధము, అతిశ్రేష్ఠమైన జీర్ణకారి. సమస్త వ్యాధులకు కారణభూతమైన అజీర్ణ వ్యాధిని మొదలంట నిర్మూలించి, దక్కని ఆరోగ్యంను ప్రసాదించెడు A. M. A. వారి కల్పవృక్షము.

ఈ ఔషధ రాజము ఈ క్రింది వ్యాధుల యందు వుపయోగించిన తక్షణమే జఠరాగ్నిని దక్కంజరచి అగ్నిదీపనము గావించి, ఆహార పచనము చేసి ఆరోగ్యమును ప్రసాదించి, జీవితమును ఉత్తేజపరచును.

అజీర్ణము (Indigestion)
అగ్నిమాంద్యం:
(Lack of appetite)
అర్మానము కడుపు ఉబ్బరము
అనాహము (పేగు మందము)
ఉదావర్తము (Gass troubles)
పరిణామశూల (Gastrytis)
అన్నద్రవశూలం (Colic)
అమ్లపిత్తము (Heart burn)
అతిసారము, అజీర్ణ విరేచనములు (Diarrhoea)
అనవసరముగ, అధికముగ ఉత్పన్నమగు పొలక, జఠరద్రవముల నియతమొనర్చి, అట్టి అధిక్యత వలన కలుగు బాధలమంట. అజీర్ణం, వమనము (Vomitting) ప్రేవులు అరచుట, మలబద్ధకము నిర్మూలించును.

వాడువిధానము — ఔషధము

1-2 చెంచాలు, ½ నిమ్మరసంతో చేర్చి రోజుకు 3 పర్యాయములు, భోజనానంతరము వాడవలెను. బాలురకు పై మోతాదులో ½ భాగము వాడవలెను. అన్ని మందుల షాపులలోను దొరుకును. రీటైల్ వెల: 112 ML (4-0Z) గల సీసా - రూ. 2—50 న. పై.లు.

తయారుచేయువారు:-
A. M. A. Laboratories (P) Ltd., HYDERABAD-16.
డిస్ట్రిబ్యూటర్సు:
ఆంధ్రా మెడికల్ ఏజన్సీస్
ట్రంకురోడ్డు—నెల్లూరు

పసిరికలు — కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

"కవికోకిల మహాకవికాకపోతే గొప్ప సైంటిస్టు అయివుండేవారు" — నెల్లూరుసభలో శ్రీ నార్ల

వ్యవసాయ, వైద్యశాస్త్రజ్ఞులకు కవికోకిల వైజ్ఞానిక బహుమతుల ప్రదానం

'కవికోకిల దువ్వూరు రామిరెడ్డి మహా కవి కాకపోతే, గొప్ప సైంటిస్టు అయివుండే వారేమో! రేడియోలంటే అపురూపమైన వస్తువుగా వుంటున్న రోజుల్లో ఒకరేడియో సెట్టును స్వయంగా తయారుచేసి నెల్లూరు మున్సిపాలిటీకి ఆయన యేనాడో బహూక రించారు; మనం ఫోటో కెమరాలను ఎరగని రోజుల్లో ఆయన స్వంతంగా ఒక కెమె రాను తయారుచేసి ఫోటోలు తీశారు. ఆయన్లో ఈ శాస్త్రవైజ్ఞానిక దృక్పథం; ఇంజనీరింగ్ పనులపట్ల లౌల్యం అపారంగా వుండేవి. అయితే ఆయన కవి గనక ఈ విషయాలను పాడి మాటల్లో చెప్ప కుండా రచనమయం చేశారు. వైజ్ఞానిక యుగానికి సంబంధించి ఆయనదొక విశిష్ట దృక్పథం. చాలమంది ఆధునిక కవులలో లేని ఆధునిక దృష్టి ఆయనలో విరివిగా వుంది. ఈనాటి యుగధర్మాన్ని ఆయన 30, 40 సంవత్సరాల క్రితమే గుర్తించి, రూపకల్పన చేసుకొని ప్రోదిచేసి ప్రతి పాదించిన బహుముఖ ప్రజ్ఞానిధులు — ఈ విశిష్ట వ్యక్తిత్వం కలిగిన మహాకవికి, మహా పురుషునికి ప్రేమతో, భక్తితో నివాళు లర్పిస్తున్నాను.' ఈ మాటలన్నది శ్రీనార్ల వెంకటేశ్వరరావు. గత శనివారం (28 తేది) సాయంకాలం ప్రొగసివ్ యూనియన్ అధ్వర్యాన కవికోకిల జయంతి సందర్భంగా జరిగిన కవికోకిల వైజ్ఞానిక బహుమతి ప్రదాన సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ నార్లగారు చెప్పినమాటలివి.

మనదేశంలో జరుగుతున్న శాస్త్ర వైజ్ఞానికోద్యమం గురించి చెప్తూ ఆయనింకా ఇలా అన్నారు — "పండు వన్నెలనో స్వాతంత్ర్యం వచ్చినతర్వాత శాస్త్రీయ దృక్పథం (Scientific outlook) విష యంలో మనంవెనుక బడుతున్నామా అని పిస్తున్నది. సూర్య చంద్ర గ్రహాణా లెట్లా యేర్పడుతాయో మున్నగు శాస్త్రవిషయా లను బోధించే సైన్సుఅధ్యాపకులు సైతం గ్రహణం వచ్చినపుడు కటికపూర్వాచార పరాయణులై సూర్యభగవానునికి అంజ లులు ఘటిస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే— శాస్త్రీయ విజ్ఞానానికీ, శాస్త్రీయ విశ్వాసా లకూ, మనపైనుండిన ప్రవర్తనకూ సామ్యం లేకుండా పోతున్నదా అనుకోవల్సివుంది. భావనలో భాగమైపోకుండా, దృక్ప థంలో, మనప్రవృత్తిలో ఈ వైజ్ఞానిక విషయ ప్రభావం ఏమీలేకుండా పోతు న్నది. ఈ శతాబ్దం తొలిదశలో వుండిన శాస్త్రీయదృష్టి అయినా ఈ 1964 లో కొరవడిందాఅనే అనుమానం కలుగు తున్నది. నేడు మనదేశంలో నేషనల్ ల్యాబొరేటరీలకు కట్టించినంత పెద్దభవనాలు ఏ దేశంలోనూ లేవని ఇతర దేశస్థులుసైతం చెప్పడం కద్దు. నిజానికి ఇంత పెద్ద నేషనల్ ల్యాబరేటరీలున్న దేశాలు ప్రపంచంలో చాల తక్కువ. కాని "రిసర్చి" ఫలితాలు పెద్దగా యేమీ కనబడ్డంలేదు. "Fundamental research' జరగడంలేదు; ప్రాథమిక



స్వర్గీయ దువ్వూరు రామిరెడ్డి

మైన పరిశోధనలు—రామన్ తర్వాత ఏమీ జరుగుతున్నట్లులేదు. ఇలాంటిసమయంలో రామిరెడ్డి స్మృతిచిహ్నంగా ఈ సభలో జరుగుతున్న కవికోకిల వైజ్ఞానిక బహుమతి ప్రదానసభలకు విశేష ప్రాధాన్యముంది." అని అన్నారు.

దేశీయ భాషల్లో నేడు శాస్త్రీయ పద జాల నిర్మాణం విషయమై జరుగుతున్న అశాస్త్రీయ ధోరణులను నిశితంగా విమ ర్శిస్తూ శ్రీ నార్లగారు ఇలా అన్నారు: 'శాస్త్రీయ పదజాలాన్ని రూపొందించు కోవడంలో నేడు చాల అవక తవకలు జరుగుతున్నాయి. Radio అనేదమలు 'నిస్తంత్రీశబ్దగ్రాహక యంత్రం' అనేవారు కూడా వున్నారు. 'wireless station' అనేదమలు 'విశంకు కార్యాలయం' అనే వితండ వాదులు బయలుదేరు తున్నారు. Neck Tieని 'కంఠలంగోటా' అని అనువా దం చేస్తున్నారు. 'Railway Signal' అంటే 'ధూమశకట ఆగమన నిష్క్రమణ సూచీ యంత్రం' అనే తిరమకలు పెడుతున్న ఈ పదజాలం దేశంలో ఎన్నాళ్లో నిలవ లేదు. ఇంగ్లీషుభాష అంత సంపన్నం కావ డానికి కారణం వాళ్లు అనేక భాషలలో నుండి సంకోచంలేకుండా అనేక పదాలను కూర్చుకున్నారు. ఉదాహరణకు ఇంగ్లీషులో 'బాండీకూట్' అనే పదంచూస్తే — తెలు గులో 'పందికొక్కు' అనే పదమున్నంది తీసుకొన్నట్లు అక్స్‌ఫర్డ్‌డిక్ష నరితెల్పుతుంది. మన భాషలోని లయకు, ప్రకృతికి అను గుణంగా కొన్ని ఉచ్చారణా మార్పులతో ఇంగ్లీషు వాడుక పదజాలాన్ని అట్లానే సంకోచంలేకుండా తీసుకోవడం బాగుం టుంది. అప్పుడే శాస్త్ర విజ్ఞానం సులభంగా ప్రజలవద్దకు పోగలుగుతుంది.' అని అన్నారు శ్రీ నార్ల.

గూడూరు వెంకటాచలం

ఈ సంవత్సరం కవికోకిల వైజ్ఞానిక బహుమాన గృహీత శ్రీ గూడూరువెంకట చలంగారు. వీరు ప్రస్తుతం 'నేషనల్‌సీడ్స్ కార్పొరేషన్' జనరల్ మేనేజరుగా వుంటు


—తరువాయి 10.వ పేజీలో

చదువా—చెత్తా? విద్యనుగూర్చి చర్చ

చెత్తను చిమ్మివేయడానికి పూనుకున్న చాగ్లా

మనం — మన చదువులు చాలా బాగా (!) వుంటున్నవని కొంతకాలంగా అనుభవైక వేద్యమైనది. చదువా, చెత్తా అనేవరకు వచ్చింది. ఈ చెత్తను చిమ్మి వేయడానికి పెద్ద చీపురుతో చాగ్లా మహా శయుడు వచ్చినాడు. పనీ, పాటా లేని 120 కమిటీలలో 60 కమిటీలను విద్యా రంగంనుండి ఆయన మాయం చేసినందుకు దేశం చేయెత్తి ఆయనకు నమస్కరించింది. అంతట, కాశ్మీర్ పర్యటనం ఆయన ఐ. రా. స. వెళ్ళ రావలసివచ్చింది. రాగానే మళ్ళీ విద్యారంగ సంస్కరణను ఆరం భించినాడు.

పత్రికా ప్రతినిధులతో మార్చి 8వ ముచ్చటిస్తూ, ఆ పిమ్మట మార్చి 12వ లోకసభలో ప్రసంగిస్తూ, విద్యామంత్రి తన అభిప్రాయాలను, అభిలాషను, కార్య క్రమాన్ని వివరించారు. అవివరణ తాత్పర్యమేమనగా: 1) హిందీ మన దేశ భాష కాకతప్పదు — అందరం పరస్పరం సంప్రదించుకోడానికి అది ఉపకరిస్తుంది. కాని, పాఠశాలల్లో బోధనా మాధ్యమ ముగా హిందీ ఉపయోగం కావడానికి సమయం పడుతుంది గనక అంతవరకు ఇంగ్లీష్ను వుంచుదాం. దక్షిణాది తనం తటతాను అధికారభాషగా హిందీని అంగీక రించేవరకు ఈ విధంగా నడుస్తాం. వంగ రాష్ట్రం, దక్షిణ హిందూస్థానం మనకు ఈ విషయంలో కలిసిరాకపోతే మన ప్రయత్నం సఫలంకాదు. 2) భాషపై ఒక నీతిని ఏర్పరుచుకుని, తేవకాలసారి దానిని గూర్చి యోచించడం, మార్పుచేయడం అనే పద్ధతులను మానుకుని; ఆ నిర్ణయానికి కట్టుబడివుండవలెను. అంటే, పదేండ్లు దానిని అనుసరించవలెను. దానిపై తిరిగి ఇంతలోగా చర్చ వుండకూడదు. 3) విద్య రాజకీయమైనది కాదు. కేవు దేశాన్ని దిద్ద బోయే బాలబాలికల భవితవ్యంకోసం చేసే ప్రయత్నమిది 4) విద్యారంగంలో స్వేచ్ఛ వున్నపుడే పాండిత్యం, విద్వత్తు ప్రకాశ మానం కాగలవు. కావున విశ్వవిద్యా లయాల జోలికి పోరాదు 5) భారత దేశ మంతటా ఏక ప్రమాణంగల పాఠ్య గ్రంథాలు తయారుకావలెను. అట్టి పుస్త కాలను సిద్ధం చేయడానికి ప్రభుత్వ, ఆమె



విద్యామంత్రి శ్రీ చాగ్లా

★ **ఒక విద్యా సంస్కరణ వాది** ★

రికా, రష్యా తమ విద్యాలయాల సాయాన్ని మనకందజేస్తున్నవి. 6) ఈ విద్య అనే అంశం రాష్ట్ర శాసనసభలకే గాక దేశీయ పార్లమెంట్ చర్చించ గలదిగాకూడా వుండ వలెను. నేనెంత పట్టుబట్టినా, రాష్ట్రాలు ఇందుకంగీకరించడం లేదు. వచ్చేనెల మాసంలో ఢిల్లీలో జరుగబోవు విద్యా మంత్రుల సభలో ఈ సంగతిని మళ్ళీ తెస్తాను. 7) అఖిలభారత విద్యాసేవ అనే సర్వీసు వకటాన్ని వేయడానికి అనేక రాష్ట్రాలు ఆమోదం తెల్పినవి. విద్యా మంత్రులసభలో మరికొన్ని అంశాలను చర్చకు తేబోతాము. మద్రాస్ అవలంబించిన మంచి విధానాలను ప్రస్తావించెదను: అ) పాఠశాలలందు మూడు భాషలను బోధిం చడం. ఆ) మెట్రిక్ వరకు ఉచితంగా విద్య ఇ) మూడవ తరగతినుండి ఇంగ్లీ బోధన (బెంగాల్, కేరళ, ఆంధ్రలలో దీనిని అవలంబిస్తున్నారు).

ఆ విధంగా తన భావాలను వ్యక్తీక రించి, కేంద్ర విద్యామంత్రి మెట్రిక్‌వరకు ఉచితంగా విద్యాదానం చేస్తున్న మద్రా సును ప్రశంసించి, అట్టి గురుతర బాధ్యతను స్వీకరించిన రాష్ట్రాలకు సాయపడేటందుకు సానుభూతితో కేంద్రం ప్రవర్తిస్తుందని హామీ యిచ్చినాడు. ప్రజలు సహకరించి విద్యావ్యాప్తికి తోడ్పడడం, పాఠశాలల భవనాలను పెద్దవి చేయడానికి సాయ పడడంకూడా మద్రాసునుండి నేర్చుకోదగిన విషయాలని ఆయన తెలియజేసెను.


ఆంగ్లంకోసం పోరాడిన రాజాజీ యత్నాన్ని కేంద్రమంత్రి పొగడినాడు.

ఇంతట ఆ వయో — జ్ఞానవృద్ధు తన పట్టువిడి రాజీపడతాడని కేంద్రమంత్రి ఆశావాదం కాబోలు!

హిందీ, గిందీ జాన్తానై, ఆంగ్లమే దక్షి ణాదిభాష, అది మాతృభాషతో సమా నమై పోయినదిగనక దాక్షిణాత్యుల సౌక ర్యార్థం హిందీవలె ఆంగ్లం ఏకస్థాయిలో అధికార భాషగా దేశమంతటికి వుండవలె నని రాజాజీ మొండితనం. అద్భుతమైన వాక్చాతుర్యం గలవాడు గనక అది మొండి తనంగాక మహోద్యమంగా లోకానికి ధ్వనించబడుతున్నది. విద్యాధికులు, ఆంగ్ల మానసపుత్రులు ఈ మహానుభావునికి చేదోడువాదోడుగా వున్నారు. నిమ్మని బొమ్మ, బొమ్మని నిమ్మ చేసి మెప్పించగల వానిబుద్ధి వక్రమైనపుడు, వానితో వాదించ గెల్వగల దాఎవరు?

ఈ మొండితనానికి ఎదురైన ఒక జగ మొండితనం వాదిస్తున్నది. ఆంగ్లవాసన వద్దు. కావలెనంటే తమిళాన్నో, మలయా ళాన్నో, కన్నడాన్నో చేయండి దేశభాషగా. ఉత్తరాదివారినీ, మహారాష్ట్రులను, గుజ రాతివారిని, బెంగాలీలను అందుకు కానొప్పించేయత్నం చేస్తాడట. ఒకప్పుడు బెంగాలి దేశభాషగా కావలెనని మన వంగ సోదర సోదరీమణులు గొప్ప అందో

—తరువాయి 10.వ పేజీలో



★ ఆదర్శ గ్రామాలు చిట్టేడు, గుడ్లదొన
★ 24 మంది కావలి సత్యాగ్రహులకు శిక్షలు: అప్పుడే నీటికి కఱవు!
★ పోస్టుమాస్టర్‌కు ఇంగ్లీషురాని నేరానికి గ్రామస్తులు శిక్ష అనుభవించాలా?
★ వెంకటగిరి తాలూకా రజకుల మహాసభ

ఆదర్శపంచాయతీ చిట్టేడు

కోట సమితిలో ఈ సంవత్సరము ఆదర్శ పంచాయతీగా చిట్టేడు నిర్ణయింప బడింది. ఈ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పాలివర్తి దశరథరామరెడ్డిగారు.

ఉత్తమ పంచాయతీ గుడ్లదొన

చిన్నగాక సమితిలో ఉత్తమ పంచా యతీగా గుడ్లదొన నిర్ణయింపబడి, 1962-63 సకు ప్రభుత్వం నుండి రూ 1000 లు బహుమానం పొందినది. అధ్యక్షుడు శ్రీ అమిరిశెట్టి వెంకటసుబ్బయ్య గ్రామాభ్యుదయానికి చేసిన బహుముఖ కృషే గుడ్లదొన, సమితిలో ఉత్తమపంచా యతీగా ఎన్నికగుటకు కారణం. వారికి మా అభినందనలు. —కృష్ణయ్య

కావలి కబుర్లు

కావలిలో నీటికఱవు అప్పుడే ప్రారం భమైంది. పాతవూరిలోని బావులలో నీరు పాతాళానికి పోయింది. ఒక్కొక్కసారి బావులలోనీరు అయిపోతున్నది. వర్షాలే లేనందున ఈ సంవత్సరం నీటికాటకం మరింత తీవ్రంగా వుండబోతుందనే ఆందో ళన కల్గుతున్నది.

తుమ్మల గుంటలో నీరుంటే చుట్టుపక్క బావులలో నీరుంటుంది. అది ఎండితే బావులుగూడా ఎండిపోతవి. కాని ఆ గుంటను మెల్లిగా పూడ్చివేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ పునరాలో చించడం మంచిది.

గత సంవత్సరంకంటే ఈ ఏడు నీటి కఱవు తీవ్రంగా వుండబోతుందికాబట్టి, పంచాయతీ ప్రభుత్వం పై ఒత్తిడితెచ్చి వెంటనే నీటి సరఫరా పథకం అమలు జరిపించుటకు కృషిచేయడం అవసరం. ఈ విషయంలో రాజకీయ, వ్యక్తిగత భేదాలు విస్మరించి, కావలి పౌరులందరూ ఏక కంఠంతో, ఏకత్రాటిపై దీనికి ప్రయత్నిం చడంగూడా అవసరం. ఈ పథకాన్ని సాధించే కార్యదీక్ష ఎక్కువగా, ప్రభుత్వంపై పలుకుబడివున్న కావలి కాంగ్రెస్ నాయ కులమీద వున్నదనేదికూడా విస్మరించ గూడదు.

* * *

4-3-64 తేది తాలూకాఫీసు ముందు శిస్తువ్యతిరేక సత్యాగ్రహంచేస్తూ, అధికార్ల తదితరులను లోనికి పోకుండా నిరోధించ డమేగాక, జుడిషియల్ సెకండుక్లాస్ మేజ స్ట్రేటునుకూడా, నడుముపట్టుకొనినిరోధించా రని చేపూరి పట్టాభిరామరెడ్డి, దామా చెంచయ్య, జొన్నా కోటయ్య, షేక్ కాలె షాల మీద మోపబడిన నేరాలను విచా రించి, పైనలుగురికి మూడు మాసాలు విధిపైదు:-

పై నలుగురితోకలసి సత్యాగ్రహంచేసిన వి. కోషి, ఏ. కాలేషా, దర్శి వెంకటరమ ణయ్య, కె. వెంకటరత్నం, డి. వెంకటే శ్వర్లు, షేక్ మస్తాన్, వి. వెంకయ్య, వి. వెంకట్రామరెడ్డి, ఎస్. గోపాలరెడ్డి, ఆర్. వెంకటసుబ్బయ్య, పి. వెంకటేశ్వర్లు, షేక్ రహంతుల్లా, తదలవాడ రమణయ్య, జె. సరసయ్య, పి. రమణయ్య, పి. శంక రయ్యగారలకు ఐం. పి. కో. 341 క్రింద రెండువారాలు, దేశరక్షణచట్టం క్రింద ఐదేసి వారాలపంతున శిక్షలు విధిస్తూ—

9 తేది సత్యాగ్రహం చేసిన మందూరి చినవెంకటయ్య, పందూరి పెదవెంకటయ్య, కోటా నరసయ్య, ఫున్నం బసవయ్యలకు మాత్రం తలా ఐదువారాలు విధిస్తూ; తక్కిన అర్జురిని స్వంతపూచీతో వదలి వేస్తూ—

అడిషనల్ మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ ఎం. రాజశేఖరరెడ్డి తీర్పులుచెప్పారు.

పై కేసులలో ముద్దాయిలపక్షంగా శ్రీ ఎస్. ఎల్. వి. రమణారెడ్డి; ప్రాసి క్యూషన్ ఏ. పి. పి. శ్రీ ఎ. ఎల్. నర సింహారావు వాదించారు.

* * *

జిల్లాపరిషత్తు మల్టిపర్పస్ స్కూలులో 29 తేది మాక్ పార్లమెంటు జరిగింది హెడ్మాష్టరు శ్రీ సి. రామస్వామిరావు ప్రారంభోపన్యాసం గావించారు. కనిగిరి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. మల్లికార్జు నుడు ప్రధాన అతిథిగావచ్చారు. విద్యార్థులే గాక, ఇతరులెంతోమంది బస్తెటు సమ ర్పణ, ప్రశ్నోత్తరాల సమయాన్ని శ్రద్ధతో తిలకించారు. —మా. వి.

స్వర్ణమారెళ్ల పోస్టాఫీసు

'జమీన్‌రైతు' చందాదారైన శ్రీ గుంటు పల్లె పుల్లయ్య చందాపంపుటకు మని యార్డరు ఫారము భర్తీచేసి పోస్టుమాస్టరు దగ్గరకు పంపితే మనియార్డరు ఫారము ఇంగ్లీషులో భర్తీచేసివున్నదని, తనకు ఇంగ్లీషు తెలియదని చెప్తూ, తీసుకొనుటకు నిరాకరించాడట. ఆ తర్వాత పుల్లయ్య కనిగిరికిపోయి అచ్చటనుండి చందా పంప వలసి వచ్చిందట.

తనకు ఇంగ్లీషు రాకుంటే, ఆగ్రామంలో వచ్చినవారు అనేకమంది వుంటారుగదా, వారినడిగి తెలిసికొని, మనియార్డరు తీసుకో గూడదా? అదీగాకుంటే, మనియార్డరు ఫారాన్ని తెలుగులో వ్రాసుకొనిరమ్మని అతనినే బ్రతిమలాడుకుంటే, సరిపోయేది గదా! పోస్టుమాస్టరు గారికి ఇంగ్లీషు రాని నేరానికి, ప్రజలు శిక్ష అనుభవించవలసి రావడం విచారకరం. పోస్టల్ సూపరిం టెండెంటుగారు దీనిని గమనించవలసిం దిగా కోరుతున్నాము.

వెంకటగిరి వార్తలు

వెంకటగిరి తాలూకా రజకుల మహా సభ గత 24 తేది వైభవంగా జరిగింది. తాలూకా అంతటినుండేగాక, జిల్లాలోని ఇతరచోట్లనుండికూడా ప్రతినిధులు, ప్రేక్ష కులు అనేకమంది వచ్చి పాల్గొన్నారు.

ఉదయం రాజాగారి హాలులో ప్రతి నిధుల సమావేశం జరిగింది. రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణ పతాకావిష్కరణం గావించారు. 'రజకజ్యోతి' ఎడిటరు శ్రీ ఎల్. వి. లింగమూర్తి, శ్రీ దేవరపల్లి

—8రవ 8-వ పేజీలో

ఇడ్లీ, దోసె, మైసూర్ పాక్‌ల ధర!

వి. ఆర్. కాలేజి పి. యు. సి. విద్యార్థి శ్రీ టి. వి. సుబ్బయ్య చౌదరి గత 15 తేది 17 నిమిషా లలో 15 మసాలదోసెలు, 10 మైసూరుపాకులుతిని రూ 25 లు—

పై చౌదరిగారే 18 తేది 15 నిమిషాలలో 50 ఇడ్లీలుతిని రూ 20 లు—

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి వద్ద పందెం గెల్చుకున్నారు.

—వి. సత్యనారాయణ

కూనిరాగాలు *

°°°°°°°°°°°°°°°°°°°°°°°°°°°°°°°° *** 'లోకలిస్టు'

ప్రియతమ నాయకులకు ఘనస్వాగతం! —ఈ సందర్భంలో నాచిన్న కోర్కెలు

నెల్లూరు ట్రంకురోడ్డంతా అపూర్వమైన శోభతో వెలిగిపోతున్నది! రోడ్డుపొడు గునా ఈ ఎండలకాలంలో పందిళ్ల — సూర్యకిరణం కొరబడకుండా చలువ పందిళ్లు ట్రంకురోడ్డును కప్పివేశాయి. చల్లగా ఊటీ పిదుల్లోవున్నట్లు ట్రంకురోడ్డు ఏర్‌కండిషన్ అయిపోయింది. ఈ ముస్తా బంతా ఎందుకంటారా? మన ప్రియాతి ప్రియతమ నాయకులు అరడజనుమంది వస్తున్నారుగదా! రాష్ట్రమంత్రులు, రాష్ట్రే తరమంత్రులు, అఖిలభారత కాంగ్రెస్‌అధ్య క్షులు, అఖిలాంధ్ర కాంగ్రెస్‌అధ్యక్షులు... ఇలా ఇంతమంది ఒక్కుమ్మడిగా నెల్లూరు చూడవస్తుంటే అందుకుతగిన ఘన మైన, ఘనమైన సన్మానస్వాగతానికి యేర్పాట్లుచేయాలిగదా! వెంకటగిరి రాజ భవనంనుంచి ప్రత్యేకంగా ఊరేగింపుకు సరిపోయే రథంలాంటి శకటంకూడా వచ్చి వుందట.

ఈ స్వాగత సంరంభవిశేషాలను తిల కిస్తుంటే ఎందుకో వళ్లు పులకరిస్తున్నది, గుండె జల్లుమంటున్నది, జిల్లుమంటున్నది. మనస్సు ఒక్కసారి గతంలోకి పరుగులు తీస్తున్నది. మన ప్రబంధాల్లో యువరాజ కుమారులు రాజవీధుల్లో ఊరేగుతుంటే, పట్టణపడుచులంతా పులకాంకితలై, మదన తాపతప్తులై మేడల మీదకెక్కి ఆ ఊరే గింపులోవున్న రాజకుమారులను క్రీగంట సందర్శించి ఆనందపరవశలయ్యే ఘట్టా లను ఎంతోమధురంగా వర్ణించియున్నారు మన ప్రబంధరచయితలు. ఈ ఊరేగిం పులు మన జాతీయసంప్రదాయంలో ఒక ప్రధానప్రసపట్టం. ఇప్పుడు మళ్ళీ మన జాతీయ సంప్రదాయానుసారంగా మన మంతా ప్రియతమనాయకులకు ఈ ఊరే గింపును యేర్పాటుచేసి, మనల్ని ఒక్క సారి ఆ ప్రబంధపురోజాల రామణీయకత లోకి తీసుకెళుతున్నారు.

ఈ శతాబ్దం తొలిరోజుల్లో, అంటే 30 ఏళ్ళక్రితం, నెల్లూరుకు కీ॥ శే॥ సి. ఆర్. రెడ్డిగారు విచ్చేసినపుడు ఆనందపరవశు లైన నెల్లూరు రెడ్డిప్రముఖులు ఆయన్ను ఘనంగా ఊరేగించాలనుకొన్నారు. పాత కాలపుమనిషికాబట్టి సి ఆర్. రెడ్డి అందుకు ఒప్పుకోలేదు— అప్పుడాయన యేమన్నా రంటే "నేనేమి పెళ్ళికొడుకునుగానా, పీనుగనుగానా నాకేల ఈ ఊరేగింపు, ఊరికి ఎరిగింపు?" అని అన్నారట.

ఆ రోజులువేరు, ఈరోజులు వేరు; అప్పుడు మనకు స్వాతంత్ర్యంలేదు, ఏమి చేసినా స్వతంత్రంవుండేదికాదు; ఇప్పుడు మనకు స్వతంత్రంవచ్చింది, దేశంలో ఏమిచేయాలన్నా సర్వస్వతం త్రాలుసిద్ధించాయి. అప్పటిరాజులు నేటి

—8రవ 8-వ పేజీలో

ఒంగోలు

- ★ వివేకవర్ధని సమితి
- ★ పిల్లలచిత్రం
- ★ శివశంకరస్వామికి సన్మానం
- ★ అసిస్టెంటు కలెక్టరు

మా విలేఖరి

అయ్యన్నశెట్టి సత్రంవద్ద 27 తేది నాగ భూషణంగారి 'రక్తకన్నీరు' ప్రదర్శింప బడింది. ప్రభుత్వ వ్యతిరేక వాతావరణంతో కూడిన నాటకం కాబట్టి, ఐదారువేలమంది ప్రజలు చూశారట.

* * *

వివేక వర్ధని సమితి ప్రారంభోత్సవం 27 తేది శ్రీ భారతుల మార్కండేయశర్మ గారిచే జరుపబడింది. శ్రీ వి. శ్రీహరిరావు, శ్రీ జి. వి. చలపతిరావుగారలు పుపన్య సించారు.

ఈ సమితి అధ్యక్షుడుగా అడ్వొకేటు శ్రీ రావినూతల రామచంద్రరావు, కార్య దర్శిగా శ్రీ ఉప్పలపాటి లక్ష్మీనారాయణ ఎన్నుకోబడినారు.

* * *

29 తేది ఉదయం వెంకటేశ్వర టాకీస్ వారు ప్రభుత్వంవారి పిల్లలచిత్రం 'సత్య మేవ జయతే'ని ప్రదర్శించారు. ఆ సంద ర్భంలో జరిగిన సభకు సబ్కాష్టేటు జడ్జి శ్రీ ఎం. ఎ. హకీం అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ పి. వి. ఎల్. నారా యణ, శ్రీ దారా రామనాథశాస్త్రి, డాక్టరు శ్రీమతి వి. లలితసుందరంగారలు చిత్రం విశిష్టతనుగూర్చి ఉపన్యసించారు. శ్రీ కొంపల్లి నాగేశ్వరరావు వందన సమ ర్పణం గావించారు.

* * *

ఆంధ్ర సాహిత్య అకాడమి ఉపాధ్య క్షులుగా శ్రీ శివశంకరస్వామి ఎన్నికైన సందర్భంలో, పాండురంగ మహాత్మ్య వ్యాఖ్యాత మండలివారు, మునిసిపల్ కమీషనర్ శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ గారి అధ్యక్షతన 29 తేది హైస్కూలులో అభినందనసభ ఏర్పాటుచేసారు. ఈ సంద ర్భంలో శ్రీ పెద్దిబొట్ల రామచంద్రరావు గారు తన కృతిని శ్రీ స్వామివారికి అంకిత మిచ్చారు.

* * *

ఇచ్చట నాలుగు వారాలపాటు ట్రెయి నింగు పొందిన ఐ. ఎ. ఎస్. ఆఫీసరు శ్రీ ఆర్. ఉప్పరావుగారిని ప్రభుత్వం ఒంగోలు అసిస్టెంటు కలెక్టరుగా నియమించింది. వారు మార్చి 28 తేది చార్జిదీసుకున్నారు.

— —

రాజ్ ఆటోమొబైల్సు

178, రైల్వేఫీడర్సురోడ్డు—నెల్లూరు.

'RT' Trailor Manufacturers & Auto Engineers.

మీ ట్రాక్టర్లకు ట్రైలర్లు - ఉపకరణములు - పట్టు - బోల్టులు - చెప్పిన సమయానికి - సరసమైన వెలతో చాలాకాలము మనునట్లు తయారుచేసి యివ్వడం మా ఆశయం.

మీ భవనాలకు అందమైన అధునిక నమూనాలో యినుపకిటికీలు - యినుప గేట్లు - ట్రస్సులు - మీరు కోరినపద్ధతుల్లో వెల్డింగుచేసి యివ్వబడును.

Proprietor :: **M. KANNAN,**

TELE PHONE : 395

గ్రాము : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

:: రెడ్డీస్ కాఫీపొడి
:: భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

——— విక్రేతలు ———

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

కాంగ్రెస్ అధ్యక్షుని ఉత్సవం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడారు (3 తేది) మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసునుండి వస్తున్నారు. శ్రీ అతుల్యఘోష్ రావడంలేదట.

కాంగ్రెస్ అధ్యక్షుని వుత్సవం సా. 4-30 కు మునిసిపల్ ట్రావెలర్స్ బంగళా నుండి బయలుదేరి చిన్నబజారు, ట్రంకు రోడ్డులమీదుగా వళ్ళాలిప్రైన కాలేజి మైదానానికి చేరుతుంది. అక్కడ బహిరంగసభ జరుగుతుంది. రాత్రి విందు అనంతరం వారు మెయిల్‌లో విజయవాడకు కాపోలు పోతారట.

కాంగ్రెస్ అధ్యక్షుని సన్మానానికి నెల్లూరు చరిత్రలో ఎరుగని బ్రహ్మాండమైన ఏర్పాట్లు జరుగుతున్నవి. ఈవుత్సవం సాగే దారావు రెండుమైళ్ళదూరం పూర్తిగా దలువ పందిళ్లు నిర్మింపబడి, అలంకరింపబడినవి. ట్రంకురోడ్డు పొడవునా అందమైన ట్యూబ్‌లైట్లు (ఈ కార్యక్రమంకొరకు కావనుకోండి!) అమర్చబడినవి. నాయకుల కంఠాలను అలంకరించడానికి దాదాపు రెండువేల పుష్పహారాలు సిద్ధమౌతున్నవంటున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుని వూరేగింపుకు ప్రత్యేకంగా ఒక రాజవాహనం తెప్పించబడిందట. ఈ వుత్సవంలో ఎన్నో బాణాలు, ట్రాక్టర్లు, పాటలు, భజనలు, బాణాసంచా కాల్పులు — మొత్తానికి నెల్లూరు దద్దరిల్లిపోతున్నది. ఈ వేడుకలన్నీ చూడడానికి, కామరాజ మాటలు వినడానికి ఎంతతక్కువైనా యాభైవేలమంది ప్రజలన్నా రాకుండా వుంటారా?

3 తేది నెల్లూరుకు ఒక కాంగ్రెస్ మహా పండుగ!

అపూర్వ సమ్మేళనం

నెల్లూరుకు మంత్రులు రావడం క్రొత్తగాదు; ఒకరికి మించిరావడంగూడా క్రొత్తగాదు. కాని ఐదుమంది మంత్రులు, వారి నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య - అందరూ ఒక్కసారి రావడం అపూర్వసమ్మేళనమే.

శ్రీ పి. సి. గారు మొన్న (1 తేది) నే హైదరాబాదునుండి కారులో నెల్లూరు చేరారు.

శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మయ్య, రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి; మంత్రులు శ్రీయుతులు శ్రీ అల్లపాటి వెంకటరామయ్య, ఎం. ఆర్. అప్పారావు గారలు నిన్న (2 తేది) ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదునుండి వచ్చారు. వారికి స్టేషన్‌లో మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి; శాసనసభ్యులు ఆనం సంజీవరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, ఉ.సి. కొండయ్య, పులి వెంకటరెడ్డి గారలు; శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి; నెల్లూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ పేరూరు లక్ష్మణగుప్త; ఇంకా అనేకమంది ప్రముఖులు స్వాగతమిచ్చారు; పూలదండలు వేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, దేవాలయాల మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి గారలుగూడా నిన్నమధ్యాహ్నం తిరుపతినుండి గూడూరుమీదుగా నెల్లూరువచ్చారు. కార్యక్రమంలో లేకుండా వచ్చినామె శ్రీమతి సదాలక్ష్మి. శ్రీ పి. సి. ప్రత్యేకాహ్వానంతో ఆమె వచ్చినట్లున్నది. మరదాను - తెలంగాణా శాసనసభ్యురాలు శ్రీమతి శాంతాబాయిగారుగూడా విచ్చేశారు.

వీరందరూ తమకు నిర్ణయమైన వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.

రాఘవయ్య జాబు— చెన్నారెడ్డి జవాబు

ఫిబ్రవరి 15 తేది దింజమూరులో ఉదయగిరి బి. డి. ఓ.ను అమర్యాదకరంగా మాట్లాడింది యదార్థంకాకుంటే దానిని ఖండించవలసిందిగా కోరుతూ శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య మంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారికి ఒక వుత్తరం వ్రాయగా, వారీ విధంగా జవాబిచ్చారట—

"బడ్జెటు చర్చసందర్భంలో శాసనసభలో ఈ విషయాన్నిగూర్చి ప్రస్తావించాను. అది చాలనుకుంటాను... ఇంకా, శాసనసభ్యుడు శ్రీ రామయ్యచౌదరి అవారపత్రికకు (జమీన్‌రైతు అనిభావం —సం) ఒక ప్రకటన పంపడమేగాకుండా, శాసనసభ చర్చలలో దీనినిగూర్చి దీర్ఘంగా చెప్పారు."

మంత్రిగారు చెప్పినట్లు, శ్రీ రామయ్య చౌదరి మా కెలాంటి ప్రకటనా పంపలేదు. శాసనసభలో వారు మాట్లాడింది మేమిది వరకే యిచ్చాము. మంత్రిగారు ఏమిమాట్లాడారో పత్రికలలో రిపోర్టు గాలేదు.

ఏమైనా దురదృష్టకరమైన ఈ సంఘటన ప్రస్తావన ఇక చర్చకు రాకుండడం బాగుంటుంది.

కోవూరు మేజస్ట్రేటు

అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి బాధ్యతలనుగూడా నిర్వహిస్తున్న, జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజుగారు 28 తేది కోవూరు జుడిషియల్ మేజస్ట్రేటు కోర్టు తనిఖీకిపోయి; తీర్పులుచెప్పకుండా నిల్వలోవున్న సుమారు 600 కైములను, ఫైలులోకి తీసుకోకుండావున్న సుమారు 600 చార్జిషీట్లను, సాక్షుల సంతకాలతో బాకీగావున్న కొన్ని డిపోజిషన్ ఫారాలను పట్టుకున్నట్లు; ఈ విషయం హైకోర్టుకు రిపోర్టుచేయబడినట్లు తెలుస్తున్నది.

ఈ కైములన్నీ ఎన్నిసంవత్సరాలనుండి పేరుకొనివున్నవో!

కోవూరు సబ్‌మేజస్ట్రేటు శ్రీ ఎం. నాగభూషణరావుగారు.

వరికుంటపాడు— ఉదయగిరి సమితులు

వరికుంటపాడు సమితి అధ్యక్షుడు శ్రీ ధనెంకుల నరసింహం తన సమితి సిబ్బందిని తిట్టినట్లు, ఒక గుమాస్తాను కొట్టినట్లు, 20 మంది వుద్యోగుల సంతకాలతో ఒక పిర్యాదు కలెక్టరుకు చేరగా, వారు కావలి ఆర్. డి. ఓ. ను విచారించి నివేదించమన్నట్లు, వారు అవిధంగానే గత 25 తేది విచారణ జరిపినట్లు; జిల్లాపరిషత్తు కార్యదర్శిగూడా 29 తేది విచారణచేసి వచ్చినట్లు తెలుస్తున్నది.

కొన్ని దినపత్రికలలో ఈ వార్త ప్రముఖంగారాగా, దీనినిగూర్చి మేమూ కొంత వరకు విచారించాము. నరసింహం గుమాస్తాను కొట్టినమాట అబద్ధమని; ఒక గుమాస్తా—బవాను ఏదోవిషయంలో వాదులాడుకొని, చేతులు కలుపుకోవడంలో, తనపేరు ప్రసక్తిచెచ్చినందుకు నరసింహం ఆ గుమాస్తాను మందలించారని తెలుస్తున్నది. దానిపై ఆ గుమాస్తా ఇంత రాద్ధాంతం చేశాడంటారు. లోతుగా విచారిస్తే, ఆ పిర్యాదుపై 20 మంది సంతకంచేయుటకు కారణం ఒత్తిడులు, ప్రలోభాలు, భయాలు కారణాలంటారు. అధికారుల విచారణలో కూడానరసింహం కొట్టినాడనడం కేవలం కల్పితమనికొందరుచెప్పినట్లుతెలుస్తున్నది. విచారణకుపోయిన అధికారులు, సమితి కార్యకలాపాలను నిర్లక్ష్యంచేసి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నందుకు ఆ వుద్యోగులనే మందలించి వచ్చినట్లు చెప్తున్నారు.

శ్రీ ధనెంకుల నరసింహం గత వారంలో తన సమితి వ్యవహారాలను గూర్చి సుదీర్ఘమైన ప్రకటనొకటి మాకు పంపారు. వివిధపద్దులక్రిందవున్న దాదాపు రూ 1,60,000 ల గ్రాంట్లు పంపకం గాకుండా వివిధంగా సహాయ నిరాకరణం జరుగుతున్నది; అనూహ్యమైన కారణాలతో సమితి ముఖ్యసిబ్బంది తనపట్ల ఏ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది అందులో వివరించారు.

రాజకీయ కక్షలు వుండవచ్చు; వ్యక్తిగత విభేదాలు వుండవచ్చు. కాని వాటిని సమితి పాలనలో ఈవిధంగా చొప్పిస్తే, అది అలా చొప్పించేవారికిగూడా మంచిది కాదు. ఈ నష్టాన్నివారు తమకు అనుభవానికివచ్చినపుడుగాని గమనించలేరు.

· · ·

ఉదయగిరి సమితికి సంబంధించినదొక వార్త వచ్చింది.

కావలి సబ్‌డివిజను పంచాయతీల సంఘంలో, టీచర్ల బదిలీలలో హాజీ శాసనసభ్యుడు శ్రీ కాశింవెంకటరెడ్డి, ఆసమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. చలమారెడ్డిపైగావించిన ఆరోపణలు, జిల్లాపరిషత్తు కార్యదర్శి విచారణలో రుజువైనట్లు తెలుస్తున్నదనేది ఆవార్తసారంశం. దీనికిజవాబుగా శ్రీ చలమారెడ్డి ఒకప్రకటనలో ఈ విధంగా అంటారు—

"ప్రణాళికామంత్రి ఫిబ్రవరి 15 తేదిన మా సమితిలోని దింజమూరుకు రావడం, మా సమితినిగూర్చి, అప్పటి బి.డి.ఓ. ను గూర్చి అమర్యాదకరంగా మాట్లాడడం వాస్తవమేగాని; మా సమితి విషయాలను గూర్చి ఒక్కమారైనా నాతో ప్రస్తావింపడం జరగలేదు. ఇక రెండవది: ఫిబ్రవరి 29 తేది మాసమితి సమావేశం ప్రభుత్వ స్టే వుత్తర్వువల్ల జరుగనేలేదు, అందువల్ల అందులో మేము సవాలుచేస్తూ తీర్మానించామనడం కేవలం సత్యదూరం. ఇక మూడవది: పరిషత్తు కార్యదర్శి శ్రీ సూర్యనారాయణగారు వచ్చి విచారణ జరపడం యదార్థమేగాని, వారి విచారణలో ఆరోపణలు రుజువైనవనడం సర్వాబద్ధం. ఆ పత్రికా వార్తను చూచినతర్వాత నేను కార్యదర్శి గారిని కలుసుకొని దానిని వారి దృష్టికి తేగా, తనవిచారణరిపోర్టును జాయింటుప్రభుత్వానికి పంపలేదని, అలాంటప్పుడు తన విచారణ ఫలితాలను గూర్చి పత్రికలలో వార్తలు రావడం విచిత్రంగా వున్నదని వారన్నారు. వీటన్నిటినిబట్టి ఏదో దురుద్దేశ్యంతో నాపైన, మా సమితిమీద దుష్ప్రచారం చేయుటకు ఈవార్త సృష్టింపబడినట్లు నేను భావిస్తున్నాను.

"తమకు వ్యతిరేకంగావున్న కారణంతో జిల్లాపరిషత్తు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తమకున్న అధికారబలాన్ని బలాన్ని వినియోగించి మా సమితిలో ప్రతిష్టంభన కల్గించాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. కాని వీరి కుతంత్రాలకు సమాధానం — మా సమితి జిల్లాలోని ఉత్తమ సమితులలో రెండవదిగా ఎన్నిక కావడమేనని మనవి చేస్తున్నాను."

నార్లవారిమాట

కవికోకిల జయంతి సందర్భంగా నెల్లూరు విచ్చేసిన శ్రీ నార్లవెంకటేశ్వరరావు, శ్రీ ఆనం వెంకటరెడ్డిగార్ల గౌరవార్థం ఆంధ్రజ్యోతి నెల్లూరు విలేఖరి శ్రీ ఎం. మారుతీరావు తేనీటివిందును యేర్పాటు చేశారు. నగరములో పత్రికలవారందరూ విచ్చేశారు. శ్రీ ఎన్. గోపాలకృష్ణయ్య అహూతులకు స్వాగతవచనాలు పల్కారు.

శ్రీ నార్ల ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ నెల్లూరు జర్నలిజంకు ప్రసిద్ధిచెందిన నగరమని కొనియాడుతూ, ప్రజల్లో అక్షరాస్యతతోబాటు వారి ఆర్థిక జీవన ప్రమాణంకూడా పెరిగినప్పుడే పత్రికల మనుగడ మెరుగౌతుందని చెప్తూ బ్రిటన్‌లో ఒక మామూలు కార్మికుడు ఒకదినపత్రికకునెలచందాచెల్లించాలంటే రెండుగంటల వేతనం కేటాయిస్తేచాలు; అట్లనే అమెరికాలోకూడానని; కాని మనదేశంలో అక్షరాస్యుడైన కార్మికుడు కనీసం రెండురోజుల వేతనం చెల్లించనిదే ప్రతినెలచందా చెల్లించలేడని, అందువల్లనే మనదేశ పత్రికలకు చందాదారులు అంతంతమాత్రంగానే వుంటున్నారని; ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడే పత్రికలు బహుళ ప్రచారం పొందగలవని శ్రీనార్ల అన్నారు.

శ్రీ ఆనంవెంకటరెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఆర్థికంగా బాల్యస్థితిలో వుంటున్నదశలో తను అధ్యక్షుడై బ్యాంకు అభ్యున్నతికి సర్వవిధాల ప్రయత్నిస్తున్నానని, అందుకు పత్రికల వారు ప్రోత్సాహాన్నిచ్చి సహకరించాలని అర్థించారు. శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

కవిత్రయ జయంతులు

వర్ధమాన సమాజం ఆధ్వర్యాన ఈనెల 11, 12 తేదిలలో కవిత్రయ జయంతులు జరుగుతవి. 11 తేది సాయంకాలం నన్నయ జయంతి; 12 తేది ఉదయం ఎర్రాప్రగడ జయంతి, ఆ సాయంకాలం శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి అధ్యక్షతన తిక్కన జయంతి- ఈ సంవత్సరం శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు శ్రీయుతులు చతుర్వేదుల నరసింహశాస్త్రి (అమరేంద్ర), అయితం కాశీవరప్రసాదరావు, వి. రామరాజు గారలను సన్మానిస్తారు.

పి. సి. సి. సభ్యులు

నెల్లూరులో లక్ష్యంగాని నెల్లూరుజిల్లా నుండిఎన్నికైన ప్రదేశ్ కాంగ్రెస్‌సభ్యుల జాబితా హైదరాబాదునుండివచ్చింది. వారి పేర్లివి:-

వెంకటగిరి – పాదిలేటి వెంకటస్వామిరెడ్డి; సూళ్ళూరుపేట – రావు వెంకట సుబ్బయ్య; గూడూరు – నూపిలి రామరాఘవరెడ్డి; రాపూరు – రామిరెడ్డి దశరథరామరెడ్డి; నెల్లూరు టవున్ – పి. సి. సుబ్బారెడ్డి; సర్వేపల్లి – వంగల్లు కోదండరామరెడ్డి; ఇందుకూరుపేట – దువ్వూరు బలరామరెడ్డి; ఆత్మకూరు – ఆనం సంజీవరెడ్డి; కోవూరు (పడమర) – బజ్జా రంగారెడ్డి; కోవూరు (తూర్పు) – బొమ్మా శేషురెడ్డి; దర్శి – దిరిశాల వెంకటరమణారెడ్డి; కావలి – జొన్నం రాజాకృష్ణారెడ్డి (కృష్ణ జిల్లా); ఉదయగిరి – కాశిం వెంకటరెడ్డి; వెలిగండ్ల – పులి వెంకటరెడ్డి; కనిగిరి – వి. రామసుబ్బారెడ్డి; పొదిలి – తుమ్మా బత్తుల లక్ష్మీనరసయ్య (కృష్ణజిల్లా); సింగరాయకొండ – నలమోతు చెంచు రామానాయుడు; కందుకూరు – మిట్టపల్లి రాజాకృష్ణయ్య.

ఈ 18 మందిలో ఖద్దరుధారులు కాని వారు ఇద్దరుమాత్రమే కనపడడం సంతోషించదగినవిషయం. ఇంతలో పి. సి. సి. సభ్యత్వం కొరకు కాబోలు, క్రొత్తగా ఖద్దరు వ్రతంపూనిన ఒక యువకుడు తీరాదే ఎర్రఖద్దరు పంచను సవరించుకోలేక తంటాలు పడడంచూస్తే నవ్వువచ్చింది. పి. సి. సి. సభ్యులైన తర్వాతగూడా మిల్లు వస్త్రాలు ధరించేవారికంటే, వీరు అభినందనీయులుగదా!

· · ·

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ ఉ. సి. కొండయ్య, శ్రీ అల్లం కృష్ణయ్య గారలను పి. సి. సి. సభ్యులుగా నామినేటు చేశారు.

· · ·

ఏ. ఐ. సి. సి. సభ్యులుగా నెల్లూరు జిల్లానుండి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, శ్రీ ఆనం సంజీవరెడ్డి గారలు ఎన్నుకోబడినారు.

ఏ. ఐ. సి. సి. కి శ్రీ కొండయ్యచౌదరి వారికిగూడా అవకాశమిచ్చివుంటే బాగుండేది.

· · ·

ప్రదేశ్‌కాంగ్రెస్‌కార్యవర్గంలో శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు చేర్చుకోబడినారు.

· · ·

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గంలో శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు చేర్చుకోబడినారు.

టెలిఫోన్ ఎక్స్ఛేంజి

నెల్లూరు ఎక్స్ఛేంజిలో ఒకేఒక స్త్రీ ఆపరేటరున్నది. ఆమె వున్నటైంలో జవాబులు యేమాత్రం ఆలస్యంలేకుండారావడం మేము గమనించిన విశేషం. ఆమెకు తోడుగా మరొక లేడీ ఆపరేటర్ వుండడం అవసరమనుకుంటాము.

రక్తదానం

శ్రీ పెళ్లకూరు గోపికృష్ణ 21-వ పర్యాయం మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో రక్తదానం చేశారట. విలువకట్టుటకు వీలుకాని త్యాగం యిది.

నెల్లూరు బజారు

పాతమొలగొలుకులు (సన్నవి)

	8వ్ల క్వి. (1 పుట్టి)	470-00
క్రొత్తవి	,,	370-00
మొ.బియ్యం (పాతవి) 160 సే.		65-00
క్రొత్తవి		44-75
ఉలవలు 42 కి. (తూము 1-4)		23-00
పిల్లిపెసలు		20-00

డి. బి. టి.

దేవి బస్ ట్రాన్సుపోర్టు

బస్ నెం. A. P. N. 2492 రు - (ఎక్స్‌ప్రెస్)

కడప To నెల్లూరు

	చేరు కాలము.	బయలుదేరు కాలము.
కడప	—	8 —30 ఉదయం.
సిద్ధోటము	9 —00 ఉదయం.	9 —05 ,,
బద్వేలు	9 —55 ,,	10—00 ,,
ఆత్మకూరు	11—40 ,,	11—45 ,,
నెల్లూరు	1 —00 మధ్యాహ్నం	—

నెల్లూరు To కడప

	చేరు కాలము.	బయలుదేరు కాలము.
నెల్లూరు	—	1 —45 మధ్యాహ్నం
ఆత్మకూరు	3 —00 సాయంత్రం	3 —05 సాయంత్రం
బద్వేలు	4 —45 ,,	5 —00 ,,
సిద్ధోటము	5 —50 ,,	5 —55 ,,
కడప	6 —25 ,,	(రాత్రి హోల్డింగు)

పాతికేళ్లునిండిన నెల్లూరు హరిజన బాలికల హాస్టలు

శ్రీ తిక్కవరపు రామరెడ్డి వదాన్యత: శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ అకుంఠిత సేవ: మంత్రుల ప్రశంసలు

ఒక సంస్థ చరిత్రలో ఇరవైఅయిదేళ్ళు స్వల్పకాలమేమీకాదు; పట్టుమని పదిమంది హరిజన బాలికలతో పాతికేళ్లక్రితం ప్రారంభమైన ఈ హాస్టలు నేడు రజతోత్సవ సందర్భంనాటికి 125 మంది బాలికలకు ఆశ్రయం ఇవ్వగలిగిన స్థితికి వచ్చింది. సంఖ్యాపరిణామంలో ఇది పెద్ద అభివృద్ధి గాకపోవచ్చునుగాని గుణాత్మకమైన స్థాయిలో తిక్కవరపు మినమ్మ హాస్టలు నిర్వహణ ఒకగీటు రాయిగా ప్రసిద్ధిచెందినది. రాష్ట్రాంతరకీర్తిని గాకపోయినా రాష్ట్రంలో, జిల్లాలో నిర్వహింపబడుతున్న హాస్టళ్లలో దీనికి ప్రత్యేకమైన విశిష్టమైన స్థానముంది. ఈ హాస్టలు అభివృద్ధి ఎటుటకు కనబడేది



హాస్టలు భవన దాత, కమిటీ అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామరెడ్డి

కాదు. వరపురుని లోపల ప్రవేశించడానికి వీలులేని కట్టుదిట్టంతో, క్రమశిక్షణతో గోప్యంగా నిర్వహింపబడుతున్నది. జిల్లా హరిజనోద్యమంతో పెనవేసుకొని పోయి, హరిజన బాలికల విలువలతో విలసిల్లి, ఎనేక ప్రముఖ సేవాభిమానుల అండదండలను సంపాదించుకొని వికాసం పొందిన సంస్థయిది. ఈ హాస్టలు స్వంత భవన నిర్మాణ కార్యక్రమం ప్రథమంలో శ్రీ తిక్కవరపు రామరెడ్డి వదాన్యతతో స్ఫూర్తి నిచ్చింది. క్రమంగా విస్తరిల్లి, నేడు ఉజ్జ్వలమైనదే రూపాయల విలువగల స్వంతభవనాలతో విరాజిల్లు



హాస్టలు నిర్వాహకురాలు శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ

తున్నది. హాస్టలుకు అనుబంధంగా ఒక పారిశ్రామికశాల, ఒక లలితకళాశాలకూడా ఏర్పాటు చేయబడ్డాయి. నూలువడకడం, కుట్టుపని, ఎంబ్రాయిడరీ, నేతపని మొదలైన చేతిపనులు; సంగీత, నాట్య, నాటక ప్రదర్శనలు...ఇట్లా విస్తృతమైన శిక్షణలనుకూడా గరిపే కేంద్రంగా రూపొందినది. 1944 నుండి ఈ ఇరవైయేళ్లుగా కార్యదర్శినిగా, నిర్వాహకురాలుగా వుంటున్న శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మగారి దక్షతయు నిరుపమాన సేవాతత్పరతే ఇందుకు ప్రధాన కారణం.

పాతికేళ్ల జీవితంతో అదర్శవంతమైన పాలనతో, నిర్వహణతో బాలారిష్టాలన్నీ అధిగమించి ఈ హాస్టలు రజతోత్సవ సభలను నిన్న 2 తేది జరుపుకొన్నది. రాష్ట్ర అగ్రనాయకులంతా ఈ రజతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రిశ్రీ వి. సి. రజతోత్సవ సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీయుం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ నీలం సంజీవరెడ్డి 'బాలవిహార్'ను ప్రారంభించారు. శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, బ్రహ్మానందరెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య శ్రీమతి సదాలక్ష్మిగారలు ప్రసంగించారు.

ముందు శ్రీ తిక్కవరపు రామరెడ్డి నాయకులకు, సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ వి. సి. మాట్లాడుతూ—తాను మున్సిపాలిటీని నిర్వహిస్తున్న హయాంలో ఈ హాస్టలు స్థలం మంజూరుచేయడం జరిగిందని చెప్తూ, కేవలం ప్రభుత్వం సాయంపైనే ఈ హాస్టలు ఆధారపడకుండా శ్రీ తిక్కవరపు రామరెడ్డివంటి వదాన్యుల ప్రోత్సాహంతో వృద్ధిపొందాలన్నారు. నేడు హరిజనులకు గ్రామాల్లో ప్రత్యేకస్థలాల్ని వ్యడంకాకుండా అన్నివర్గాలవారు ఇరుగు పొరుగున వుండేటట్లు అభివృద్ధి కాగలవనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ యం. ఆర్. అప్పారావు ఈ హాస్టలు అభివృద్ధిలో శ్రీ తిక్కవరపు రామరెడ్డి, శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ గారల పాత్రను కొనియాడుతూ నెల్లూరు జిల్లాలో మొత్తంమీద ఎక్కువ హాస్టళ్లు వుండడమే కాకుండా హరిజన హాస్టళ్ల నిర్వహణ ప్రశంసనీయంగా వున్నదన్నారు. ఈ సంవత్సరం అదనంగా రు. 19 లక్షలు ఈ శాఖకై కేటాయించారని చెప్పారు.

శ్రీమతి అన్నపూర్ణమ్మ తాను చదివిన హాస్టలునివేదికలో ప్రారంభదశలో అనేక విధాల సహాయమొనర్చిన ప్రముఖులనేకులను సంస్మరించారు; శ్రీయుతులు తిక్కవరపు రామరెడ్డి, బెజవాడ సుబ్బరామరెడ్డి, మరుపూరు పిచ్చిరెడ్డి మొదలైనవారికి కృతజ్ఞత తెలిపారు. ఒక్కొక్క విద్యార్థినికి నెలకు రు.15 లు నిచ్చేదిని ప్రభుత్వం రు. 25 లకు పెంచాలని అర్థించారు. ఈ సంవత్సరం జిల్లానుండి చిన్న పిల్లలకు ఒక నర్సరీ స్కూలును, స్త్రీలకు కండెన్సుడుకోర్సు విభాగాన్ని ప్రారంభించనున్నట్లు తెల్పుతూ



హాస్టలు భవనాలలో ఒక భాగం.

అందుకు పొరులసహాయాన్ని అభ్యర్థించారు.

సందేశాలనుపంపిన నాయకులపేర్లను శ్రీ స్వర్ణ వేమయ్య చదివారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ఒకటిరెండు పర్యాయాలు ఈహాస్టలును సందర్శించే అవకాశం కల్గిందని చెప్తూ రాష్ట్రంలో బాగా నిర్వహింపబడుతున్న హాస్టళ్లల్లో ఇదొకటని పేర్కొన్నారు. ఈ హాస్టలు విద్యార్థినులు ప్రదర్శించే కళగలిగిన సాంస్కృతిక ప్రదర్శనలను కొనియాడుతూ శ్రీమతి అన్నపూర్ణమ్మ కార్యతత్పరతను ప్రత్యేకంగా కొనియాడారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెటులో రాష్ట్రప్రభుత్వం అదనంగా మంజూరుచేసిన 19 లక్షలరూపాయలు సద్వినియోగం కావాలనికోరారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ ప్రథమంలో ఈహాస్టలుకు స్థల వసతిని కల్పించడంలాంటి మంచి పనులను ప్రోత్సహించి అదుకొన్నారు గనుకనే శ్రీ వి. సి. కి ప్రమోషన్ లభ్యమైంది. 'సీనియరు నేత కీర్తి నిపొందగలిగారు'అన్నారు. భవన నిర్మాణానికి విరాళమిచ్చి తోడ్పడ్డ ఉదారులు మంచివనులు చేకూరగనుకనే శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారికి ధనం చేకూరిందంటూ; ప్రభుత్వ సాయం లేకుండానే ఇలాంటివనులు నిర్వహించగలసంస్థలకు నెల్లూరు మార్గదర్శకత్వం కావాలన్నారు.

శ్రీమతి సదాలక్ష్మి, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారలుకూడా మాట్లాడారు.

ఈ హాస్టలు పూర్వవిద్యార్థినిగావుండి ప్రస్తుతం ప్రభుత్వోద్యోగంలో వుంటున్న శ్రీమతి సరసమ్మ మాట్లాడుతూ శ్రీమతి అన్నపూర్ణమ్మ క్రమశిక్షణ, కార్యదక్షతకు నదా స్మరణకొస్తుంటాయని చెప్పింది.

శ్రీమతి (డాక్టరు) మెరియన్‌బొహర్ విద్యార్థినులకు బహుమతులు పంచిపెట్టింది.

ఆ తర్వాత హాస్టలు విద్యార్థినులచే 'శశిప్రభ' సంగీత నాటకం ప్రదర్శించబడింది. నటన విషయం ఎలావున్నా కమనీయమైన సంగీతాన్ని అందించి, ఎప్పుడూ రాజకీయాల్లో తలమునకలైవుండే నాయకులనైతేముక్కిలి హాయిగొల్పారు.

నెల్లూరు వార్డుల విభజన

పరిపాలనా సౌకర్యానికా? పాలకుల స్వార్థానికా?

(శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి)

మన నెల్లూరు మునిసిపాలిటీ వార్డుల విభజనకు పూనుకొన్నది. ఇది పరిపాలనా సౌకర్యం కొరకా? పరిపాలకుల స్వార్థం కొరకా? అలోచిస్తే, నిష్పక్షపాతంగా చెప్పాలంటే పరిపాలకుల స్వార్థంకోసమే నని మనకంగా తెలుస్తుంది.

నెల్లూరు మునిసిపాలిటీ వైశాల్యం 5.8 చ. మైళ్ళు. 1952 వరకు జనాభా అరవైవేలమాత్రమే. నగర పారిశుద్ధ్యత, ఇంటిపన్ను వసూళ్లుచేసే పర్యదులు వీలా గంటోనే ఒకవునులో వున్నగ్గ్రేడ్ 17150 యింట్లు (పన్ను విధింపబడి కొన్నివేలు వుండవచ్చు.) 24 వార్డులుగా విభజించినారు. 1962 నాటికి జనాభా 1,06,776కు పెరిగినందున పరిపాలనా సౌకర్యము కొరకు 36 వార్డులుగా విభజించవలని గవర్నమెంటువారు 7 (1) రూల్ ప్రకారం 27—8—62 లో ఒక జి. ఓ.ను జారీచేసినారు. ఆ అర్డరును పురప్రముఖులు కొందరు కలసి ఒక మ్యాపు తయారుచేసి, నగరాభి ప్రభుత్వానికి పంపించినారు. కొన్నిబులో పొట్టలుగాను ఆ మ్యాపు ప్రభుత్వము వారంగీకరించుటకు వీలులేదని నేరుగా వెనుకకు పంపినారు.

ప్రభుత్వం వద్దకువెళ్ళి తిరిగివచ్చిన ఆ మ్యాపులో కొన్నివార్డులకు 1300 లు మరికొన్నివార్డులకు 1750ట్లు వున్నట్లుగా చేర్చినారు, చేర్పేను అభ్యంతరాలు అమలు జర్పుటలోవుండి ఇకరులను చెప్పకొట్టడానికి మాత్రమే చేసినట్లు తెలియవచ్చుచు.

ఇకర మున్సిపాలిటీలు ఈ జి. ఓ. ప్రకారం పరిపాలనానుకూలంగా కొన్నిబులో పెద్ద వార్డు విభజనను తిర్మానించాలంలో అంగీకరించి పంపినవి. నెల్లూరు మున్సిపాలిటీ మాత్రం 6 నెలలనుండి మీటింగులు జరుగుతున్నా ఆ పనిని వెనుకకు నెట్టుతూ మీన మేషాలు లెక్కపెట్టుచున్నది.

పరిపాలనకనుకూలంగా, నిష్పక్షపాతంగా వార్డులు విభజించడానికి చేర్మెను గారికి సార్వంగానిదో రెక్గ్ని గజెటెడ్ అఫీసర్లు ముస్సరితో ఒక కమిటీవేసి, ఆ కమిటీ ఇచ్చిన అభ్యగ్రస్తే న్యాయంగా పరిష్కరించ బడు వని నా అభిప్రాయము. అట్లుగానియెడల పక్ష విధ్యప్రకారం 36గా విభజించి, నమర్థుడు, అంచరిని నమదృష్టితో జాడిన వెనకటి చేర్మెనుగారి నిర్మాణమును గౌరవించడం రాజ్యంగా వుంటుంది.

కామరాజ్

(వెనుకటి పేజీకొనసా)

సంఘవ్యక్తులు మరింత సంపన్నులగుటకు, వున్న అవకాశాలను దోపిడిచేసుకొనుటకు దోహదమిస్తున్నదా అనే అనుమానాలకు అస్కారం కల్గిస్తున్నవి. వీరివల్ల అధికారంలో వున్నవారు, వారి అనుయాయులు అనే క్రొత్తవర్గం ఒకటి ఏర్పడుతున్నదా అనిపిస్తుంది. నత్పరిపాలన ప్రజలకు కరవైనది. అవినీతి ప్రజా రక్తంలో కలిసిపోతున్నది. దేశసమస్యలు ఆందోళన పరుస్తున్నవి. వాటి పరిష్కారంలో పాలకుల ధోరణి కలవరం కల్గిస్తున్నది.

ఈపరిస్థితులలో రాజకీయపరిజ్ఞానముున్న ప్రజలు, కాంగ్రెసువాదులుగందరగోళంలో పడిపోతున్నారు. ఏమి చేయవలెనా అనేది వారికి తోచడంలేదు. ఎటు పోవలెనా అని నాలుగురోడ్ల రాజకీయ కూడలిలో నిల్చొనివున్నారు. వారికి దేశం తల్లకిందులుగా కనిపిస్తున్నది. వారి హృదయంలో ఒక పెద్ద నిరుత్సాహంపటి పెట్టినట్లుగా వున్నది. ప్రతిఒక్కరు ఒక అగ్నిపర్వతంగా తయారైనారా అనిపిస్తుంది. అది ఒక్కసారి బద్దలవుతుందాఅనిభీతిగూడా కలుగుతుంది.

ఇవంతా మీకు చిన్నచిండడం కాంగ్రెసు మిదవున్న ద్వేషంతోగాదు, దానిమీదవున్న భక్తితోనే. కాంగ్రెసును అవభ్యాతిపాలు గావించాలనిగాదు, దాని ఆ ఉత్కృష్టతి ని కాంక్షించే. కాంగ్రెసు నాయకులపట్ల వున్న ఈర్ష్యాద్వేషాలతోగాదు, గౌరవాభిమానాలతోనే. ఎన్నటూ పుత్సవాలు, వేడుకలు, 'అవును' అనేవప్పు 'కాదు' అని ఎరుగని కృత్రిమ వాతావరణంలో వుండవలసి వస్తున్న మీలోటి నాయకులు, ఇలాంటి ప్రతిరోజు వచ్చినవ్వబైనా వాసన విని యాలను విన్నవించడం పు రి తం గా పుంటుందని, స్థూలంగా నేటి పరిస్థితులను నివేదించాము. మీతత్వము, మీ నాయకత్వము పదకొండుమంది కాంగ్రెసు మంత్రులను ఇంటిమకుపేదరికే పరిమితం కాగూడదని; కాంగ్రెసును ఫాశసంజేసి, దానినొక సజీవమైన, చైతన్యవంతమైన సంస్థగా, ప్రజాసంస్థగా పూర్వోన్నతికిటెర్చి, దానిద్వారా దేశహిత, ప్రజాహిత పాలనను ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాము.

— జైహింద్!

నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

ప్రకటన

* * *

ఇందుమూలముగా యావన్మంది బ్యాంకి వాటాదార్లకు, ఖాతాదార్లకు, తెలుపవమే మనగా బ్యాంకు కార్యాలయమును తిప్ప రాజావారివీధి నుండి అదారివీధిలోని డోరు నెం. 216 రు, వార్డు నెం. 8 రు గల ఇంటికి 16—4—64 తేదిన (సోమవారము) మార్చు బడును. వదరు తేదీ లగాయతు క్రొత్తభవనములో ఆఫీసు పనులు జరుపబడును. అందరు గమనించ ప్రార్థన.

స్పెషల్ ఆఫీసరు.

జమీన్‌దారు వారి **లివర్‌క్యూర్**

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



మా డాక్టరు ప్రతి నెలా వచ్చేదరు

ప్రదేశం	తేది	సమయం; వగలు	అడ్రసు
నెల్లూరు	6	9 నుండి 12 వరకు 3 నుండి 5 వరకు	అజంతా హోటల్, ట్రంకురోడ్డు.
తెనాలి	12	9 నుండి 11 వరకు	కన్యకాపరమేశ్వరి సత్రము.
చీరాల	13	3 నుండి 6 వరకు	రామమందిరంవీధి, రైల్వేస్టేషను ఎదురుగా
గుంటూరు	14	9 నుండి 12 వరకు	మెడికల్ స్టోర్సు - కొత్తపేట.

జమి వెంకటరమణయ్య అండ్ సన్సు

17/283, హిందుస్ట్రీట్ - గాంధీనగర్ పోష్టు - విజయవాడ-3.

బ్రాంచి:- ఓనుగంటివారివీధి - విజయనగరము.

ENQUIRIES SOLICITED

CHANDA PAINTS OF

M/s. South Indian Export Co., Ltd.,

Machinery Paints and Chemicals Ltd.;

ARMSTRONG SMITH CO., LTD.,

Engineering Materials.

S. V. TRADERS.

PHONE No. 465

17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office.

NELLORE.

జమీన్ రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

పెద్దా ఇతా బ్యాక్టరుకు స్పేరు పార్టులు - యితర బ్యాక్టరుకు గూడా పార్టులు - స్పైర్లు - ట్యూబులు, యింకా A D V ఎంక్విన్ మెంట్లు—అన్నిటికీ
మహాలక్ష్మీ ఏజన్సీస్
ట్రంకురోడ్డు—నెల్లూరు.
టెలిఫోన్ : 390.

పల్లెలు

(5 పేజీ తరువాయి)

మస్తానరావు, శ్రీ కె. వెంకటనరసయ్య, శ్రీ కచ్చేపల్లి అంకయ్య, శ్రీ దోడవరపు రమణయ్య ప్రభృతులు మాట్లాడారు.

సాయంకాలం, అఖిలభారత రజకసేవా సంఘఅధ్యక్షులు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణగారు మహాసభనుప్రారంభిస్తూ రజకులు బట్టల మైలతోపాటు, మనుషుల హృదయాల లోని మైలనుగూడా శుభ్రంచేస్తున్నారని, అందువల్లనే వుతికినబట్టలు కట్టుకున్నతరు వాత ప్రతిఒక్కరూ హృదయానందాన్ని పొందుతారనిచెప్పారు. రజకుల న్యాయ మైనకోర్కెలను బలపరచవలసిన నైతిక బాధ్యత ప్రతిఒక్కరిమీద వున్నదన్నారు. శ్రీ వెంకటేశ్వర్లు వుపన్యసిస్తూ, రజకుల వల్ల ప్రభుత్వం చిన్నచూపుచూస్తున్నదని; చెరువుల కేటాయింపులో పంచాయతీలు చూపుతున్న అలసత్వాన్నిగూర్చి ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని; 892 జి. ఓ. ను అమలుజరిపి ప్రతిచోట చేపలుపట్టుకునే హక్కులతోసహా రజకు లకు చెరువులు కేటాయించుటకు తక్షణం చర్యలుదీసుకోవాలనికోరారు. రాష్ట్రసంఘ వుపాధ్యక్షుడు చించినాడ మీరయ్య, శ్రీ పి. రామకృష్ణయ్య, శ్రీ చెన్నకేశవులు, శ్రీ తాళ్ళపాక మునుస్వామి, శ్రీ లింగ మూర్తి ప్రభృతులుగూడా వుపన్యసించారు.

రజకసంఘం కులమత ప్రసక్తితో ఏర్పాటుచేసిందికాదని స్పష్టంచేస్తూ; రజ కుల సహకార సంఘాలను ఏర్పాటుచేయా లన్న కేంద్రప్రభుత్వ వుత్తరువును వెంటనే అమలుజరపాలని; రజకుల సర్వీస్ ఇనా ములకు వెంటనే పట్టాలిచ్చి వెట్టిచాకిరిని రద్దుచేయాలని వగైరా తీర్మానాలు గావించ బడినవి.

గత 23 తేది కట్యూరులో రాజకుమా రులకు, వారిబృందానికి అపూర్వమైన స్వాగత సత్కారాలు జరిగాయి. వారు ఆరోజు అక్కంపేట, వేణుగోపాలపురం సందర్శించి, కట్యూరు హరిజనవాడకు విచ్చేయగా హరిజనులు ఆత్మీయమైన స్వాగతమిచ్చారు. డాక్టరు రామచంద్ర రావు అధ్యక్షతవహించిన సభలో శ్రీయు తులు పెట్లూరు రామవరెడ్డి, ఎం. రమణా రెడ్డి, కె. ఎల్. నారాయణరావు, పి. సుబ్బరామయ్యనాయుడు, పి. రామ కృష్ణయ్య, రాజకుమారులు వుపన్యసించారు. పంచాయతీ సమితి ఎన్నికల తైత్ర యాత్రలో ఇహోర అల్పాయం. వాతావరణం రాజకుమారులకు అనూహితమైనంత అను కూలంగావుండడం గమనార్హమైన విశేషం. —హా. వి.

మోపూరుకు స్కూలుకావాలె

వెంకటాచలం సమితిలో వెనుకబడిన మోపూరు, కంచమూరు, అమంచర్ల, కంద్రిగ, నరసింహాపురంవగైరా గ్రామాలు అన్నివిషయాలలో విస్మరించబడుతున్నవి. దీనికి కారణం నిరంతరం గ్రామకక్షలతో పోట్లాడుకుంటూ, ప్రజలలో ఐక్యత లేక పోవడంగూడా ఒక కారణమనుకోండి. ఏదైనా ఈగ్రామాలన్నిటికి కలసి మోపూ రులో ఒక మిడిల్ స్కూలు అయినా నెల కొల్పాలి అవసరం. దీనికి ఆ గ్రామాల వారుగూడా కొంత సహాయపడవచ్చు. సమితివారు, పరిషత్తువారు ఈ గ్రామాలకు ఈ మాత్రం సహాయంచేయదగినా అవ సరం. —పి. సుబ్బారావు.

మనుబోలు రేడియో

మా పంచాయతీ రేడియో మూగవో యింది. దీనిని వెంటనే పునరుద్ధరించ వల సిందిగా మనవి. —గ్రామస్తుడు.

పెందోడు గ్రామాల కరువు

గూడూరుతాలూకా పెందోడు, వెడిచర్ల, కుందకూరు, కొండాగుంట, కాండ్ల, వెంక టేశపల్లి, అయ్యవారిపాళెం వగైరా గ్రామా లలో వున్నవి 7 మట్లు గలిగిన లోతైన బావులు. ఈ సంవత్సరం వర్షంలేనందు వల్ల వరిపైరు పొత్తుగా పండలేదు. తోట పైర్లుగూడా నీళ్లులేక ఎండిపోతున్నవి. నిమ్మచెట్లు ఎండిపోయినవి. వర్షాభావం వలన పొలములలో గడ్డివచ్చలేదు. పశు వులు గడ్డికి, నీటికిగూడా అల్లాడుతున్నవి. ఈ పరిస్థితుల్లో శిస్తులకు మమ్ములేదిస్తే, మామీద అదికశిస్తులు విధిస్తే ఏమిచేయ గలం? మేము ఈ బాధకు తట్టుకోలేకు న్నాము. ఈ కష్టసమయంలో ప్రభుత్వం మాకు సహాయపడవలెను. వెంటనే రాక డిపోలుగూడా తెరువవలెను. —తాటిపర్తి పిచ్చిరెడ్డి.

అన్నారెడ్డిపాళెం సభ

ఇటీవల శ్రీ పులగం దశరథరామరెడ్డి అధ్యక్షతన వయోజన విద్యాప్రచారసభ జరిగింది. సమితి విద్యావిస్తరణాధికారి శ్రీ వి. శంకరరెడ్డి, ఎస్. ఇ. ఓ. శ్రీ గోవిందయ్య వుపన్యసించారు. విజయవాడ వయోజన శిక్షణకేంద్ర ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. రాజేశ్వరరావు పంపిన సందేశాన్ని శ్రీ ఎం. రామానుజులు చదివారు. శ్రీ ఎం. సి. కృష్ణారావు వందనసమర్పణంగావించారు.

ఈ సేవా సమాజానికి శ్రీ బండా సీతా రామరెడ్డిగారు తాత్కాలిక ఇంటివసతి కల్పించారు. —ఒ. వి.

గునంచర్ల నాటకం

రాపూరు సప్తకళా నాట్యమండలివారు ఉగాదిరోజు 'శ్రీరామాంజనేయ యుద్ధం' నాటకాన్ని ప్రదర్శించారు. ప్రదర్శనం అనుకున్నంత రసవత్తరంగాలేదు. వ్యక్తి గత సటనను గూర్చి పేరు పేరున వ్రాసాను ప్రేక్షకుడు టి. ఆర్. దాసు. అందులో పుష్పగుచ్ఛాలు వున్నాయి; రాతిపెళ్లలా వున్నాయి. ఈసారి ప్రద ర్శనంనాటికైనా అందరూ పుష్పగుచ్ఛాలే అందుకొనుటకు కృషి జేయగలరని ఆశిస్తాము.

రేవూరు నిజాయితీ పోస్టాఫీసు

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. స్వామి దాస్ 14 తేది జిల్లాపరిషత్తుహైస్కూలును సందర్శించి, విద్యార్థులలో సద్గుణములను పెంపొందించుటకు, నిజాయితీ పోస్టాఫీ సుకు ప్రారంభోత్సవం గావించారు. ఆ సందర్భంలో జరిగిన సభలో శ్రీ స్వామి దాస్ గావించిన ప్రసంగం పిల్లలకేగాక, పెద్దలకుసైతం వుత్తేజకరంగా వుండిన దంటే అతిశయోక్తిగాదు. పాఠశాలల విద్యా బోధనను వున్నత ప్రమాణములోవుంచు టకు, విద్యార్థులకు సక్రమ నడవడిని అల వరచుటకు, జిల్లా విద్యాశాఖాధికారిగా శ్రీ స్వామిదాస్ గావిస్తున్న కృషి ప్రశంస నీయం. వారికి నా అభినందనలు. —పి. నారాయణరెడ్డి.

శ్రీ జనాభ్యుదయశాఖవారు క్రొత్తగా నెలకొల్పిన సెంటరుకు శాసనసభ్యుడు శ్రీ శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం గావించారు. ఈ సెంటరులో కింతర్ గార్టెన్ విభాగము; స్త్రీలకు కుట్టు, ఎంబ్రాయిడరీల శిక్షణ; ప్రసూతి సౌక ర్యం వగైరాలున్నవి. సభలో జిల్లా స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు మున్నగువారు వుపన్య సిస్తూ ఈ కేంద్రాన్ని పూర్తిగా వినియో గించుకోవలసిందిగా గ్రామస్థులను కోరారు. ఈ కేంద్రం స్థాపనకు కృషి జేసిన పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి నారాయణరెడ్డిని అభినందించారు.

ఆరోజే బడిపిల్లల మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఆత్మకూరు బి. డి. ఓ. శ్రీ రఘురాం ప్రారంభోత్సవం చేసారు. —ఒ. వి.

సిద్దనకొండూరు కేంద్రం

ఇక్కడ నెలకొల్పబడిన కుట్టుపని శిక్షణ కేంద్రానికి, ఆరెడ్డకాలిక చిరంజీవి వద్ది నేని లక్ష్మీకాంతమ్మ ప్రారంభోత్సవం జరిపింది. శ్రీమతి రావిపాటి వెంకట సుబ్బమ్మ అధ్యక్షతవహించిన సభలో శ్రీయుతులు వి. కొండపనాయుడు, కృష్ణ మూర్తి, సుబ్బారావు ప్రభృతులు వుపన్య సించారు. శ్రీమతి గంగినేని లలితమ్మ పవ్వులు వెల్లాలు పంచగా, కుమారి లక్ష్మీ ధన్యవాదములు చెప్పింది. —ఒ. వి.

తెట్టు ఆటల పండుగ

తెట్టు కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవ సందర్భంలో ఆటల పండుగగూడా జరిగింది. గుడ్లూరు సమితి అధ్యక్షుడు శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి అధ్యక్షతవహించారు. సమితి ఉపాధ్య క్షుడు శ్రీ బబ్బూరు వెంకటసుబ్బయ్య బి. డి. ఓ. శ్రీ విశ్వనాథాచారి ప్రభృతులతో పాటు, 3 వేలమంది ప్రజలు ఈ వుత్స వాన్ని ఆనందంగా తిలకించారు. —కె. చెంచయ్య.

ఉదయగిరి ఉపాధ్యాయులు

సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ బి. వి. జ్ఞాన సుందరంగారి అధ్యక్షతన జరిగి; 1-11-61 నుండి ప్రభుత్వం నిర్ణయించిన నూతన వేతనములు పొందవలసిన ఉపాధ్యా యులు సమితిలో యింకా వలుపురున్నా రని; నూతన వేతనాల అరియర్సు ఈ నాటివరకు సమితి అధికారులు మంజూరు చేయనందుకు ఆందోళన వ్యక్తంజేస్తూ; 1958 నాటి అరియర్సుగూడా రావలసిన వుపాధ్యాయులున్నారని, పిటన్నిటిని సత్వరం పరిష్కరించవలసిందిగా కోరుతూ; రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తిఅయినవారికి ప్రొబేషన్ ప్రకటించా లని విజ్ఞప్తిజేస్తూ తీర్మానాలు గావించ బడినవి.

శాసనమండలి సభ్యుడు, రాష్ట్ర ప్రాథ మికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్య దర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య గత 15 తేది ఉదయగిరి తాలూకాలోని ఉదయ గిరి, కంపసముద్రం, మర్రిపాడు, చుండు లూరు గ్రామాలు సందర్శించి ఎలక్షన్ నిధులను రొక్కంగా, వాగ్దానరూపంగా పొందారు. వారితోటి సమితి ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదర్ గూడా పర్యటించారు. —ఒ. వి.

సూళ్ళూరుపేట కళామందిర్

కళామందిర్ వార్షిక సమావేశం డాక్టరు మహాకాళి బలరామయ్య అధ్యక్ష తన జరిగింది. శ్రీ పి. వి. రమణమూర్తి ఉపాధ్యక్షుడుగా, శ్రీ బి. చలం కార్య దర్శిగా; శ్రీయుతులు ఎస్. ఏ. రషీద్, ఎ. సుబ్రహ్మణ్యం, కె. వి. సుబ్బయ్య, పి. కాలసుబ్రహ్మణ్యం, ఎల్. మునిరత్నం రెడ్డి, ఎస్. మహబూబ్ అలి సభ్యులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. —యాగంటి రామలింగం

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు గారి ఏప్రెల్ పర్యటన కార్యక్రమం-

3, 4 తేదులు నెల్లూరు; 5 తేది సా. గూడూరు ప్రయాణం; 6 తేది కలిచేడు, సాయంకాలం కాళహస్తి; 7, 8, 9 తేదులు చిత్తూరు; 10 తేది నెల్లూరు; 11, 12 శెలవులు.

తేజోగిరి బ్రహ్మోత్సవములు

పొదిలి తాలూకా జువ్వలపాడుగ్రామం వద్ద వేంచేసియుండు తేజోగిరి (వెలు గొండ) వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మో త్సవములు ఈ సంవత్సరం వైభవాతి శయంగా జరిగినవి. దాదాపు 25 వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. రేగడిపల్లివాసి శ్రీ కోటిసుబ్బరాయుడు 5 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఎలక్ట్రిక్ ప్రభనుకట్టించి, నృత్యనాటక ప్రదర్శనా లతో యాత్రికులకు వినోదాన్ని కల్గించారు. శ్రీ సుబ్బరాయుడు ఆ ప్రభను తన కాలె డ్లెంతో 30 గజాల దూరం లాగించి నందుకు దేవస్థానం ధర్మకర్త శ్రీ కూనపులి రామచంద్రయ్య ఆతడికి బంగారు పతకాన్ని బహూకరించారు. మంగలకుంటవాసి శ్రీ పిన్నిక వెలుగొండయ్య నృత్యప్రదర్శన సహితమైన రథమును కట్టించి, గ్రామస్థు లలో దేవస్థానంవద్ద మహోత్సవం జరి పారు. మార్కాపురంతాలూకాయాదవరం, నాయుడుపల్లె గ్రామస్థులు కుంకుమ బండ్లు కట్టించి మేళతాళాలతో బ్రహ్మోత్స వంలో పాల్గొన్నారు. గార్లదిన్నె, మంగల కుంట, ఓబాయపల్లె గ్రామస్థులు చలి వేంద్రాలు నిర్వహించారు. —ఒ. వి.

కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

మంత్రులయ్యారు. ఇప్పుడు దేశంలో ప్రజా స్వామ్యం నాలుగు కాళ్లతో నడుస్తున్నది. నాయకులపట్ల ప్రజలకు ఓట్లద్వే ప్రేమాభి మానాలతోపాటు భక్తివిశ్వాసాలు అపా రంగా పెరిగిపోయాయి. తమ భక్తి శ్రద్ధలను తెలుపుకోవాలంటే ఇట్లా మన మైనసన్మానాలుజరిపాలికదా! మరి అట్లాం టప్పుడు మన నాయకులుమాత్రం ప్రజల కోర్కెలు నిరాదరించగలరా? అందుకనే ఈ వూరేగింపులకు వారు నిరశ్యంతరంగా అంగీకరిస్తారు, ఆనందిస్తారు.

ఈ సన్మాన సంరంభాలనుగూర్చి ఎందరో మహామహులు ఎన్నోరకాలుగా విమర్శించవచ్చు. వాటన్నిటికి నేను విలు విచ్చదలచుకోలేదు.

ఈ సందర్భంలో నా చిన్నకోర్కెలు మూడున్నవి—

ఒకటి: ఈసందర్భంగానైనా ట్రంకు రోడ్డంతా ఎటూ చలువపందిళ్లు వెలిశాయి గనుక, వాటిని నాయకులు పోయినవెంటనే పెరికివెయ్యకుండా, ఈ ఎండాకాలమంతా యిట్లనే వుండనిస్తే చింతో బాగుంటుంది, ప్రజలు చల్లగానడుస్తారు. నాయకులు వెళ్ల గానే వాటిని పీకేస్తామంటారా?— వాటర్ పైపులకోరకుత్రవ్విన రోడ్డు పతులవలె గాకుండా, ఈ గుంటలనైనా పూడ్పించండి.

రెండు: రథంలోను, కార్లలోను వూరేగే నాయకులను, ముఖ్యంగా మంత్రు లను, నాలుగడుగులు ట్రంకురోడ్డుట్రాఫిక్ వెంబడి, ముక్కులకు గుడ్డలడ్డంలేకుండా, పాదచారులుగానివ్వండి, దుమ్మును ఆఘ్రా ణించనివ్వండి; రోడ్లపరిస్థితిని తెలుసుకో నివ్వండి.

మూడు: అర్కాశి దోమతెరలులేకుండా వారికి పడకసౌకర్యాలు కల్పించండి.

నా ఈ చిన్నకోర్కెలు మన్నించగల రనిఆశిస్తాను.

పంచాంగం

వృష్టి యోగము

ఏప్రెల్ 6 తేది మొదలు 12 తేదిలోగా గురుఅస్తమయ రవిచంద్ర జలరాశి చంద్ర శని రవి చంద్రయుతము. ఇట్లు దేశమం తటా వర్షించుటకు కారణమైయున్నది.

గురు మౌఢ్యము

ఏప్రెల్ 8 తేది మొదలు మేనెల 8 తేదివరకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యము.

ఏప్రెల్ తిథులు

4 శని	సప్తమి	సా. 6-04 గం.వ
5 ఆది	అష్టమి	రా. 7-37 గం.వ
6 సోమ	నవమి	రా. 8-58 గం.వ
7 మంగళ	దశమి	రా. 9-43 గం.వ
8 బుధ	ఏకాదశి	రా. 10-07 గం.వ
9 గురు	ద్వాదశి	రా. 10-01 గం.వ
10 శుక్ర	త్రయోదశి	రా. 9-25 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.


కండల నొప్పులు
పోగొట్టుకోండి
ఇదిగో
అమృతాంజనమ్ము

అమృతాంజన్ లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా సమ్మ కంగా నివారణ కలిగిస్తుంది. అది కొంచెము రాచవలసి ఉండటంచేత ఒకే సీసా నెలల పాటు వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ జెలుబులకు, తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర బాధలు, ఆయాసాలు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, విశ్వతీవితంలో రావ్పత్రయాలు రొప్పులను, జలుబులను ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా: బల్లపైనైలో వస్తుంది. సీసా 'అల్యూ'కాప్ తో సీలు చేయ బడి ఉంటుంది.
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు బొంబాయి . కలకత్తా . ఢిల్లీ
ENT/AM/2238

తారల అందాల ప్రదర్శనం

అందరినీ ఆకర్షించిన జానకి అలంకరణ

ఉగాది నాడు అమ్ముస్వామినాథన్ తారల అందాలప్రదర్శనము ఏర్పాటు చేసింది. ఈప్రదర్శనలో జానకి, పద్మిని, శ్రీధర్ భార్య దేవయాని, పద్మినిప్రియదర్శిని, తమిళతారలు కె. ఆర్. విజయ, కాంచన, సరస్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వీరందరిలోకి జానకి అలంకరణ అందరినీ ఆకర్షించటమేగాక, అందరి కరతాళధ్వనులను అందుకుంది.

పేకేటికి మాతృవియోగం

హాస్యనటుడు, దర్శకుడు పేకేటి శివరాం తల్లి మార్చి 14వ తేదిన స్వర్గస్థురాలైందని తెలియజేయటానికి చింతిస్తున్నాము. శాస్త్రోక్తంగా శివరాం తల్లిగారి కర్మకాండను పూర్తిచేశారు. పన్నెండో రోజున పేకేటిని పరామర్శించేందుకు అనేకమంది నటీనటులు, పత్రికాధిపతులు వచ్చి సంతాపాన్ని తెలియజేశారు. వయసు మళ్ళినవారైనా, తల్లిలేనిలోటు ఎప్పుడూ లోటే! శివరాంకు 'ఆమీజా రైతు' తరఫున సానుభూతి తెలియజేస్తున్నాము.

దొరికితే దొంగలు

రంజనా మూవీ ఫిలింస్‌వారు పి. సుబ్రహ్మణ్యం దర్శకత్వాన నిర్మిస్తున్న క్రైంపిక్చర్ చిత్రం చాలాభాగం పూర్తయింది. ఇటీవలజరిగిన కార్యక్రమంలో హీరో హీరోయిన్లు మారువేషాల్లోరావటం చిత్రీకరించబడింది. ప్రస్తుతం పేరమౌంట్ స్టుడియోలో ఒకసెట్లో షూటింగు జరుగుతోంది. ఎన్. టి. రామారావు, జమున హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో గుమ్మడి, కాంతారావు, పేకేటి, ధూళిపాళ, జయంతి, రాజశ్రీ, శారద, సూర్యకాంతం, రమణారెడ్డి తదితరులు నటిస్తున్నారు. నిర్మాత శ్రీ డి. ఎల్. నారాయణ. నవయుగవారీ చిత్రానికి పంపిణీదారులు.

> **మా మద్రాసు సినీవిలేఖరి**
>
> **'శారద'**

కర్ణ

బి. ఆర్. పంతులు తమిళంలో శివాజి గణేశన్‌తో నిర్మించిన కలర్‌ఫిలిం 'కర్ణ'ను తెలుగులోకి డబ్ చేశారు. తెలుగువారైన సావిత్రి, ఎన్. టి. ఆర్., దేవిక ఈ చిత్రంలో నటించారు.

కర్ణుడుజీవితం మహోత్కృష్టమైనది. అతని పుట్టుక మొదలు, రారాజుకొలువులో చేరినఅనంతరం అతనిస్వామిభక్తి, దుర్యోధనునికి అతనిపైవుండే అవ్యాజానురాగం చెప్పశక్యంకాదు.

అతనిజీవితమే ఒక కావ్యంగా చెప్పవచ్చు. అంతటి ధీరోదాత్తుని చరిత్రను తెరకెక్కించేటప్పుడు దర్శకుడు ఎంతోశ్రద్ధను తీసుకోవాలి.

ఈ 'కర్ణ' చిత్రంచూస్తుంటే మన తారకముల్లోని కర్ణుడుకథను చూస్తున్నామా లేక శివాజిగణేశన్ ఊహాపోహాలకు, చిత్తమొచ్చినట్టుగా శక్తి కృష్ణస్వామి రచించిన కర్ణుణ్ణి చూస్తున్నామా అనిపిస్తోంది. పురాణకథలను తెరకెక్కించేటప్పుడు, మన ఇతిహాసాలను సాధ్యమైనంతవరకూ మార్చకుండా, వాటిగౌరవాన్ని నిలబెట్టవలసినఅవసరం దర్శకులపైనవుంది. సెన్సారువారుకూడా మన పురాణాలకు భిన్నంగా తెరమీద కథలుమారుతుంటే చూస్తూఊరుకోవటం మంచిదికాదు. ఈ విషయమై వారికి అధికారాలులేకపోతే, ఆ అధికారాలను వారికి సంక్రమింపచేయటం ప్రభుత్వధర్మం.

ఈ 'కర్ణ'చిత్రంలో అవసరమైన సంఘటనలకన్నా, అనవసరమైనదృశ్యాలే ఎక్కువగావున్నాయి. కథకు సంబంధం లేకపోయినా, రొమాన్సు, డ్యూయెట్లు, అమ్మాయిల గ్రూప్‌డ్యాన్సులు మొదలైన బాక్సాఫీస్‌సూత్రాలన్నీ అమర్చి పెట్టబడినవి. అయితే వీటినిచూచి ప్రేక్షకులు ఏవగించుకుంటారుగాని, ఆనందించరు.

బి. ఆర్. పంతులు నిర్మించిన 'కర్ణ'లో కర్ణుడుకన్నా, శ్రీకృష్ణుడుగా రామారావే బాగానటించారు. తమిళులుకూడా ఇమాటే అంటున్నారంటే యింకేమనాలి!



'దేశద్రోహులు' లో ప్రేమదాసులు రామారావు–దేవిక

ప్రశ్నోత్తరావళి

యస్. రాజారామరెడ్డి, మెట్టు.

ప్ర: ఎన్. టి. రామారావు బి. ఏ. చదివాడని వేనంటే, వాసంతితప్ప మరెవరూ చదవలేదంటాడు నామిత్రుడు నిజమా?

జ: ఆడవాళ్ళలోమాత్రమే వాసంతి బి. ఏ. చదువుకుంది. మగవాళ్లలో రామారావు, జగ్గయ్య, రంగారావు, రామశర్మ యింకెందరోవున్నారు.

యస్. కరీం, సూళ్ళూరుపేట.

ప్ర: జగ్గయ్య, జమున కలిసి హీరోహీరోయిన్లుగానటించిన చిత్రమేదైనా శతదినోత్సవం జరుపుకున్నదా?

జ: 'అన్నపూర్ణ'.

యస్. ప్రసూనాంబ, నెల్లూరు.

ప్ర: 'ఆత్మబలం' చూచినతర్వాత బి.సరోజాదేవి అడ్రసు తెలుసుకోవాలనివుంది...

జ: మీకెందుకమ్మా అంతయిది...!

రావుల క్రిష్ణయ్య, కోవూరు.

ప్ర: విక్రమ్ ప్రొడక్షన్సువారు నిర్మిస్తున్న 'నవగ్రహ పూజామహిమ' చిత్రంలో వాసంతి హీరోయిన్‌గా నటిస్తుందా?

జ: హీరోయిన్‌గానే నటిస్తోంది.

యస్. జగన్నాథరావు, కావలి.

ప్ర: 'బందిపోటు' సినిమాలో యన్. టి. రామారావు కృష్ణకుమారినితనగుహకు తీసికొనిపోయినది దంపుడుకా లేక మనసు మార్చడానికా?

జ: ముట్టమొదట కృష్ణకుమారి కలసుకున్నదిమాత్రం ఆతన్ని బంధించటానికే. ఆతర్వాత ఆమే అతని బంధనాల్లో యిరుక్కున్నది.

జి. శ్రీనివాసులు, కలువాయి.

ప్ర: విచిత్రములోనైనను బండికాని, రథము కాని ముందుకుపోతూవుంటే చక్రములోని ఆకులు వెనక్కి తిరిగినట్లు కనపడుతాయి. అది ట్రిక్‌ఫోటోనా, లేక మనకు అలా భ్రమ కలుగుతుందా?

జ: ట్రిక్‌ఫోటోగ్రఫీ కాదు. కెమెరాలో ఫిలిం తిరుగుతుంటే అలాగే వుంటుంది.

కె. సరస్వతి, బందరు.

ప్ర: కృష్ణకుమారికి ఒకచిత్రంలో నటించినందుకు ఎంతయిస్తారు? ఆమె అడ్రసు ఏమి?

జ: ఆమె అడ్రసు 29, ఫస్టు మైన్‌రోడ్, గాంధీనగర్, మద్రాసు – 20. అక్కడికి రాసి కనుక్కోండి.

గోపాలరెడ్డి, కొత్తపాళెం.

ప్ర: 'రాజా – పేద' చిత్రంలో యువరాజు నరేంద్రగాను, బోలుగాడుగాను రెండు పాత్రలను నిర్వహించిన నటుడెవరు?

జ: సుధాకర్.

పి. గోపాల్‌రావు, కురుగొండ.

ప్ర: 'మూగమనసులు' చిత్రంలో నాగేశ్వరరావుకు సావిత్రికీ ప్రిన్సిపాల్ గారిచే వివాహం చేయబడినది ఏజన్మలో?

జ: ఏ జన్మలోకాదు!

కె. సుధాకరబాబు, వాకాడు.

ప్ర: అంజలీదేవి ఇకమీదట తమ స్వంత చిత్రాలలోతప్ప బయటిచిత్రాల్లోనటించదట నిజమేనా?

జ: నిజమే.

బండ్ల రంగయ్య, కోవూరు.

ప్ర: అబ్బ డైరక్టరు, కొడుకు డైరక్టరు, కొడుకు భార్య సినీనటి, ఈకళాకుటుంబమువారిదో పేర్లతో సహాతెలుపండి?

జ: సి. ఎస్. రావు కుటుంబం.

మోహన్‌బాబు, నెల్లూరు.

ప్ర: ముళ్ళపూడి వెంకటరమణకు దేవికకు పెళ్ళిజరిగిందట. వారు ఏ కులస్తులు. దేవికకు ఇది మొదటిపెళ్ళేనా?

జ: ముళ్ళపూడి పెళ్ళిచేసుకుంది దేవికను కాదు.

జి. వి. రామిరెడ్డి, గుంటూరు.

ప్ర: తనభర్తతెరపైన హీరోయిన్‌తో ముద్దులాడే సన్నివేశం చూచినప్పుడు ఆమెకు ఏమనిపిస్తుంది? బాధకలుగుతుందా? సంతోషమా?

జ: తెరమీద ముద్దుపెట్టుకునేవరకూ మన చిత్రాలు యింకా రాలేదుగా.

రమణయ్యనాయుడు, కావలి.

ప్ర: శంభూవారి 'పూజాఫలం'లో 'వలం' దక్కించేవరికండి?

జ: నిర్మాత మినహా అందరికీ.

ఎం.వి. జహీర్, వి. ఎస్. పేట.

ప్ర: 'మూగమనసులు' చిత్రంలో ఒకప్రమిదను చూపించి కొంత స్పీచ్‌యిచ్చారు. ఆ స్పీచ్ ఇచ్చినది నాగభూషణమేనా?

జ: నాగభూషణం వాయిస్ అయితే అంత ప్రస్ఫుటంగా వినిపించేదా?

మహబూబ్‌బాషా, వాకాడు.

ప్ర: ఆచార్య ఆత్రేయ హైదరాబాదులో ఒక సాంఘిక చిత్రాన్ని 30 రోజులలో నిర్మించి మే 7వ తేదిన విడుదల చేస్తారని పత్రికలలో చదివాను. ఇది ఎంతవరకు నిజం? అసలు 30 రోజులలో చిత్రాన్ని నిర్మించే అవకాశాలున్నాయా? నటీనటు లెవరు?

జ: అంతా కొత్త నటీనటులతో ఆయన నిర్మించబోతున్న విషయం వాస్తవమే. 30 రోజుల్లో ఎందుకు పూర్తి కాదు!

జి. బ్రహ్మారావు, సంగం.

ప్ర: 'సీతారామకళ్యాణం'లో రామారావు నటించిన రావణాసురునిపాత్ర బాగుందా? లేక 'నర్తనశాల'లో రంగారావు నటించిన రావణాసురునిపాత్ర బాగుందా?

జ: 'సీతారామకళ్యాణం' లో రావణాసురుని పాత్ర పవిత్రమైనదికదా!

ఎ. కృష్ణారెడ్డి, గంతవరం.

ప్ర: రేలంగి హైదరాబాద్‌లో మకాం పెడ్తారట ఎంతవరకు నిజం? వారి అడ్రసు కూడా తెలుపండి?

జ: మకాం మార్చరు. అక్కడ స్థలాలు కొన్నారు. ఆయన అడ్రసు 20 సింరంజ మెహతా వీధి, టి. నగరు, మద్రాసు-17.



రాముడు–భీముడులో రామారావు–రేలంగి

> **ప్రశ్నలను**
>
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
>
> "శారద"
>
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
>
> మద్రాసు–33.

యస్. సూర్యనారాయణరెడ్డి,

ప్ర: 'మూగమనసులు'లో నాగేశ్వరరావు, సావిత్రి వారి వారి ప్రేమలను వెల్లబుచ్చకుండుటకు కారణమేమి?

జ: 'మూగమనసులు' టైటిల్‌ని సార్థకం చేయటానికి.

యద్దనపూడి సురేష్, నెల్లూరు.

ప్ర: దేవిక ఒక బొంబై పత్రికా విలేఖరితో తనకునచ్చిననటులు 'పద్మిని, సావిత్రి మరియు శివాజిగణేశన్'లు(సౌత్‌లో) అని తెలిపినట్లు 'సినీ అడ్వాన్స్' పత్రికలో ప్రకటించి యున్నారు. ఆమెకు మన తెలుగు నటులు ఎవరూ నచ్చలేదా?

జ: దేవికకు తెలుగు చిత్రాల మార్కెట్ లేదు. అరవనిర్మాతలే ఆమెకు శరణ్యం కాబట్టి, వాళ్ళపేర్లే స్మరిస్తుంది!

పి. బాలకోటారెడ్డి, బింగినపల్లి.

ప్ర: రేలంగి ప్రతి పిక్చరులోను యిదను కాలుయాడుస్తారు. అతనికాలుకుంటా లేక అతని నటన అంతేనా?

జ: వయసు మీరింది ఆయనకు. కాళ్ళు నికారుగా నిలబడవు. ఏంచేస్తారు?

సుంకు సురేష్‌బాబు, నెల్లూరు.

ప్ర: ఇప్పుడు విడుదలవుతున్న చిత్రాలవల్ల విజ్ఞానము శూన్యము అనినేను, విజ్ఞానాభివృద్ధికి తోడ్పడుతున్నాయని నా స్నేహితుడు అనుకున్నాము. ఏది నిజం?

జ: ఈనాటి చిత్రాలవల్ల విజ్ఞానం కలిగినదేమీలేదు.

సూళ్లూరుపేట శ్రీశ్రీశ్రీ చంగాళమ్మమాత పరమేశ్వరి బ్రహ్మోత్సవములు

* * *

సూళ్ళూరుపేటలో వేంచేసియుండు శ్రీ చంగాళమ్మమాత పరమేశ్వరి బ్రహ్మోత్సవములు 24-4-64 నుండి, 29-4-64 తేదివరకు జరుగును. ఉత్సవములతో పాటు పిమురుఅంకాలి ఉత్సవములు కూడా జరుగును. కడపటి మూడురోజులు సుడిమాను ఉత్సవములు జరుగును.

కనుక యావన్మంది విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించి ఆమె కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము.

మూకాని పెంచలయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
కాళింగి రాజగోపాల్ శెట్టి,
మేనేజింగుట్రస్టి.

టెండరు నోటీసు

* * *

1964-వ సంవత్సరము మార్చి నెల 6 తేది 'జమీన్ రైతు' వారపత్రిక 6-వ పేజీలో ప్రచురించబడిన శింగపేట పంచాయతీకి సంబంధించిన టెండరు నోటీసులో సుదహరించబడిన పనులకు సీల్డుటెండర్లు యీ పంచాయతీ ఆఫీసులో 7-4-64 తేది మంగళవారం సాయంత్రం 4 గం॥ వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 5 గంటలకు తెరువబడును. వివరములు కావలసినవారు పంచాయతీ ఆఫీసు పనిచేయుకాలము నందు పొందవచ్చును.

పిరియాల రమణారెడ్డి.
వైస్ ప్రెసిడెంటు.
పంచాయతీబోర్డు – శింగపేట.

ఇల్లు విక్రయించబడును

నెల్లూరుటవున్ స్టోనుహౌస్‌పేట డోర్ నెం. 6/128 రులో పార్కుకు ఎదురుగా వున్న మిద్దె యిల్లు, వెనుకవైపు రేకుల యిల్లు, ఖాళీస్థలంతో సహా అమ్మబడును.

వివరములకు:-

డి. కృష్ణారావు.
1-1-230/2-11
చిక్కడపల్లి - హైదరాబాద్-20.

యిల్లు అమ్మబడును

నెల్లూరు ఆచారివీధిలో సరస్వతి టైపు రైటింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రక్కన 18/135 నెంబరుగల యిల్లు, సుమారు 40 అంకణముల లోగాలో 11 అంకణముల మిద్దె కట్టుబడి, 4 అంకణముల పైమిద్దె, బ్లాకాయి, దొడ్డి మున్నగు వసతులన్నీ వున్నవి. వ్యాపారులకు మంచిఅనుకూలం.

జి. అమృతవల్లి,
(అదేయింట్లో కాపురం)

కావలి సబ్ జడ్జి కోర్టులో

Ses. No. 23 of 1964.

రొట్టిపాటి బ్రహ్మయ్య —వాది.
పోలీసు గవుకుకిష్టన్న —ప్రతివాది.

వాది, ప్రతివాదిమీద యీ నెంబరున దావా వేసినందుకు ప్రతివాదికి దావానోటీసులు నిమిత్తం పై కోర్టువారు 17-6-64 తేదికి వాయిదా వేసినారు. కాబట్టి ప్రతివాది వాయిదారోజు పగలు 10 గంటకు పై కోర్టుకు హాజరై తన ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వాయిదారోజు ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.

—వి. రామకృష్ణరాజు–అడ్వకేటు.

ఉదయగిరి కొండలలోగూడా మూలికల వనం పెంచాలె!

నెల్లూరుజిల్లా 'బి' తరగతి వైద్యుల మహాసభ తీర్మానాలు

నెల్లూరుజిల్లా 'బి' తరగతి మెడికల్ ప్రాక్టీషనర్ల సమావేశం గత 26 తేది ఆంధ్ర ఆయుర్వేద బోర్డు సభ్యులు శ్రీ మోమిడి సుబ్బరామయ్యగారి అధ్యక్షతన కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంలో శ్రీ ఉరిటి కవిరాజమోహన్, గుంటూరు ఆయుర్వేద కళాశాల ప్రధానాచార్యులు శ్రీ డి. రంగాచార్యులుగారలు సన్మాన పత్రాలతో, శాలువలతో సత్కరింప బడినారు.

సభలో శ్రీ కవిరాజమోహన్ పుపన్యసిస్తూ ఆంధ్రప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నాళేశ్వకోర్సు ప్రజలకు వివిధంగానూ వుపయోగపడదని, కోర్సు అయినపిమ్మట ఆ నిబంధనల ప్రకారం విద్యార్థి ఆధునిక పరికరాలు వుపయోగించకూడదని, అదీగాక దీనికి సరియైన బోధకులుగాని, పాఠ్యక్రమంగాని లేదని; ప్రభుత్వ డ్రగ్ ఆక్టు వల్ల అనవాలు, అరిష్టాలు తయారుచేసే వైద్యులు చాల బాధపడుతున్నారని, ప్రభుత్వం దీనిని వెంటనే సవరించాలని కోరారు.

శ్రీ రంగాచార్యులు మాట్లాడుతూ శుద్ధ ఆయుర్వేదము, అశుద్ధ ఆయుర్వేదమని పేరుపెట్టి కొందరిపై ఆధునిక పరికరాలు, థర్మామీటర్, స్టెతస్కోప్ వుపయోగించకూడదని ఆంక్షపెట్టడం వుచితంగాదని, అవసర సమయాల్లో వాటిని వుపయోగించే అవకాశం అందరికీ వుండాలని చెలిబుచ్చారు. ప్రజలే ఆయుర్వేద కళాశాలను స్థాపించి, ఆయుర్వేదాన్ని వుద్ధరించాలని విజ్ఞప్తిచేసారు.

పంచాయతీసమితులలో రిజిస్టర్డు వైద్యులకు వుద్యోగాలివ్వాలని; శ్రీశైలం మీద వలెనే, వేలాది మూలికలకు నిలయమైన ఉదయగిరి కొండలలోగూడా మూలికల వనాన్ని పెంచాలని; కావలిలోగూడా ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని; కాలూకా ఆయుర్వేద ఫార్మసీని స్థాపించాలని; 'బి' తరగతి వైద్యులలో అనుభవ వైద్యుల అనుభవాన్ని వినియోగించుకొనుటకు శిశువైద్య శాలలు నెలకొల్పాలని ఇండియన్ మెడికల్ స్పెషల్ ఆఫీసరును కోరుతూ తీర్మానాలు గావించబడినవి.

శ్రీ జె. వి. రమణయ్య వందన సమర్పణంతో సమావేశం ముగిసింది.

—మా. వి.

కవికోకిల

(4 వ పేజీ కొరవ)

న్నారు. వ్యవసాయ శాస్త్రంలో విశేషపరిశ్రమ చేసినవారు; తెలుగులో 'వరిసాగు' అనే చక్కటి గ్రంథం వ్రాశారు; అంతేగాక ఆంధ్రజ్యోతిలో – వారం వారం వ్యవసాయానికి సంబంధించి పాఠకుల సందేహాలకు సమాధానాలిస్తున్నారు; ఇవిత్వరలో పుస్తకరూపంలో వెలువడు తున్నాయట; త్వరలోనే మెట్టపంటల్ని గూర్చి ఒక పుస్తకం రాబోతున్నదట. వీరు ఇంగ్లీషులో వ్రాసిన Agricultural botony in India (ఇండియాలో వ్యవసాయిక వృక్షశాస్త్రం) అనే పుస్తకం బహుళ ప్రచారాన్ని పొందింది. చైనా ప్రభుత్వం అమధ్య ఈ పుస్తకము 300 ప్రతులను కొన్నదట. ఇంగ్లీషులోనే వ్రాసిన 'Soil management in India' 'Rice in orissa' అనే పుస్తకాలుకూడా బాగా ప్రచారం పొందినాయి. స్వాతంత్ర్యోద్యమంలో తెలుగుపాండిత్యపొందినవ్యక్తి. పూర్వం వీరు వ్రాసిన 'తెలుగుకవుల'ను 'గుడిపాటి వెంకటచలం' కాదు, 'గూడూరి వెంకటచలం' అని పరిచయంచేసి కీ. శే. ముట్నూరి కృష్ణారావు కృష్ణాపత్రికలో ప్రచురించారు.

అట్టి శ్రీ గూడూరు వెంకటచలంగారు చేసినఉపన్యాసంలో వ్యవసాయానికిసంబంధించి ఎన్నోసారవంతమైనవిశేషాలుదర్శించారు. నేడు మనదేశంలో అనేకచోట్ల అశాస్త్రీయంగా కొనసాగుతున్న వ్యవసాయంవల్ల బాధ, అవేదన ధ్వనించింది వీరి ఉపన్యాసంలో. పంజాబులోను, ఆంధ్రలోను జరుగుతున్న వ్యవసాయ విధానం గూర్చి ఎన్నో ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. పంజాబులో పంటలవిధానమే వేరట. వర్షఋతువులో పశువులకు వుపయోగపడే పంటలువేసి, రెండోఋతువులో తమ ఆహారానికి కావల్సిన గోధుమ, బఠానీపంటల్ని పండిస్తారట అక్కడిరైతులు. అందువల్లనే పంజాబ్‌లో పాడీ, పంటలు సమృద్ధి. అందువల్లనే పంజాబీ సైనికుడౌతున్నాడు, రైతూ అవుతున్నాడు. మరి మన తెలుగుదేశంలో రైతు పశువులకుగా ఎంత భూమిని వుపయోగిస్తున్నారని ప్రశ్నించుకొంటే – గడ్డి తప్ప మరేమీ వుపయోగించడంలేదని సమాధానం చెప్పుకోవాలి. వీరైతే మూడుపంటలూ వరినే పండించుకొంటున్నాం. ఈ పంటల విధానంవల్ల భూమి దుర్బలమవుతున్నది, పశువులూ దుర్బలమవుతూన్నాయి, మనుషులూ అదే బియ్యంతిని దుర్బలమవుతున్నారు. మనకున్న ఆ కొద్దిపాటి పాడి–నిర్లగలువుకొని అమ్ముకొనేందుకు వుపయోగపడుతుంటే; పంజాబ్‌లో పాడి జనం ఆంగ సౌష్ఠవానికి వుపయోగపడుతున్నది.

వ్యవసాయంలో యంత్ర సాయానికి పెట్టిందిపేరు పంజాబ్. ఎక్కువట్రాక్టర్లు వుపయోగించేది పంజాబు రాష్ట్రమే. సైకిల్ వర్కుషాపులున్నట్టు, అక్కడపల్లెల్లో సైతం ట్రాక్టర్ వర్కుషాపులున్నాయి. అక్కడ పంజాబులో M.Sc. చదువుకొన్నవారు సైతం రైతులుగా వుంటున్నారు, సేద్యంచేస్తున్నారు.

ఈ కారణాలవల్ల పంజాబీయులు తక్కువఖర్చుతో ఎక్కువ పండించుకొంటున్నారు; మనం ఎక్కువ ఖర్చుతో తక్కువ పండించుకొంటున్నాం. మన వ్యవసాయ విధానంలో విప్లవాత్మకమైన మార్పు రావాలి అన్నారు శ్రీ చలం. కవికోకిల రచనలంటే నాకు చాల ఇష్టం, వారి కృషీవలుడంటే మరీను; కవికోకిల గారు విదేశాల్లో పర్యటించివుంటే తన కృషీవలుడును తిరగవ్రాసివుండేవారు అని చెప్పారు శ్రీ చలం.

డాక్టరు రాధాకృష్ణమూర్తి

గతసంవత్సరం కవికోకిల జయంతి జరగలేదుగనక, గతసంవత్సరం బహుమానాన్ని శ్రీ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి గారికి ఈసంవత్సరంఇచ్చారు. వీరు డాక్టరు, వరంగల్ మెడికల్ కాలేజిలో వుపన్యాసకులుగా వుంటున్నారు. వైద్య శాస్త్రంపై రెండుభాగాలుగా తెలుగులో పెద్దగ్రంథం వ్రాశారు. వీరి ఇతర పుస్తకాలు–'ఆరోగ్యమే మహాభాగ్యం' 'జ్ఞానపంచమి' (జ్ఞానేంద్రియాలనుగూర్చి వ్రాసినది), 'విజ్ఞానం' మొదలైనవి. వీరి విద్యాభ్యాసం నెల్లూర్లోనే జరిగింది. "నా తొలిరచనకూడా నెల్లూర్లోనే రచించడం జరిగింది" అని అన్నారీయన. "ఆరోగ్యశాస్త్రాన్ని విధిగా పాఠశాలల్లో బోధించాలి; Sex educationను (లైంగిక విజ్ఞానాన్ని) కాలేజీల్లో విధిగా బోధించినప్పుడే ఎంతోమేలు జరుగుతుంది. శాస్త్రసాహిత్యాన్ని సాహిత్యంలో ప్రధానమైనశాఖగా గుర్తించి సాహిత్య అకాడమీ వంటి సంస్థలు ప్రోత్సాహపర్చడం బాగుంటుందన్నారు డాక్టరు మూర్తిగారు.

దుర్గా రామమూర్తి

సభా ప్రారంభంలో శ్రీ దుర్గా రామమూర్తిగారు 'కవికోకిల' రచనలపై పుద్వేగంగా గంభీరంగా ఉపన్యసించారు. 'రామాయణంలో పంపానది జలాన్ని వర్ణిస్తూ సజ్జనుని హృదయంలాగ ప్రసన్నంగా వుందన్నాడు మహాకవి వాల్మీకి. అట్లాంటి ప్రసన్నత, సౌజన్యం, సామరస్యం, నిసర్గకల్పం రామిరెడ్డి కవిత్వమంతటా జాలువారుతుంటుంది' అని అన్నారు శ్రీ దుర్గా రామమూర్తిగారు.

సభాంతంలో స్వర్గీయ రామిరెడ్డి కుమారుడు శ్రీ దువ్వూరి వేణుగోపాలరెడ్డి, శ్రీ గూడూరు వెంకటచలంగారికీ, డాక్టరు గుంటుపల్లి రాధాకృష్ణమూర్తిగారికీ చెరి రూ 300 లు 'పర్సు' బహూకరించారు. వర్ధమాన సమాజం అధ్యక్షుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి స్వాగతంతో సభప్రారంభంకాగా కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డిగారి వందనసమర్పణంతో సభ ముగిసింది. కవికోకిల జయంతిని శ్రీ వేణుగోపాలరెడ్డి ప్రతిసంవత్సరమూ జరిపిస్తే శాస్త్రవిజ్ఞాన వికాసోద్యమానికి కొంత స్ఫూర్తిని కల్గించినట్లవుతుంది.

—మా. వి.

చదువా–చెత్తా?

(4 వ పేజీ కొరవ)

శనచేసినారు. ఇప్పటికీ వారికి లోలోన ఆ అంకురం లేకపోలేదు. దక్షిణాది భాషలకంటె, బెంగాలీ–మరాఠీ, గుజరాతీ భాషలు హిందీకి సమీపం. అయినప్పటికీ దేశభాషావిషయంలో బెంగాలీలు దక్షిణాదితో కలియడం అందువల్లనేకాబోలు! ఇంతకూ ఆ జగమెండిపుటం ఎవరో పాఠకులకి వివరించవలసిన అవసరమున్నదా? మనకు చిరపరిచితుడు, అపూర్వమైన ఆవేశనల సృష్టికి సుప్రసిద్ధుడైన డాక్టర్ రామమనోహర లోహియాయేగదా!

* * *

చాగ్లా చెప్పిన విషయాలలో పాఠ్యపుస్తకాల విషయం అతి ముఖ్యమైనది. పీజులేకున్నా, ఈ పుస్తకాలు కొనలేక, కొన్నా వాటి మోతబరువైపోయి చదువరులు బాధపడిపోతారు. పుస్తకాలన్నాయి మంచివిగా, ధర అతిచౌకగా, సంఖ్య అతి స్వల్పంగా వుండవలెను.

అంతేగాక 'గైడ్' అనేది కనబడగానే అగ్గిపుల్లను దానికి అంటించవలెననే ఆజ్ఞ విడుదలగావలెను. గైడ్ రచయితకు ఏడేండ్లశిక్ష, ప్రచురణకర్తకు యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధింపబడేటట్లు శిక్షాస్మృతిలో చేర్చబడవలెను.

'గైడ్' తో సమానమైన అపకారి టీచర్ డిక్టేట్‌చేసి వ్రాయించే పాఠం యొక్క ఇతివృత్త సారాంశం. దానిని బట్టీపెట్టి విద్యార్థులు పరీక్షల్లో వ్రాస్తారు. ఒక వాక్యం మరిస్తే అంతా పోతుంది. అదిగాక పాఠం చదివి స్వంతంగా దాని భావాన్ని తన భాషలో చదువరి వ్రాసినప్పుడే అది దమువుగా వుంటుంది. లేకుంటే text బాలబాలికల కవసరం లేదు. టీచరుకొక text వుంటే చాలును. అందువలన, text లోని పాఠానికి story చెప్పి వ్రాయించి, బట్టీపెట్టించే మాష్టర్లను తక్షణం డిస్మిస్ చేయవలెను.

ఈ రెండు పనులను రాష్ట్రాలు చేయగలవు. చాగ్లా ఏమనరు. మద్రాస్ విద్యారంగంలో ఎన్నో మనకార్యాలను సాధించిందని అయన ప్రశంసించినట్లే, మనం ఇవనిచేస్తే ఆంధ్రప్రదేశ్ మనకీర్తిని అయన దేశమంతా చాటగలడు.

* * *

ఇంకొకమాట. పాఠ్యపుస్తకాల ప్రచురణను విశ్వవిద్యాలయాలకు వదిలివేయడం ఉత్తమం. వారైనా అన్నీ వేయవలసిన అవసరంలేదు. విద్యావిషయక ప్రచురణలలో అనుభవం గడించిన సంస్థలను తక్షణం నిరుపయోగం చేయవలసిన అవసరమేమీలేదు. ఇందులో పబ్లిక్–ప్రయివేట్ రక్షల గొడవ రాకూడదు. పుస్తకాలందుబాటుకు అధికంగా అనువైన మార్గాలన్నీ అవలంబనీయములు. అడిగేటురాయి.

ఈ పుస్తకాలలో సజీవంగా వున్నవారి చరిత్రలు వుండకూడదనే నిబంధనను దండకానవంగా అమలుజేయవలెను. గాంధి వంటి కారణజన్ములు కాలిడగానే ఆ నిబంధనను సడలింపు జేయవలెననే కుతూహలం కలగడం సహజమేగాని, అది ఒక ప్రత్యేకంగా సత్పు విడిచిన అంశంగా లెక్కలోకి రావలెను. ఇతరుల విషయంలో నిబంధనను నిర్భాగమాటంగా అమలు జేయడం న్యాయం.

* * *

కేంద్ర విద్యామంత్రి లోక్‌సభలో పత్రికలవారితో చెప్పినవన్నీ పున్శ్చవస్తావించారు. కాగా, ప్రాథమిక, మధ్యమ, ఉన్నత స్థాయిలలోని విద్యావిధానమంతటినీ పరిశీలించడానికి ఒక నిపుణుల సంఘాన్ని ప్రభుత్వం వేస్తుందని అయన తెలియజేశాడు.

సైన్సు ముఖ్యంగనక, దాని బోధనకు అంగ్లమే వీలైనదిగనక అందులోనే ఆ బోధన జరిగింతామన్నాడు. రష్యానుంచి ఈవిషయంలో నేర్చుకోవలసింది ఎంతో వున్నది.

టీచర్ ట్రెయినింగ్‌లోకూడా శీఘ్రంగా పురోగమించే విశిష్టమైన కార్యక్రమం కావాలన్నాడు కేంద్రవిద్యామంత్రి.

విద్యయందెంత ఖర్చుపెట్టినా చాలదన్నాడు. గత 15 సంవత్సరాలలో ప్రాథమిక విద్య 186 శాతం, మాధ్యమిక విద్య 276 శాతం పెరిగింది; ఈ దిశ సరియైనదేనన్నాడు. స్కాలర్‌షిప్పులు ఎక్కువ కావాలన్నాడు. ఋణమిచ్చే చదువుల సాయం పథకాన్ని మరింత మంచిగా మార్చుచేస్తామన్నాడు.

టీచర్ల జీతాలకు పెంచే రాష్ట్రాలకు సగం ద్రవ్యాన్ని కేంద్రం భర్తీ చేస్తుందన్నాడు. విశ్వవిద్యాలయాధ్యాపకుల జీతాల పెంపకానికి 80 శాతం, ఇతర కళాశాలల వుపాధ్యాయుల జీతాల పెంపకంలో 50 శాతం కేంద్రం సాయంగా యిస్తున్నది–ప్రస్తుతం.

ఆడపిల్లల పాలిటెక్నిక్ సంస్థలు 13 నుండి రెండేండ్లలో 24 కాగలవనీ, జూనియర్ టెక్నికల్ స్కూళ్ళు 76 నుండి 142 కాగలవనికూడా కేంద్రవిద్యామంత్రి తెలియజేసెను.

* * *

1965 సెప్టెంబర్‌లో అలిండియా సర్వీసుల పరీక్షలలో వ్రాయడానికి హిందీ వాడవలసియున్నది. ఇది అమలు జరిగే లోపల, దేశాన్ని క్రమేపీ, హిందీ యేతరులకు బాధలేనిరీతిగా, దశ్యలు సైకొనవలెనని మార్చి 12 న ఢిల్లీలో కూడిన ముఖ్యమంత్రులసభ తీర్మానించింది. విశ్వవిద్యాలయాల్లో హిందీనికోరే విద్యార్థులకు ఆ భాషలో బోధించవచ్చును. రాష్ట్రాలలో హిందీవ్యాప్తికై అనధికార యత్నానికి ఎక్కువసాయం కావలెననికూడా అనుకున్నారు.

—

రాజధాని-వినోదాలు

(2 వ పేజీ తరువాయి)

గురించిన నృత్యనాటకం. అదితంతరు లతో ప్రారంభమై రవీంద్రనాథటాగోర్ తో సహా పరిసమాప్తి చెందుతుంది. ముఖ్యంగా జయదేవునికి సంబంధించిన ఘట్టం రసవత్తరంగా వుంటుంది. అత్యంత ఆకర్షణీయంగాను మధురంగాను వుంటుంది.

ఈ బృందానికి సంబంధించిన ప్రత్యేకత ఏమిటంటే, బృంద నిర్మాణంతా పశ్చిమ బెంగాలు ప్రభుత్వ ఉద్యోగులు. ఆ ప్రభుత్వ పౌర సంబంధాల శాఖావిభాగంగా ఈ కళాకారులంతా పనిచేస్తారు. ఈ విభాగానికి ప్రఖ్యాత సంగీతకారుడు, గాయకుడు పంకజ్ మల్లిక్ (న్యూ థియేటర్స్ ఫేమ్) వర్యుడు. కళాకారుల్లో కనీస వేతనం రూ 150. ఈ బృందం రాష్ట్రంలో సంచారం చేస్తూ వినోదంతో విజ్ఞానం సమ్మిళితమైన ప్రదర్శనలు ఉచితంగా చేస్తారు. ఇతివృత్తాలను వీరు ప్రసిద్ధ రచయితలవద్ద నుంచి తీసుకుంటూ వుంటారు. ఇలాంటి రచయితలకు వేయిరూపాయలకు తక్కువ కాకుండా పారితోషికం యిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మన పౌర సంబంధాలశాఖ ఈ విషయంలో వంగ ప్రభుత్వాన్ని అనుకరించడం అవసరం. మన ప్రభుత్వానికున్న కళాకారులు ఒకటో రెండో బుర్రకథ దళాలు మాత్రమే. పంచవర్ష ప్రణాళిక ప్రచారమైనా, సత్యాగ్రహ వ్యతిరేక ప్రచారమైనా ఈ బృందాలు చేయవలసిందే. అసలు ఆంధ్ర సంస్కృతి, వాఙ్మయం తెలిసినవ్యక్తి కపిల కాశీపతి గారి తరువాత ఈ రాష్ట్రానికి పౌర సంబంధాలశాఖా డైరెక్టరుగా లభించకపోవడం శోచనీయం. ముఖ్యమంత్రే ఈ శాఖాధిపత్యంకూడా వహిస్తున్న ఈరోజుల్లోనైనా ఈ మార్పు సంభవించడం అవసరం.

జక విందులు: ఇవి పారశీ స్టూడియోలో పనీ పరిశ్రమవారు, రాష్ట్రప్రభుత్వానికి తమకృతజ్ఞతలు తెలుపుకునేటందుకు, మన మంత్రులకూ మాజీముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారికి ఏర్పాటుచేసిన సన్మానసభతో ప్రారంభమయాయి. అప్పటినుండి ఒక వారంరోజాలు రోజూ ఒకటి రెండు చొప్పున సినీ నటుడు నాగేశ్వరరావుకు అమెరికా ప్రయాణం సందర్భంలో ఏర్పాటుకోసమని ఆ నటలు విందులు జరిగాయి. దీటన్నింటిలో మంత్రులంతా పాల్గొన్నారు. ఉపన్యాసాలు అవే, ముఖాలు అవే—వినుగుదు కలిగించాయంటే అతిశయోక్తికాదు. అసలు మనకు సెన్స్ ఆఫ్ ప్రపోర్షన్ వున్నదా అనిపించింది.

ఇలాంటి పరిమితి తెలియనితనం నూత్న మంత్రివర్గానికి జరిగిన సన్మానాలలోకూడా కనపడింది. అసలు యిది నూత్నమంత్రివర్గంకాదు, అందరూ పాతవారే, అయినా కొందరికి తమ ప్రయోజనాలను సాధించుకొనడానికి ఇది మంచి అదును. కనీసం రెండు మూడు వేల అతిథులు ఆవిధ్యం రోజుల్లో జరిగిన విందులలో పాల్గొని వుంటారు. కేవలం వ్యాపారస్తులేకాదు, కాంగ్రెసు వారలుకూడా ఇలాంటి విందులు ఇచ్చారు. కొందరు రిట్జ్ హోటలులో, మరికొందరు సికిందరాబాదుక్లబ్ విశాలమైన లాన్సులో, ఫతేమైదాన్ క్లబ్ సుందరమైన డైనింగ్ హాలులో ఇచ్చారు. ఆ విన్నరు లన్నింటిలో పాల్గొన్న జనాభాకూడా వేరుకాదు. గుంటూరు జిల్లా ఎం. ఎల్. ఏ. లంతా ఒకవిందు ఇస్తే, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల ఎం. ఎల్. ఏ. లంతా మరొక విందు ఏర్పాటు చేశారు. ఏదో సందర్భాన్ని పురస్కరించుకొని ఎప్పుడూ సంజీవరెడ్డిగారికి దాసోహమనే జ. వి. ఏ. పటేమార్ గారు ముఖ్యమంత్రి పదవినా, సంజీవరెడ్డిగారికి ఒక సన్మానం లాంటిది ఏర్పాటు చేశారు.

భారత రాజధాని ఢిల్లీలో, బొంబాయి లాంటి మహానగరాలలో 100 గురుకు మించి అతిథులను ఏ విందుకు పిలవ కూడదని నిషేధం పెట్టారు. బొంబాయిలో అయితే అసలు 25 గురికిమించి ఆహ్వానించ కూడదని ఉంటే బియ్యం వుపయోగించరాదనికూడా నిర్బంధం పెట్టారు. ఆహారధాన్యాల కొరత దృష్ట్యా ఈ పరిమితులను అధికారులు విధించవలసి వచ్చింది. ఈ విషయము మన మంత్రులకు, అధికారవర్గానికి తెలిసి నట్టులేదు. మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఇలాంటి పరిమితులక్కరలేదన వచ్చును. కాని ఈ రాజధాని నగరంలోనే మంచి బియ్యమైతే క్వింటాలు రూ. 100 చొప్పున, రెండవరకం ముతకబియ్యం రూ 80 ల వరకు అమ్ముతున్నారు. అసలు పెక్కు మకాణాలలో ముతక బియ్యం లభించడంలేదు. ప్రజలలో కలుగుతున్న అసంతృప్తిదృష్ట్యానైనా వరి ఆహారమంత్రి బలరామరెడ్డిగారు కొన్ని చర్యలుతీసుకొనక తప్పదంలేదు. అలాంటప్పుడు విపరీతంగా ఆహారం దుబారా జరిగే విందుల్లో మంత్రులైనా కనీసం పాల్గొనకుండావుంటే మంచిది.

ఈ వారం విశేషాలు

(2-వ పేజీ తరువాయి)

ఇటీవల అరబ్ రిపబ్లిక్ ను సందర్శించి వచ్చిన రైల్వేమంత్రి దా ఏన్ రై యిచ్చిన విందుకు భారతరాయబారి హాజరైన విషయముపై లోక్ సభలో అగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ "విందుకువెళ్లవద్దని భారతప్రభుత్వము తంతిద్వారా తెలిపిందని, అయితే ఆయన అందులోని విషయాలను పొరపాటుగా అర్థంచేసుకొని విందుకు హాజరైనారో"ని చెప్పారు.

విదేశాల్లో మన రాయబారకార్యాలయాలు నిద్రపోతున్నవా అనే అనుమానం కల్గుతున్నది. ఇంతటి అతిముఖ్యమైన విషయాన్ని అపార్థంచేసుకోవడం దేశానికి పట్టిన దౌర్భాగ్యమేననుకోవాలి. ఇది పొరపాటుకాదు. గ్రహపాటు అనుకోవాలి.

' ' '

ఉత్తరప్రదేశ్ లో శాసనసభకు, న్యాయస్థానానికిమధ్య యేర్పడ్డ విచిత్రమైన వివాదాన్ని రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు నివేదించారు. సుప్రీంకోర్టు ఏప్రెల్ 6 తేది వివారణకు హాజరుకావల్సిందని శాసనసభకు, హైకోర్టుకు నోటీసులు జారీచేసింది.

' ' '

ఢిల్లీలో పార్లమెంటు భవనం ముందు కిసాన్ సమ్మేళన ప్రదర్శనలు చేశారు. దేశం నలుప్రాంతాలనుంచి దాదాపు ఐదు వేలమంది రైతులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. 17 వ రాజ్యాంగ సవరణకు నిరసనగా స్వతంత్రపార్టీ జరిపిన ఈ ప్రదర్శనకు శ్రీ రంగా నాయకత్వం వహించారు. శ్రీ మసాని, మహారాణి గాయత్రీదేవి ప్రభృతులు పాల్గొన్నారు.

' ' '

నెహ్రూ ఆరోగ్యం గురించి పార్లమెంటులో కామత్ ప్రభృతులు పలు ప్రశ్నలు వేశారు. అందుకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ - 'నేను చాలవరకు కోలుకుంటున్నాను, ఉపప్రధానిని నియమించే సమస్య ఇంకా ఉత్పన్నంకాలేదు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రత్యేకించి ఏ శాఖాలేని మంత్రిగా పలురకాల పనులను ఎంతో సమర్థతతో నిర్వహిస్తున్నారు, నేను, ఆయనకు ఎంతో కృతజ్ఞుడనై వున్నాను'-అని చెప్పారు.

' ' '

నెహ్రూ వారసుని గురించి బ్రిటన్ లో ఊహాగానాలు బయలుదేరుతున్నాయి. ఈసారి జూలైలో జరిగే కామనవెల్తుప్రధాన మంత్రుల సమావేశం సందర్భంగా భారత ప్రధానమంత్రిత్వానికి శ్రీ నెహ్రూ వారసు డెవరో తెలిసిపోతుందని అక్కడి అభిజ్ఞ వర్గాలు వూహిస్తున్నాయి.

ఒకవేళ అనారోగ్య శ్రీ నెహ్రూ రాకుండా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని గనక పంపే పక్షంలో అప్పుడు తన తర్వాత భారత ప్రధానిగా శ్రీ శాస్త్రిని ఎంచినట్లు అర్థం చేసుకోవచ్చునని అక్కడి పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

"ఏకనమిస్టు" పత్రిక శ్రీ శాస్త్రిగార్ని గురించి వ్రాస్తూ ఆయన "అలహాబాద్ పిచ్చుక"అని పేర్కొన్నది. "పొట్టిగా వున్నా, ఆయన శక్తిసామర్థ్యాలు అమేయమైనవిగా కన్పిస్తున్నాయని, ఆయన్ను కల్సుకున్న ప్రతివారికి కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నాయని, ఆయన అధికారం అక్కర్లేదనేమనిషి, కాని బాధ్యతను స్వీకరించడానికి జంకడు" అని వ్రాసింది. "డెయిలీ మెయిల్" అనే పత్రిక కూడా దాదాపు ఇట్లనే వ్రాసింది.

' ' '

మధ్యప్రదేశ్ శాసనసభలో ఈవారం 'బడ్జెటుపద్దులను ఆమోదించవలసి వచ్చినపుడు' ఓటింగ్ జరిగినప్పుడు సభాపతి ఓటుతో ప్రభుత్వం నెగ్గించగలిగిన పరిస్థితి ఏర్పడింది. మధ్యప్రదేశ్ శాసనసభలో మొత్తం288 మంది సభ్యులున్నారు. వారిలో కాంగ్రెసువారు 151 మంది; కాని ఓటింగ్ సమయానికి 86 మంది మాత్రమే వున్నారు; ప్రతిపక్షులుకూడా 86 మంది వున్నారు. నయం, ఆ వున్న కాంగ్రెసువారిలో మాగన్నుగా ఒక ఓటు అటుపడితే కొంప మునిగిపొయ్యేవుండేది.

లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

దానిని బలపరచి, మనపైన ఒత్తిడిని తెస్తూ వుండగా, ఆర్ట్ పివత్ సమయంలో రష్యా కలిగించుకునివచ్చి మన పక్షాన్ని సంపూర్ణంగా బలపరచింది. రష్యా తన స్వధర్మాన్ని నెరవేర్చింది.

పాశ్చాత్య రాజ్యాలు తమ స్వధర్మాన్ని నెరవేర్చినవా? వాటికి స్వధర్మమనేది ఒకటి ఇప్పటికైనా ఏర్పడినదా? వాటి ప్రజాస్వామిక తత్పరత కిదియేనా సాక్ష్యం?

వచ్చి బూర్జువా - ఫ్యూడల్ - మిలిటరీ నియంతృత్వం వచ్చికమ్యూనిస్టు రాజ్యంతో కలిసి మనల్ని హింసిస్తూవుంటే, ఎవర్ని కాపాడడం పాశ్చాత్య ప్రజాస్వామికుల స్వధర్మం? ఇది విస్మరించిన రాజ్యాల ప్రజాస్వామికం స్వదేశాలకే పరిమితంగాని విదేశాలలో రాజకీయప్రాబల్యమే కాంక్షించదగినదనే ప్రాపంచనీతిని ఇది ప్రదర్శిస్తున్నదని వేరుగా చెప్పవలెనా?

ప్రపంచ రంగమందు ఇట్టి రాజ్యాలు రష్యాను జయించగలవా? ఎదటివాని నీతికంటె నీనీతి ఎక్కువ ఉత్కృష్టంగావుంటే గదా లోకం నీవెంట వచ్చేది? సంకట సమయంలో ప్రజాస్వామికాల కొంప నీవే ముంచి, నీ విరోధియే ఆ రాజ్యాలకు ఆప్తారంగా వచ్చే పరిస్థితిలో నీ లోకోద్ధారక సంకల్ప మేమైపోతుంది?

సైప్రస్, పాకిస్థాన్ (కాశ్మీరదర్య) రంగములందు జరిగిన మహత్తరమైన సంఘటనలు పాశ్చాత్య రాజ్యాలకు పాఠం నేర్పలేకపోతే, వాటిమీద ఆధారపడి లోకంలో ఏ ప్రజాస్వామికమూ నిర్మాణం కాలేదు. వాటి లోకోద్ధారక సంకల్ప శుద్ధి సంశయానికి లోనవుతుంది.

ఒకప్పుడు ఈ ప్రజాస్వామిక నేతలు తప్పటడుగులు వేసి ఫాసిస్టుల బాధపడినవి. అందులోనూ ప్రథమ దశలో ఫాసిస్టులను, కమ్యూనిస్టులను కల్పినవి!

ఇప్పుడు కమ్యూనిస్టులను ప్రపంచ రంగాన ఎదిరించబూనిన సంకల్పాన్ని ప్రకటిస్తూ, రష్యా కోక్యం లేకుంటే మన మేమైపోదుమని తటస్థ రాజ్యాల ప్రజల చేత, తమ ప్రాంగణంలోని దేశాల ప్రజల చేత అనిపిస్తూవుంటే, వీరెట్లా అంతర్జాతీయ కమ్యూనిజాన్ని ఎదిరిస్తారు?

ఎర్రనైనా వీరికింత సాయాన్ని తలవని తలంపుగాచేసి పెట్టినపుడే ఈమార్గాగ్రేసర చక్రవర్తులిట్లా ప్రవర్తిస్తున్నారే, వీరిని నమ్ముకుని లోకంలోని తటస్థులు, నన్నగాండ్లువిమైపోవలెను?

కమ్యూనిజం క్రూరమైనది, ఘోరమైనది, ఆవివత్ పరంపర వగవారికైనా వద్దు.కాని, దానివ్యాప్తిని అరికట్టడానికి పాశ్చాత్యులపై ఆధారపడిమాత్రం సాధ్యం కాదనితెలుస్తున్నది.

వారం...వారం

(3వ పేజీ తరువాయి)

వీరు విద్రోహులుకనుక మనకు అనుకూలమైన కమ్యూనిస్టుపార్టీ విభాగానికి నాయకుడైన శ్రీ పాద అమృతడాంగే నల బెపిశ్వాసితమే మనదేశానికి ద్రోహిగా నటించెనని వీరికిప్పుడు మన జాతీయ భాండాగారములోని పత్రముల ద్వారా తెలియవచ్చినది. అసలటువంటి అయోగ్యుడు అధిపతిగావున్న పార్టీలో తామెంతమాత్రము వుండజాలమని వీరు ప్రకటించినారు. వీరిలో యోగ్యులెవరో అయోగ్యులెవరో తెలిసికొనుట దేశానికి మాత్రం దుస్తరం. దేశాభిమానులెవ్వరూ యీ పార్టీని ఆదరించరాదనిమాత్రం వీరి కక్షలు చెప్పకనే చెప్పుచున్నవి.

అయినప్పటికిని ఎర్రనైనా దుర్మార్గాన్ని అలస్యంగానైనా ఖండించిన డాంగేవర్గము ప్రజాభిమానం కొంతవరకు చూరగొన్నదని చెప్పకతప్పదు.

' ' '

మనదేశంలో ప్రతిపక్షాలన్నీ ఏకం కావటానికి జరిగేకృషి విస్తారమైనదని మేమిదివరకు సంకావించియుంటిమి. ఆ ప్రయత్నం సఫలంకాలేదని స్వతంత్రపార్టీ కార్యదర్శి మసానీ యిప్పుడు స్పష్టముగా అంగీకరిస్తున్నాడు.

పాలించేపక్షమును ద్వేషించటమే ఆధారముగాగైకొని విభిన్నమైన ధృక్పథములుగల పక్షాలను కలగూరగంపచేసి దానిని ప్రతిపక్షముగా నిర్మించవలదుట సాధ్యమా?

"తిరిగిఇనుమున నైలంబుతీయవచ్చు" కాని ఎన్నికలకోసం తయారైన కలగూరగంపను ప్రతిపక్షంగామార్చటం అయ్యేపనికాదు.

కార్లు అమ్మబడును

(1) 1962 మాడల్ - ఫియట్ కారు 23,000 కి. మీ. తిరిగినది.

(2) 1961 మాడల్ - అంబాసడర్ 30,000 మైళ్ళు తిరిగినది.

రెండుకార్లు ఎక్సలెంట్ కండిషన్ లో వున్నవి.

వివరాలకు:

బాక్సు నెం. 135

C/o. జమీన్ రైతు, నెల్లూరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. No 756 of 1963.

బాగంటి జనమ్మ ... —వాది.

బాగంటి కొండారెడ్డి —ప్రతివాది.

ప్రతివాదికి దావానోటీసు:-

వాది పై నెంబరున నీ మీద దావావేసి యున్నది. గనుక నీవుగాని లేక నీ వకీలుగాని వాయిదా అయిన 22-4-64 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెల్పుకొనవలెను. లేనియెడల యుక్తము కాపాడ బడదు... చేయబడును.

—టి. రామమూర్తి
వాది అడ్వకేటు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్ కోర్టు ఐ. పి. నెం. 5/1956 ను సుబ్బాని నారయ్య - తండ్రి మస్తయ్య - అరవల్లిపాడు - దర్శిబాలూకా - నెల్లూరు జిల్లా ... —ఇన్ సాల్వెంటు.

పై నెంబరులో యిన్ సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు అయి క్లెయిమ్ తమ బాకీ రుజువు పత్రములను యీ ఆఫీసులో 4-5-1964 తేదిలోపల దాఖలు చేసుకోవలెను. అట్లు దాఖలుచేసుకోని వారిబాకీలకు దామాషా పంచియివ్వబడదు.

—వి. విశ్వనాథం,
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు.

నెల్లూరు ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

చిత్తూరు ఓ. పి. నెం. 627/1954 ను. పునుగు నారాయణయ్య (died) సుందరయ్య వగైరాలు —పిటిషనర్లు.

లింగాలపాడు జనాం ఎస్టేటుకు ప్రభుత్వం ట్రిబ్యునల్లో డిపాజిట్టుచేసిన పైనల్, అడిషనల్ పైనల్ నష్టపరిహార మొత్తము లను తమకు చెల్లించమని పై పిటిషనర్లు దాఖలుచేసిన పెట్టిషన్లు 16-4-64 తేదికి వాయిదావేయుబడియున్నది, అక్షేపణలు వున్నవారు సదరు తేది పగలు 11 గంటలకు తెలుపుకొనవచ్చును.

—నారాయణ కృష్ణమూర్తి,
పిటిషనర్ల వకీలు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O. S. No. 35 of 1964

అయితా చిన్నమున్నయ్య, సాకిన - గాజుల పల్లి - నంద్యాలతాలూకా —వాది.

యనుగుని నందయ్య - సాకిన - రాచపాడు - కంభంతాలూకా —ప్రతివాది.

యీ దావాలో వాది, వ్రతివాది 13-12-60 తేదిన వ్రాయించి బాకీపడిన గుడ్డ బిల్లువకుగాను రు. 501-50 న. పై. రాబోటిని దావా దాఖలు చేసియున్నారు. కనుక నీవు 17-4-64 తేది నాటికి యీ కోర్టునకు హాజరై నీ జవాబు తెలుపుకొనుటకు సమన్సు యివ్వబడును. లేనియెడల ఏకపక్షముగా డిక్రీ యివ్వబడును.

—వి. రామారావు - వాదిఅడ్వకేటు.

In the Court of the District Munsiff of ADONI.

O. S. E. P. No. 188 of 63.
O. S. No. 267 of 1960
Chakoli Ataur Rahman
—Plaintiff
Rumalavale Amina
others —Defendant

NOTICE:-

Please take notic[e] property of the d[...] noted below will [...] public auction on [...] between 11 A. M. to 5 [...] the District Munsiff [...] Adoni. Intending bid[ders] may partake in the auction.

SCHEDULE:-

House situated in the Adoni Municipality, in the registration district of Kurnool and the sub-registration district of Adoni with the following descriptions:-

Door No. 193 (present)
Door No. 296 (307 and 327)
Ward No. XXI (present)
Ward No. XIV (old)

Boundaries:-

East:- G. Ahamed Hussain Saheb's house - West:- Oni Rastha - North:- C. Ahamed Hussain Sab's house - South:- Public Road. The house is facing to the south.

—H. SATHYANARAYANA RAO,
Advocate for D. H.



ఆంధ్ర రవిన్యూమంత్రి
శ్రీ నూకల రామచంద్రారెడ్డి



ఆంధ్ర వ్యవసాయ మంత్రి
శ్రీ అద్దూరు బలరామిరెడ్డి



శాసనసభ్యుడు
శ్రీ ఆనం సంజీవరెడ్డి



జిల్లాపరిషత్తు అధ్యక్షుడు
శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి



సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు
శ్రీ ఆనం వెంకటరెడ్డి

కోటి సమితి సమ్మేళనము

గూడలిలో 1964 ఏప్రిల్ 10, 11, 12, 13 తేదులలో

10–4–64 తేది రాత్రి 8 గంటలకు గూడలిలో

సమ్మేళనం ప్రారంభకులు :

రవిన్యూమంత్రి : శ్రీ నూకల రామచంద్రారెడ్డి.

సభాధ్యక్షులు :

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి.

ఉపన్యాసకులు :

సినినటుడు : శ్రీ కె. జగ్గయ్య,
సినినటి : శ్రీమతి లలిత (తిరువాన్మూరు నిబద్ధు)

11–4–64 తేది రాత్రి 8 గంటలకు గూడలిలో

సభాధ్యక్షులు.

శ్రీ ఆనం వెంకటరెడ్డి.

ఉపన్యాసకులు :

శ్రీయుతులు : పసుపులేటి సిద్దయ్యానాయుడు; మేర్లపాక ముసస్వామి; పొన్నలూరు కోటారెడ్డి; కోడూరు శ్రీనివాసులురెడ్డి; ఈపూరు కుమారస్వామిరెడ్డి; కోరాబత్తిన చిన్నయ్య

12–4–64 తేది సాయంత్రం 4 గంటలకు

క్రొత్తపాళెం బ్రాంచిగోడ్డులో - కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నిగ్రహవిమ్మరిణ మద్రాసు ముఖ్యమంత్రి

శ్రీ ఎం. భక్తవత్సలం గారిచే -

బాలికష్టిపాళెం బ్రాంచిగోడ్డులో - శ్రీ వినోబాభావే విగ్రహావిష్కరణము

వ్యవసాయమంత్రి: శ్రీ అద్దూరు బలరామిరెడ్డి గారిచే

రాత్రి 8 గంటలకు సభ గూడలిలో

సభాధ్యక్షులు

శ్రీ ఆనం సంజీవరెడ్డి.

ఉపన్యాసకులు

శ్రీయుతులు : ఎం. భక్తవత్సలం; అద్దూరు బలరామిరెడ్డి; కె. విజయభాస్కరరెడ్డి (ఆంధ్రవ్యాపిత కాంగ్రెసు కార్యదర్శి.)

13–4–64 తేది

* ఉ॥ 7 నుండి సా॥ 5 గంటలవరకు గూడలిలో పశుప్రదర్శనం ఏర్పాటుచేయబడును.
* సా॥ 4 గంటలకు చెంచోడు కృత్రిమ పశుపిండోత్పత్తి కేంద్ర మాతేవ భవన ప్రారంభోత్సవం – ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధిశాఖ డైరెక్టరు:

శ్రీ పి. ఎం. ఎఫ్. నాయుడుగారిచే -

రాత్రి 8 గంటలకు సభ - గూడలిలో

సభాధ్యక్షులు : శ్రీ ఆనం సంజీవరెడ్డి,
ఉపన్యాసకులు : ,, పి. యం. నాయుడు,
సినినటుడు : ,, టి. ఎల్. కాంతారావు,
సినిదర్శకుడు : ,, వి. మధుసూదనరావు,
సినినటి : శ్రీమతి కమలాకోట్నిస్,
బహుమతిప్రదానం : సినినటి శారద.

రోజూ వినోద విజ్ఞాన కార్యక్రమములు; వివిధమైన ప్రదర్శనములు ఏర్పాటుచేయబడినవి.
ఎల్లరు విచ్చేసి కార్యక్రమములు జయప్రదం గావించవలసిందిగా ప్రార్థింయున్నాము.

ఇట్లు

రల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సమితి అధ్యక్షులు,
చిల్లకూరు చెంచురాఘవరెడ్డి, సమితి ఉపాధ్యక్షులు.
మన్నేపల్లి యానాది, బ్లాకుడెవలప్‌మెంటుఆఫీసరు.
సయ్యద్ దస్తగిరిఅహమ్మద్, సాంఘికవిద్యా కార్యదర్శి.



మద్రాసు ముఖ్యమంత్రి
శ్రీ ఎం. భక్తవత్సలం



శాసనసభ్యుడు
శ్రీ పి. సిద్దయ్యనాయుడు

*



శాసనసభ్యుడు, జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి
శ్రీ పులి వెంకటరెడ్డి



గూడూరు మునిసిపల్ చైర్మన్
శ్రీ పొన్నలూరు కోటారెడ్డి

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P)